మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 10 గురువారం | అక్టోబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 24

Navabhoomi daily fallows..

ANU FURNITURE®
HYDERABAD | BENGALURU
Call: +91 9100913033, 8688003033



# టాటా..ఇక సెలవు!

## వ్యాపార దిగ్గజం రతన్ టాటా ఇకలేరు.. దేశం దిగ్భ్రాంతి

- అనారోగ్యంతో కన్నుమూసిన రతన్‌టాటా
- వ్యాపారవేత్తగా.. పారిశ్రామికవేత్తగా.. వ్యాపార రంగంలో
- రాణించే వారికి ఆదర్శంగా నిలిచిన టాటా
- రతన్ టాటాకు భారత అత్యున్నత పౌర పురస్కారం
- పద్మ విభూషణ్, పద్మభూషణ్‌తో ఎన్నో వర్శిటీల డాక్టరేట్లు
- ప్రధాని మోదీతో పాటు ప్రముఖులు దిగ్భ్రాంతి

2



**ముంబై-నవభూమిబ్యూరో:** సక్సెస్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా పేరు గాంచిన టాటా గ్రూప్ చైర్మన్ రతన్ టాటా తుది శ్వాస విడిచారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉన్న రతన్ టాటాకు ముంబైలోని వైద్యశాలలో చికిత్స అందించారు.

అయితే ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతున్న రతన్ టాటా బుధవారం అర్ధరాత్రి కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా వృద్ధాప్య సమస్యల కారణంగా వైద్య చికిత్స తీసుకుంటున్న రతన్ టాటా ఆరోగ్య స్థితిపై పలు వార్తా కథనాలు సైతం ఇటీవల వైరల్ గా మారాయి. తాజాగా ప్రముఖ పారిశ్రామికవేత్త హర్ష గోయెంకా.. వ్యాపార దిగ్గజం రతన్ టాటా ఇకలేరు అంటూ ట్వీట్ చేసి సంతాపం వ్యక్తం చేశారు. అలాగే పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు సైతం రతన్ టాటా మృతి పట్ల దిగ్భ్రాంతికి గురయ్యారు.

**టాటా బాల్యం.. చదువు..**

రతన్ టాటా అనే పేరు ప్రపంచానికి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు ఇది. రతన్ టాటా ఒక వ్యాపార సామ్రాజ్య అధిపతిగానే గుర్తించబడలేదు. ఈయన ఒక వ్యాపార రంగానికే మకుటం లేని మహారాజు. అంతేకాదు యావత్ భారతావని గుర్తుంచుకునే రీతిలో కరోనా కష్టకాలంలో ప్రజలకు అండదండగా నిల్చిన మనసున్న మారాజు. అటువంటి మారాజు ఇకలేరు. రతన్ టాటా 1937 డిసెంబర్ 28న ముంబైలో జన్మించారు. ముంబైలోని క్యాంపియన్ స్కూల్లో 8వతర గతి వరకు టాటా చదువుకున్నారు. అనంతరం సిమ్లా లోని బిషప్ కాటన్ స్కూలులో కూడా టాటా విద్యను కొనసాగించారు. 1955లో హైస్కూల్ నుండి పట్టా పొందిన టాటా.. కార్నల్ యూనివర్సిటీలో చేరారు.

ఇక్కడే ఈయన 1959లో ఆర్కిటెక్చర్ లో

# మరో నాలుగేళ్లు ఉచిత రేషన్

- కేంద్ర కేబినెట్ భేటీలో తీసుకున్న కీలక నిర్ణయాలివే..
- ఆ పథకంతో 80 కోట్లమందికి లబ్ధి
- రూ.4,406 కోట్ల వ్యయంతో సరిహద్దు రోడ్ల అభివృద్ధి
- వైబ్రంట్ విలేజ్ కార్యక్రమం కింద రోడ్లు, టెలికాం,
- నీటి సరఫరా, ఆరోగ్యం, విద్య అందించేందుకు ఆమోదం



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.

ఆ వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. గుజరాత్ లో నేషనల్ మారిటైం హెరిటేజ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు కేంద్రమంత్రి వర్గం ఆమోదం తెలిపిందన్నారు. లోథల్ వద్ద ఈ హెరిటేజ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అలాగే పంబాజ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో రూ.4,406 కోట్ల వ్యయంతో సరిహద్దు రోడ్లను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. వైబ్రంట్ విలేజ్ కార్యక్రమం కింద రోడ్లు, టెలికాం, నీటి సరఫరా, ఆరోగ్యం, విద్య అందించేందుకు ఆమోదం తెలిపింది. అలాగే పాకిస్తాన్ సరిహద్దు వెంబడి ఉన్న గ్రామాలకు కనెక్టయ్యేలా 2,208 కిలోమీటర్ల మేర రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లో కొత్తరోడ్లను నిర్మించాలని నిర్ణయించింది. గ్రామాలను హైవేలతో కలపడం ద్వారా సరిహద్దు గ్రామాల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను కేబినెట్ సిద్ధం చేసిందని తెలిపారు.

ఐసీడీఎస్, పీఎం పోషణ సహా.. అన్ని పథకాల ద్వారా రూ.17,082 కోట్ల వ్యయంతో ఫోర్టిఫైడ్ రైస్ ను సరఫరా చేసేందుకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు కేంద్రమంత్రి అశ్వినీవైష్ణవ్ వెల్లడించారు. రక్తహీనత, శరీరంలో మైక్రో-న్యూట్రియంట్ల కొరతను అధిగమించడమే దీని ప్రధాన లక్ష్యంగా పేర్కొంది. 2028 డిసెంబర్ వరకూ ఈ పథకం అమలు అవుతుందని, ఇది పూర్తిగా కేంద్ర నిధులతోనే జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా దేశంలో 80 కోట్లమంది ప్రజలు పోషకాహార లోపాన్ని అధిగమించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దీనిపై నీతిఅయోగ్ పూర్తిగా పరిశోధన చేసిందని, మామూలు బియ్యంతోనే వీటిని తయారు చేస్తారని తెలిపారు. 2019 నుంచి 2021 మధ్య దేశంలో నిర్వహించిన ఆరోగ్య సర్వేలో రక్తహీనత సమస్య అధికంగా ఉన్నట్లు తేలిందని, అన్నివయసుల వారిలో ఈ లోపం కనిపించిందని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఐరన్, విటమిన్ 12, ఫోలిక్ యాసిడ్ వంటి లోపాలు కనిపించాయన్నారు. ఆ సర్వే ఆధారంగానే ఫోరిఫైడ్ రైస్ ను సరఫరా చేయాలని నిర్ణయించినట్లు వివరించారు.?

# ఈవీఎంలపై అనుమానాలు

- ఈవీఎంలపై అనుమానాలున్నాయ్..ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు
- ఈవీఎంలను సీల్ చేసి దర్యాప్తు సమయంలో వాటిని భద్రపరచాలి
- ఈసీ ఉన్నతాధికారులతో కాంగ్రెస్ ప్రతినిధుల బృందం సమావేశం
- ఈవీ బ్యాటరీ వ్యత్యాసాలపై విచారణ జరపాలని డిమాండ్



**ఢిల్లీ-నవభూమిబ్యూరో:** హరియాణా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల లెక్కింపు సందర్భంగా కొన్ని ఈవీఎంలలో వ్యత్యాసాలను గుర్తించాలని, వాటిపై దర్యాప్తు జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

అటువంటి ఈవీఎంలను సీల్ చేసి దర్యాప్తు సమయంలో వాటిని భద్రపరచాలని పేర్కొంది. ఈ మేరకు ఎన్నికల సంఘం ఉన్నతాధికారులతో కాంగ్రెస్ ప్రతినిధుల బృందం సమావేశమైంది.

హరియాణాలో వివిధ నియోజకవర్గాల్లో వచ్చిన పలు ఫిర్యాదులను ఈసీకి కాంగ్రెస్ నేతలు విన్నవించారు. ముఖ్యంగా కొన్ని ఈవీఎంలు 90శాతం బ్యాటరీతో ఉండగా.. మరికొన్ని 60 నుంచి 70శాతం ఉండటాన్ని ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో వ్యత్యాసాలున్నాయని అనుమానం వ్యక్తం చేస్తూ.. వీటిపై దర్యాప్తు చేపట్టాలని కోరుతూ ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ బృందం ఫిర్యాదు పత్రాలు అందజేసింది. తాము పేర్కొన్న అంశాలను పరిశీలిస్తామని ఈసీ హామీ ఇచ్చినట్లు హరియాణా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడ్డా మీడియాతో పేర్కొన్నారు. ఇటువంటి ఫిర్యాదులకు సంబంధించి రానున్న రోజుల్లో మరిన్ని అంశాలను ఈసీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈసీ ఉన్నతాధికారులతో సమావేశమైన వారిలో అశోక్ గహ్లోత్, ఏఐసీసీ నేతలు కేసీ వేణుగోపాల్‌బీ జైరాం రమేశ్, అజయ్ మాకెన్, పవన్ ఖేడాతోపాటు పలువురు హరియాణా కాంగ్రెస్ నేతలు ఉన్నారు. సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ ఆన్‌లైన్‌లో హాజరయ్యారు.

# 'నన్ను చంపడానికి కుట్ర'

- సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు
- జైలులో ఉన్నప్పుడు తనను చంపడానికి కుట్ర
- జైలుపై డ్రోన్లు ఎగురవేసి, జైలు గదిలో సీసీ కెమెరా పెట్టి తన ప్రతి కదలికను గమనించారు
- జైలులో ఉన్నప్పుడు నరకం అనుభవించా



**ఉండవల్లి-నవభూమిబ్యూరో:** పొలిటికల్ గవర్నెన్స్ అంటే ప్రజలను ఇబ్బంది పెట్టడం కాదన్నారు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. బుధవారం సాయంత్రం ఉండవల్లిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. తాను జైలులో ఉన్నప్పుడు తనను చంపడానికి కుట్ర పన్నారన్న ప్రచారం జరిగిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టై 53 రోజులు జైలులో ఉన్నప్పుడు.. జైలుపై డ్రోన్లు ఎగురవేసి, జైలు గదిలో సీసీ కెమెరా పెట్టి తన ప్రతి కదలికను గమనించారని చెప్పారు. కనీసం వేడినీరు కూడా ఇవ్వలేదని, దోమలు కుదుతుంటే దోమతెర కూడా ఇవ్వలేదని వాపోయారు. జైలులో ఉన్నప్పుడు అంత నరకం అనుభవించిన తాను.. బయటికొచ్చాక కక్ష తీర్చుకోవాలి.. కానీ తనది అలాంటి స్వభావం కాదన్నారు చంద్రబాబు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో.. ఆ బాధలన్నీ తనకు తెలుసన్నారు. తప్పుచేసిన ఏ ఒక్కరూ తప్పించుకోలేరని, సరైన సమయంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఢిల్లీకి ఇన్నిసార్లు వెళ్లడం వల్లే పరిస్థితులు చక్కబడుతున్నాయని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఇంకా తమ ప్రయత్నం చేస్తూనే ఉంటామని పేర్కొన్నారు.

**ప్రజాప్రతినిధులను సహించను**

మద్యం టెండర్లలో ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకుంటున్నారని వార్తలొచ్చిన నేపథ్యంలో.. అలాంటి వారిని సహించబోనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మద్యం టెండర్లు పారదర్శకంగా జరగాలని, ఇందులో పోటీ ఎక్కువగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆదాయం కోసం పోటీని పెంచుతున్నారన్న విమర్శలు ఉన్నా అన్నింటినీ బ్యాలెన్స్ చేసుకుని వెళ్లాలన్నారు. ఎలాంటి విషయంలోనైనా ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చే చర్యల్ని ఉపేక్షించబోనని సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు. రాష్ట్రంలో ఇసుక లభ్యత తక్కువగా ఉండటంతో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, త్వరలోనే వాటిని అధిగమించి అవసరమైన వారందరికీ ఇసుకను సరఫరా చేస్తామన్నారు.?

# ముందే వచ్చిన పండుగ

- డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోంది
- టీచర్లే తెలంగాణ వారధులు, నిర్మాతలని, పేద విద్యార్థులను
- ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉంది
- నేను ప్రభుత్వ బడిలో చదువుకుని సీఎం అయ్యాను
- డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలు సీఎం అందజేత

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు, నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో సీఎం. రేవంత్ మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు.

నిరుపేదలు బంగారం అమ్మి ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులే ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించాలన్నారు. "తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యనందిం చడంతో పాటు వారిని భవిష్యత్తులో డాక్టర్లుగా, లాయర్లు, ఇంజినీర్లు, సైంటిస్టులు, ఐఏఎస్, ఐపీఎస్లు, ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా. సీఎం అయ్యాను. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు, కోదండరాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కార్పొరేట్ బడిలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం

# విశాఖపట్నంలో టీసీఎస్

- ముంబయిలో టాటా సన్స్ చైర్మన్ ఎం. చంద్రశేఖరన్‌తో
- ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ భేటీ
- టీసీఎస్ ఏర్పాటుతో 10 వేల మందికి ఉద్యోగాలు
- దీంతో విశాఖపట్నం ఐటీ హబ్‌గా రూపాంతరం

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది.

అందులోభాగంగా సాగర తీర నగరం విశాఖపట్నంలో టాటా కన్సల్టెంట్ సర్వీస్ (టీసీఎస్) ఏర్పాటు చేసేందుకు సుముఖత వ్యక్తం చేసింది. ముంబయిలో టాటా సన్స్ చైర్మన్ ఎం. చంద్రశేఖరన్‌తో ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ బుధవారం భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా గతంలో ఇచ్చిన మాట ప్రకారం విశాఖలో టీసీఎస్ ఏర్పాటు చేసేందుకు టాటా గ్రూప్‌ను నారా లోకేశ్ ఒప్పించారు. విశాఖలో టీసీఎస్ ఏర్పాటు చేయడం వల్ల .. 10 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఇక ఈవీ, ఎయిరో స్పేస్, స్టీల్, టూరిజం రంగాల్లో పెట్టుబడుల అవకాశా లూ సైతం పరిశీలిస్తా మని టాటా గ్రూప్.. మంత్రి నారా లోకేశ్‌కు హామీ ఇచ్చింది.

**కేంద్రమంత్రికి సీఎం లేఖ.. ఆగిన వేలం**

మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో లులూ, ఒబెరాయ్, బ్రూక్ ఫీల్డ్, సుజలాన్ సంస్థలు భారీగా పెట్టుబడులు పెట్టాయి. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీ గిఫ్ట్‌గా టీసీఎస్‌ను మంత్రి నారా లోకేశ్ తీసుకు వచ్చారు. దీంతో

# బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్!

- కారు దిగనున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- ముందుగా కాంగ్రెస్‌లోకి కుమారుడిని పంపిన గుత్తా
- ఇప్పుడు సుఖేందర్‌రెడ్డి సైతం కాంగ్రెస్ దారిలోనే..

2



**నల్లగొండ-నవభూమిబ్యూరో**

సరిగ్గా ఏడాది కిందటి వరకు తెలంగాణలో భారత రాష్ట్ర సమితి అంటే మామూలు హవా కాదు.. కానీ, కాలం ఎల్లప్పుడూ ఒకేలా ఉండదుగా...? ఎన్నికల ఫలితాలు వచ్చాయి.. బీఆర్ఎస్ ఓడింది.. పరిస్థితులు మారాయి.. నాయకులూ మారిపోతున్నారు. అసెంబ్లీ ఎన్నిక్లలో ఓటమితోనే అయిపోలేదు.. లోక్ సభ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ కు ఘోర పరాజయం ఎదురైంది. దీనికి మధ్యలోనే అధినేత కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఢిల్లీ మద్యం కేసులో జైలుపాలయ్యారు. 10 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లోకి వెళ్లిపోయారు. ఇక నాయకుల సంగతి చెప్పక్కర్లేదు.

**ముందుగా కుమారుడు..**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జానారెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్, ఉత్తమ్ కుమార్ రెడ్డి వంటి వారి నాయకుల కుటుంబాలు రాజకీయాల్లో ఉన్నప్పటికీ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రాధాన్యం విస్మరించలేనిది. మొదట టీడీపీ, తర్వాత కాంగ్రెస్ ఆపై బీఆర్ఎస్ లోకి వచ్చిన సుఖేందర్ రెడ్డికి కేసీఆర్ మంచి పదవులే ఇచ్చి గౌరవించారు. మంత్రి పదవి మాత్రం సాధ్యం కాలేదు. రైతు కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిని చేశారు. ఎమ్మెల్సీ పదవీ ఇచ్చారు. చివరకు శాసన మండలికి అధ్యక్షుడిని కూడా చేశారు. అయితే, తెలంగాణలో గత ఏడాది ఎన్నికల అనంతరం సుఖేందర్ రెడ్డి కుమారుడు గుత్తా అమిత్ కాంగ్రెస్ లోకి వెళ్లారు.

**సుదీర్ఘ అనుభవం సొంతం..**

ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచి సుఖేందర్ రెడ్డికి ఎంపీగానూ పనిచేసిన అనుభవం ఉంది. ఆయనకు టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ మూడు పార్టీల్లోనూ ప్రాధాన్యం దక్కింది. ఇది కొందరికి మాత్రమే సాధ్యం. అలాంటిది సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ పార్టీ మారడం అంటే

# ఇక జనంలోకి జగన్..!

- పరాజయం తర్వాత జగన్ వ్యవహార శైలిలో మార్పు
- జిల్లాల వారీగా పార్టీనేతలతో సమీక్షలు
- పార్టీ పదవులపై కసరత్తు చేస్తున్న జగన్
- టీడీపీ కూటమిపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని,
- ప్రజల్లోకి వెళ్లి చైతన్యం తీసుకురావాలన్న యోచన

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల్లో ఓటమి తరువాత జగన్ వ్యవహార శైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. వరుసగా జిల్లాల వారీగా పార్టీ నేతలతో సమీక్షలు నిర్వహిస్తున్నారు.

మీడియా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల సమయం తరువాత ప్రతిపక్ష పాత్ర పోషించాలని నిర్ణయించిన జగన్ ఇప్పుడు ఆ దిశగా ఇక ప్రజల్లోకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు. పార్టీలో ప్రాంతీయ సమన్వయ వ్యవస్థను రద్దు చేసారు.

జగన్ కార్యాచరణ

మాజీ సీఎం జగన్ పార్టీ ముఖ్యులతో సమావేశమయ్యారు. ఇప్పటి వరకు నిర్వహించిన జిల్లాల సమీక్షలు...నియామకాల పైన చర్చించారు. పలు జిల్లాలకు ఇంకా అధ్యక్షుల నియామకం పైన ఫోకస్ చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం పైన నాలుగు నెలల కాలంలోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని జగన్ చెబుతున్నారు. కొత్త ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇచ్చిన తరువాత ప్రజల్లోకి వెళ్లాలనేది తన ఆలోచనగా జగన్ చెబుతూ వచ్చారు. దీంతో, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో చోటు చేసుకుంటున్న పరిణామాల పైన ప్రజల్లోనే చర్చ జరుగుతోందని జగన్ పార్టీ నేతలకు వివరించారు.

ఇక, పార్టీలో అధికారంలో ఉన్న సమయంలో అమలు చేసిన ప్రాంతీయ సమన్వయకర్తల వ్యవస్థ ను రద్దు చేయాలని నిర్ణయించారు. రెండు లేదా మూడు జిల్లాలకు ఒక సీనియర్ నేతను ప్రాంతీయ సమన్వయకర్తగా నియమించి..వారితో జిల్లాలను పర్యవేక్షించే

# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హౌస్ అరెస్ట్



హైదరాబాద్ : ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆచరణలో మాత్రం పోలీస్ పాలనతో ప్రజల హక్కులను కాలరాస్తున్నది. చిన్న సమావేశం కూడా ఏర్పాటు చేసుకోలేని నిర్బంధ పరిస్థితులు కొనసాగుతున్నాయి. ప్రశ్నించిన వారిపై ఉక్కుపాదం మోపుతూ జైళ్లకు పంపుతున్నారు. అణచివేతలు, అక్రమ నిర్బంధాలు నిత్యకృత్యమయ్యాయి.
తాజాగా దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకలో ఎమ్మెల్యే పర్యటన ఉన్నందున హైదరాబాద్ మాదాపూర్‌లోని ఆయన స్వగృహం నుంచి దుబ్బాకకు బయలుదేరుతున్న క్రమంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ పాలన పోలీస్ రాజ్యంగా మారిందని ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మండిపడ్డారు.



## పోస్టల్ ఉద్యోగుల నిర్లక్ష్యం.. యువకుడికి చేజారిన ఉద్యోగం




**జడ్చర్ల–నవభూమి:** తపాలా శాఖ ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగా ఓ యువకుడు ఉద్యోగాన్ని కోల్పోయాడు. కాల్ లెటర్‌ను సరైన సమయంలో అందజేయకపోవడంతో ఇంటర్వ్యూకు హాజరుకాలేకపోయాడు. వివరాల్లోకి వెళ్తే.. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన బి. నాగరాజు బీఎస్సీ చదివాడు. తెలంగాణ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్‌లో ఒక ఉద్యోగం పడితే దానికి దరఖాస్తు చేసుకున్నాడు. ఒకే ఉద్యోగం ఉండటంతో దానికి కాంపిటీషన్ ఎక్కువగానే ఉంది. అయినప్పటికీ చాలామందిని దాటుకుని ఇంటర్వ్యూకు అర్హత సాధించాడు. సెప్టెంబర్ 27వ తేదీన ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలంగాణ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ అధికారులు సెప్టెంబర్ 4వ తేదీన స్పీడ్ పోస్టులో కాల్ లెటర్ పంపించారు. తెలంగాణ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ నుంచి వచ్చిన ఆ కాల్ లెటర్‌ను నాగరాజుకు అందించడంలో పోస్టల్ అధికారులు నిర్లక్ష్యం వహించారు. సెప్టెంబర్ 4వ తేదీన స్పీడ్ పోస్టు బుక్ చేస్తే.. అక్టోబర్ 4వ తేదీన డెలివరీ చేశారు. కానీ అప్పటికే ఇంటర్వ్యూలు పూర్తవ్వడంతో నాగరాజు ఉద్యోగాన్ని కోల్పోయాడు. పోస్టల్ ఉద్యోగుల నిర్లక్ష్యానికి ఉద్యోగాన్ని కోల్పోయానని ఆవేదన చెందాడు. వెంటనే తన దగ్గరలోని పోస్టాఫీసు దగ్గరికి వెళ్లి నిలదీశాడు. కానీ దానికి పోస్టల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. మాకు 4వ తేదీనే లెటర్ వచ్చింది.. అప్పుడే ఇచ్చేశామంటూ ఏమీ పట్టనట్టగా ప్రవర్తించారు.

## బతుకమ్మ చీరల పంపిణీకి బ్రేక్.. పండుగ పూట మహిళలకు నిరాశే!



**ములుగు–నవభూమి:** రాష్ట్రంలోని ఆరు జిల్లాల మహిళా సంఘా లు, గిరిజనులకు బతుకమ్మ చీరల పంపిణీకి బ్రేక్ పడింది. ఈ నెల 6న ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కొమురంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు జిల్లాల మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర చేనేత సహకార సంఘం నుంచి చీరలను సరఫరా చేసింది. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల కోడ్‌తో చీరల పంపిణీ ఆగిపోయింది.
సంఘం వద్ద మిగిలి ఉన్న బతుకమ్మ చీరలకు అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫొటోలు ఉండగా వాటి పేరుమార్చి తెలంగాణ ఆడపడుచుల చీరల పంపిణీ పథ కం పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఫొటోలతో స్టిక్కర్లు అంటించి ఆయా జిల్లాలకు చేరవేశారు. ఈ నెల 7న మహిళా సంఘాల వీవో గ్రూప్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు, గిరిజన ఆడబిడ్డలకు పంపిణీని ప్రారంభించారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన చీరలే ఇప్పుడు ఇచ్చారని, వాటికి వీటికి ఎలాంటి తేడా లేదని, పేరు, ఫొటోలు మార్చి ఇవ్వడం ఏమిటని మహిళలు గుసగుసలాడినట్టు తెలిసింది. పండుగ వేళ అందరికీ ఇవ్వకుండా కొందరికే ఇస్తున్నారని పంపిణీ కేంద్రాల వద్ద బాహాటంగానే వ్యతిరేకత వచ్చినట్టు సమాచారం. కేవలం ఆరు జిల్లాల్లోనే చీరల పంపిణీ చేపట్టగా మిగతా 27 జిల్లాల ఆడబిడ్డలకు ఇవ్వకుంటే వారి నుంచి ఆగ్రహం తప్పదని భావించిన ప్రభుత్వం అప్పటికప్పుడు పంపిణీని నిలిపివేయాలని రాష్ట్ర చేనేత సహకార సంఘం ఎండీ శైలజ రామయ్యర్ ఉత్తర్వులు జారీచేసి కలెక్టర్లకు పంపించారు. అప్రమత్తమైన కలెక్టర్లు ఉత్తర్వుల కాపీని పంచాయతీ కార్యదర్శులు, అధికారులకు పంపించి చీరల పంపిణీని నిలిపివేయించారు. బతుకమ్మ పండుగ తర్వాత ఈ నెల 15 నుంచి చీరల పంపిణీని చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. మొత్తానికి అధికారుల అనాలోచిత నిర్ణయాలతో బతుకమ్మ పండుగకు ఎంపిక చేసిన ఆరు జిల్లాల్లోని మహిళలతోపాటు ఇత ర జిల్లాల్లోని మహిళలకు తీవ్ర నిరాశ ఎదురైందని పలువురు చర్చించుకుంటున్నారు.

### డిప్యూటీ సీఎం భట్టి వ్యాఖ్యలతో హైరిస్క్‌లో భారీ వెంచర్లు.. ఆ 11 బడా నిర్మాణాలను హైడ్రా కూల్చేస్తుందా?

**హైదరాబాద్–నవభూమి:** 'మియాపూర్‌లో ఉన్న ఒక ఆకాశహర్మ్యం చెరువులో నిర్మితమైంది.. పుప్పాలగూడలో చెరువును ఆక్రమించి ఏకంగా ఐటీ టవర్ నిర్మాణం జరిగింది..' ఇవేవో సామాన్యుడు చేస్తున్న ఆరోపణలు కాదు.. అధికారులు చేసిన హెచ్చరికలు అంతకన్నా కాదు.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బహిరంగంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వెల్లడించిన వివరాలు. పదకొండు భారీ నిర్మాణ ప్రాజెక్టులు అక్రమమని ఆయన ఆరోపించారు. వాస్తవంగా ఈ 11 ప్రాజెక్టులు మాత్రమే చెరువుల్లో ఉన్నాయా? హైడ్రా వీటిని కూడా కూల్చేస్తుందా? లేదంటే ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తుందా? దాదాపు రూ.15 వేల కోట్లకుపైగా విలువైన ఈ నిర్మాణ ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకమేనా? కోట్లు గుమ్మరించి కొనుగోలు చేసినవారి పరిస్థితి ఏమిటి? అనే చర్చ సోషల్‌మీడియా వేదికగా నడుస్తున్నది. హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో ఉన్న 11 బడా ప్రాజెక్టులు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను ఆక్రమించాయంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా ఒక నివేదికను విడుదలచేశారు. ఆయా నిర్మాణాలతో చెరువుల స్వరూపమే మారిందని, మనుగడలో లేకుండా పోయాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ స్టేట్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ అధికారులు రూపొందించిన ఈ నివేదిక ప్రకారం.. 2014 తర్వాత నగరంలో చెరువుల పరివాహక ప్రాంతాల్లో నిర్మాణాలు జోరుగా జరిగాయని పేర్కొన్నారు.

# మరోసారి సీరియస్ అయిన మాధురి... ఊరుకోనంటూ వార్నింగ్!



అవును... తిరుమల మాడవీధిలో దువ్వాడ శ్రీనివాస్ – మాధురిల ప్రీవెడ్డింగ్ షూటింగ్ తిరుమల మాడవీధిలో జరిగిందంటూ ఓ ప్రముఖ న్యూస్ ఛానల్ లో వార్త చూసినట్లు చెబుతూ ఓ వీడియోను విడుదల చేశారు మాధురి. దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ కథా చిత్రమ్ ఏపీ రాజకీయాల్లో గత కొన్ని నెలల క్రితం ఎంతటి సంచలనాలు సృష్టించిందనేది తెలిసిన విషయమే. ఈ వ్యవహారంలో మాధురి అనే మహిళ పాత్ర కూడా కీలకంగా ఉందనే చర్చ బలంగా నడిచింది. ఈ సమయంలో తాజాగా తిరుమలలో కనిపించారు దువ్వాడ శ్రీనివాస్, మాధురి. దీంతో... వీరికి సంబంధించిన వార్తల్లో మరోసారి హల్ చల్ చేశాయి! సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు దువ్వాడ శ్రీనివాస్ – మాధురి! ఈ సమయంలో శ్రీవారి పుష్కరిణి దగ్గర మాధురి షూట్ జరిగిందంటూ మీడియాలో కథనాలు మొదలయ్యాయి. కొండపై ప్రీ వెడ్డింగ్ షూట్ అంటూ నెట్టింట ప్రచారం బలంగా మొదలైంది! అయితే ఈ వార్తలను ఖండిస్తూ మాధురి ఓ వీడియోను విడుదల చేశారు. తిరుమల మాడవీధిలో దువ్వాడ శ్రీనివాస్ – మాధురి ల ప్రీవెడ్డింగ్ షూటింగ్ తిరుమల మాడవీధిలో జరిగిందంటూ ఓ ప్రముఖ న్యూస్ ఛానల్ లో వార్త చూసినట్లు చెబుతూ ఓ వీడియోను విడుదల చేశారు మాధురి. ఈ సందర్భంగా ఆమె ఆ ఛానల్ పై తీవ్ర విమర్శలు గుపిస్తూ.. ఛాలెంజ్ లు చేస్తూ.. చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలిపారు! ఆ వీడియోలో మాధురి మాట్లాడుతూ... "ఏమిటా న్యూసు.. రాసేముందు ముందూ వెనుకా ఆలోచించుకుని రాయరా.."? అని ప్రశ్నించారు. నిజాలు రాయండి.. అంతే కానీ, మీకు తోచింది, మీకు నచ్చింది, ఇతరులపై బురద చల్లాలని, ఇష్టమొచ్చిన వార్తలు రాయడం అనేది చాలా తప్పు అని సూచించారు. న్యూస్ ఛానల్స్ అనేవి నిజాలు జనాలకు చూపించేవిగా ఉండాలి కానీ.. పనికిమాలిన న్యూస్ రాయడానికి కాదని రియాక్ట్ అయ్యారు. ఒకవేళ తాము నిజంగా ప్రీ వెడ్డింగ్ షూట్ తీసుకుంటే రాయాలని.. ఇష్టం వచ్చినట్లుగా వార్తలు పోస్ట్ చేయడం వల్ల అవతలి వ్యక్తి మనసు ఎంత బాధపడుతుందనేది గ్రహించరా అంటూ మాధురి ప్రశ్నించారు. ఇదే సమయంలో తానొక్కరిదే కాదని, చాలా మంది భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యానాలు చేశారని అన్నారు. ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేయొద్దని.. తాను సదరు ఛానల్ పై చట్టపరమైన చర్యలు కచ్చితంగా తీసుకుంటానని తెలిపారు. తాము ప్రీ వెడ్డింగ్ షూట్ తీసుకున్నట్లు ప్రూవ్ చేస్తే తాను ఏ శిక్షకైనా సిద్ధమని అన్నారు. కీలక వ్యాఖ్యలు ధమ్ముంటే దువాడ శ్రీనివాస్ ను ధైర్యంగా ఎదుర్కోవాలని.. ఇలాంటి వార్తలతో డీఫేం చేయాలని ప్రయత్నించొద్దని ఆమె హితవు పలికారు. తిరుమలను ఎంతో పవిత్రంగా భక్తులంతా భావిస్తారని.. అలాంటి చోట ప్రీ వెడ్డింగ్ షూట్ చేశారంటూ రాసే వార్తల వల్ల వారందరి మనోభావాలు దెబ్బతింటాయని చెబుతు.. ఆ కథనాలను వెనక్కి తీసుకోవాలని, క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు!!

# లంచం తీసుకుంటున్న భార్యను పట్టించిన భర్త.. ఎక్కడెక్కడ డబ్బు దాచిందో చూపిస్తూ మరీ వీడియోలు రిలీజ్!



**మణికొండ–నవభూమి:** భార్య చేస్తున్న అవినీతిని బయటపెట్టాడో భర్త. హైదరాబాద్‌లోని మణికొండ మున్సిపాలిటీ డీఈఈగా పనిచేస్తున్న తన భార్య లంచాలకు మరిగి రోజూ లక్షల రూపాయలను ఇంటికి తీసుకొస్తుండటంతో తట్టుకోలేకపోయాడు. అవినీతి సంపాదనను మానుకోవాలని వారించాడు. అయినప్పటికీ వినిపించుకోకపోవడంతో ఆమె అవినీతిని బయటపెట్టాడు. తన భార్య అక్రమ సంపాదనకు సాక్ష్యాలివే అంటూ ఇంట్లో దాచిపెట్టిన డబ్బుల కట్టల వీడియోను తీసి బయటకు రిలీజ్ చేశాడు. మణికొండలోని మున్సిపల్ డీఈఈ దివ్యజ్యోతి కొంతకాలంగా భారీగా అవినీతి చేస్తున్నది. వివిధ పనుల నిమిత్తం తన ఆఫీసుకు వచ్చే వాళ్లను టార్గెట్ చేసి వారి నుంచి లంచాలు డిమాండ్ చేస్తున్నది. కాంట్రాక్టర్ల నుంచి కమీషన్ల రూపంలో భారీగా డబ్బులను తీసుకుంటున్నది. ఇలా ప్రతిరోజు లక్షల రూపాయలను ఇంటికి తీసుకొస్తున్నది. అలా తీసుకొచ్చిన డబ్బును ఇంట్లో ఎక్కడ పడితే అక్కడ దాచి పెడుతున్నది. దీంతో దివ్యజ్యోతిని ఆమె భర్త శ్రీపాద్ వారించాడు. అవినీతి మార్గంలో సంపాదించవద్దని సూచించారు. అయితే లంచం తీసుకోవద్దని ఎంత చెప్పినా భర్త మాటను పెడచెవిన పెట్టింది. భార్య దివ్యజ్యోతి అవినీతిని చూసి తట్టుకోలేక వేదన చెందిన భర్త శ్రీపాద్ ఆమెకు షాకిచ్చాడు. ఇంట్లో ఎక్కడెక్కడ డబ్బును దాచిపెట్టిందో వీడియోలు తీసి మరీ భార్య అవినీతిని బయటపెట్టాడు. తన భార్య తీసుకుంటున్న లంచాలకు ఇవే సాక్ష్యాలను చెప్పుకొచ్చాడు. ఈ వీడియో ఇప్పుడు సంచలనంగా మారింది. దివ్యజ్యోతి అవినీతి తెలిసి ఇప్పుడు అంతా దిగ్భ్రాంతికి గురవుతున్నారు.

# టాటా..ఇక సెలవు!

(1వపేజీ తరువాయి) గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. తనకు పట్టా అందించిన యూనివర్సిటీకి టాటా 2008లో 50 మిలియన్ల డాలర్లను బహుమతిగా అందించి, తనకు జీవితాన్నిచ్చిన యూనివర్సిటీ రుణాన్ని తీర్చుకున్నారు. 1970లో టాటా గ్రూపులో చేరిన టాటా .. సంస్థను సక్సెస్ వైపు నడిపించి అందరి దృష్టిని ఆకర్షించారు.

**రతన్‌టాటాకు వరించిన పురస్కారాలు**

రతన్ టాటాకు భారత అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్, అలాగే పద్మభూషణ్ పురస్కారాలు లభించాయి. అంతేకాదు ఎన్నో యూనివర్సిటీలు గౌరవ డాక్టరేట్ ను సైతం అందించాయి. తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని చివరికి సక్సెస్ వైపు నడిచిన వ్యాపారవేత్తగా.. పారిశ్రామికవేత్తగా.. వ్యాపార రంగంలో రాణించే వారికి ఆదర్శకులుగా నిలిచారు రతన్ టాటా. సక్సెస్‌కి చిరునామాగా పేరుగాంచిన పలుమార్లు ఓటమిని కూడా చవిచూశారు. అయినా వ్యాపారరంగంలో లాభాలు.. నష్టాలు కామన్.. అనే రీతిలో తుది శ్వాస వరకు కూడా టాటా గ్రూప్ ఛైర్మన్ గా కొనసాగి, చివరకు అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. యావత్ భారతావని టాటా మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రధాని మోడీ సహా ప్రముఖుల దిగ్భ్రాంతి**

రతన్ టాటా మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయనను కలిసిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. రతన్ టాటా జీ దూరదృష్టి గల వ్యాపార నాయకుడు, దయగల ఆత్మ, అసాధారణమైన మానవుడు. అతను భారతదేశంలోని పురాతన, అత్యంత ప్రతిష్టాత్మకమైన వ్యాపార సంస్థలకు స్థిరమైన నాయకత్వాన్ని అందించారు. అదే సమయంలో, అతని సహకారం బోర్డ్‌రూమ్‌కు మించినది. ఆయన వినయం, దయ, మన సమాజాన్ని మెరుగుపరచాలనే అచంచలమైన నిబద్ధతకు కృతజ్ఞతలు. చాలా మందికి ఆయన ఆప్తుడయ్యారు' అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రధాని మోడీ తాను గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలోనూ రతన్ టాటాను కలిసిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు.

రాజ్‌నాథ్ సంతాపం

రతన్ టాటా మృతి పట్ల తాను తీవ్రంగా బాధపడ్డానని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఆయన మన ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం, పరిశ్రమలకు తన గణనీయమైన కృషికి ప్రసిద్ధి చెందిన భారతీయ వ్యాపారానికి దృఢంగా ఉన్నారు. ఆయన కుటుంబానికి, స్నేహితులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి. ఆయన ఆత్మకు శాంతి కలగాలి అని రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు.

నమ్మలేకపోతున్నా..: ఆనంద్ మహీంద్రా

పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా.. 'రతన్ టాటా లేకపోవడాన్ని నేను అంగీకరించలేను' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ చారిత్రాత్మక పురోగతికి చేరువలో ఉంది. మనం ఉన్న చోటికి రతన్ జీవితం, పని చాలా పెద్ద సహకారం అందించింది. అందువల్ల, ఈ సమయంలో ఆయన మార్గదర్శకత్వం మరింత అమూల్యమైనది. ఆయన పోయిన తర్వాత, మనం చేయగలిగేదల్లా ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడమే. ఎందుకంటే ఆయన ఒక వ్యాపారవేత్త, అతని కోసం ఆర్థిక సంపద, విజయం, ప్రపంచ సమాజానికి సేవ చేయడానికి చాలా ఉపయోగకరంగా ఉన్నాయి. మహోన్నతుడికి వీడ్కోలు. మిమ్మల్ని మరిచిపోలేము. ఎందుకంటే లెజెండ్స్ ఎప్పటికీ చనిపోరు...ఓం శాంతి" అని ఆనంద్ మహీంద్రా పేర్కొన్నారు.

# ముందే వచ్చిన పండుగ

(1వపేజీ తరువాయి)ప్రభుత్వ బడి, తెలంగాణాలో 90 వేలలు ఉంటే. 24 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంతో 10వేల పాఠశాలలు ఉంటే లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నవారు. మీకన్నా గొప్ప వ్యక్తులు, అనుభవం ఉన్నవారు భోదిస్తున్నారా?" అని ప్రశ్నించారు.

**ఎందుకలా జరుగుతోందో ఆలోచించండి.**

"ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే గ్రామాల్లో సైతం నామోషీగా బావిస్తున్నారు. ఉపాధి హామీ కూలికి పోయిన వారు కూడా తాము తిన్నా తినకపోయినా, పుస్తెలు అమ్మి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడి, కాన్వెంట్కు పంపాలనుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే ఎందుకు ఇబ్బందిపడుతున్నారో ఆలోచించండి. మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.. కానీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు మీరు కృషివేయండి. స్కూళ్లలో అన్ని వసతులు కల్పించేందుకు కృషిచేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభిస్తున్నాయి. ఈ నెల 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుడుతున్నాం విద్యకు బడ్జెట్లో రూ. 25వేల కోట్లు కేటాయించాం. ఐటీవలను అడ్వాన్స్ టెక్నాలజీ 65 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తిచేశాం..

"ప్రత్యేక తెలంగాణ కోసం నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. 2సార్లు కోరి బీఆర్ఎస్కు అధికారం ఇచ్చాం. ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశించినా.. తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక ప్రక్రియ పూర్తి చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు తీర్చలేదు. యువతకు ఉద్యోగాలు రావాలంటే, కేసీఆర్, కేటీఆర్, హరీశ్రావు, కవిత ఉద్యోగాలు ఊడాలని గతంలో చెప్పాను. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నిరుద్యోగులు బాధ్యత తీసుకున్నారు. 180 రోజుల్లో 30వేల కొలువులు భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశాం. 65 రోజుల్లో డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేశాం.

***పేదల గురించి ఆలోచించలేదు గానీ.. కవితకు ఎమ్మెల్సీ వదలి ..***

రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వ బడుల పాత్ర కీలకం. డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవాలని ప్రతిపక్షాలు యత్నించాయి. కేసులు వేసి డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవడానికి కుట్రలు చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు టీచర్లు ఆదర్శంగా మారబోతున్నారు. డీఎస్సీ విజేతల సంతోషాని, చూసి కొందరు కళలో కారం పెటుకొంటారు.

### సీఎం అతిషి నివాసానికి సీల్...బలవంతంగా సామగ్రి తొలగింపు

**న్యూఢిల్లీ–నవభూమి:** దేశరాజధానిలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్య నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి అధికారిక నివాసానికి పీడబ్ల్యూడీ శాఖ అధికారులు బుధవారంనాడు 'సీల్' వేశారు. సీఎం సామగ్రిని అక్కడి నుంచి తరలించారు. అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి ఇటీవల రాజీనామా చేయడంతో అతిషి సీఎం పగ్గాలు చేపట్టారు. కేజ్రీవాల్ తన నివాసాన్ని ఖాళీ చేయడంతో అందులోకి అతిషి ఇటీవల వచ్చి చేశారు. ఇక్కడే వివాదం మొదలైంది. కేజ్రీవాల్ తన బంగ్లా తాళాలను సంబంధిత శాఖకు అప్పగించ లేదని బీజేపీ ఆరోపించింది. ఈ వివాదం నేపథ్యంలో పీడబ్ల్యూబీ శాఖ చర్యలకు దిగింది.

## బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్!

(1వపేజీ తరువాయి)మామూలు మాటలు కాదు. కానీ, సుఖేందర్ రెడ్డి మాత్రం బీఆర్ఎస్ నే అంటిపెట్టుకుని ఉన్నారు. కానీ, ఇప్పుడు ఆయన కూడా బీఆర్ఎస్ కు గుడ్ బై కొట్టడం ఖాయం అని అంటున్నారు.

**బీఆర్ఎస్ 'చైర్మన్‌'ను కాను..**

తాను ఇప్పుడు బీఆర్ఎస్ కు చెందిన శాసన మండలి చైర్మన్ ను కానని సుఖేందర్ రెడ్డి అన్నారు. శాసనమండలిలో కాంగ్రెస్ చీఫ్ విప్ గా పట్నం మహేందర్ రెడ్డి బాధ్యతల స్వీకార కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. గత ప్రభుత్వంలో ఉద్యోగాల భర్తీ జరగలేదని విమర్శించారు. ఇప్పుడు ఉద్యోగాల మీద మాట్లాడుతున్న బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసిందని నిలదీశారు. అంతేకాదు.. ఎమ్మెల్యేల ఫిరాయింపుల విషయంలో గత ప్రభుత్వం ఏం చేసిందో గుర్తు చేసుకుంటే మంచిదని హితవు పలికారు.

**జంపింగ్ ఖాయం..** బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటి విధానాలను విమర్శించారంటే ఆ పార్టీకి గుత్తా సుఖేందర్ రెడ్డి గుడ్ బై చెప్పడం ఖాయం అని తెలిసిపోతోంది. కారు పార్టీలోనే కొనసాగే ఉద్దేశం ఉండి ఉంటే ఇలా మాట్లాడి ఉండరు. పైగా సుఖేందర్ రెడ్డి కుమారుడు ఇప్పటికే కాంగ్రెస్ లో చేరిపోయారు. కుమారుడి భవిష్యత్ రీత్యా చూసినా సుఖేందర్ రెడ్డి జంపింగ్ ఖాయం. అందుకే.. తానిప్పుడు బీఆర్ఎస్ చైర్మన్ ను కాదు అని వ్యాఖ్యానించారు.

## విశాఖపట్నంలో టీసీఎస్

(1వపేజీ తరువాయి)విశాఖపట్నం ఐటీ హబ్‌గా రూపాంతరం చెందనుంది. అలాగే ప్రఖ్యాత కంపెనీల పెట్టుబడులకు గమ్యస్థానంగా కూడా ఆంధ్రప్రదేశ్ రూపు రేఖలను సంతరించుకుంది.

## ఇక జనంలోకి జగన్..!

(1వపేజీ తరువాయి)వారు. ఇప్పుడు ఆ వ్యవస్థను రద్దు చేసి జిల్లా అధ్యక్షులకే పూర్తిగా పార్టీ బాధ్యతలను అప్పగించాలని డిసైడ్ అయ్యారు. అందులో భాగంగా దసరా తరువాత మిగిలిన జిల్లాలకు అధ్యక్షులను నియమించాలని నిర్ణయించారు. అనుబంధ సంఘాలతో పాటుగా పార్టీ కోసం పని చేసిన వారికి రాష్ట్ర, జిల్లా స్థాయిలో గుర్తింపు ఇచ్చేలా నియామకాలు ఉంటాయని..పార్టీ సభ్యత్వం పెంచుకునేలా కొత్త కార్యక్రమం డిసెంబర్ లో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.

జిల్లాల పర్యటన


ఇక...జనవరి నుంచి జగన్ జిల్లాల పర్యటనలకు సిద్దమవుతున్నారు. ప్రతీ జిల్లాలోనూ పర్యటించి అక్కడి అన్ని నియోజకవర్గాల నేతలతో సమావేశం కానున్నారు. అదే విధంగా అనుబంధ సంఘాలతోనూ సమావేశం కావాలని డిసైడ్ అయ్యారు. ప్రతీ నియోజకవర్గానికి చెందిన వారికి అందుబాటులో ఉండేలా జగన్ కొత్త నిర్ణయం తీసుకున్నారు. జిల్లాల్లో స్థానిక అంశాల పైన ప్రజల పక్షాన నిలబడాలని సూచిస్తూనే..రాష్ట్ర స్థాయి అంశాల పైన తానే అవసరమైన విధంగా ఆందోళనలు నిర్వహించేందుకు జగన్ సిద్దమవుతున్నారు. ముందుగా పార్టీని ప్రతీ నియోజకవర్గం లో బలోపేతం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని జగన్ డిసైడ్ అయ్యారు.

## తెదేపాలో చేరిన వైకాపా మాజీ ఎంపీలు మోపిదేవి, మస్తాన్‌రావు

**విజయవాడ–నవభూమి:** ఇటీవల వైకాపాకు రాజీనామా చేసిన మాజీ ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు తెదేపాలో చేరారు. ఉండవల్లిలో నివాసంలో సీఎం చంద్రబాబు సమక్షంలో వీరు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు.
ఈ సందర్భంగా మోపిదేవి, మస్తాన్ రావుకు పార్టీ కండువాలు కప్పి చంద్రబాబు వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎంపీలు, తెదేపా నేతలు పాల్గొన్నారు.
ఆగస్టులో ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్‌రావు తమ పదవులకు రాజీనామా చేయగా.. వారి రాజీనామాలను రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఆమోదించిన విషయం తెలిసిందే. అంతకముందు వీరిద్దరూ ఎంపీ పదవులతోపాటు వైకాపాకు కూడా రాజీనామా చేశారు. మోపిదేవి తెదేపాలో చేరతానని అప్పట్లోనే స్పష్టంచేయగా.. తన రాజకీయ భవిష్యత్తుపై త్వరలోనే నిర్ణయం ప్రకటిస్తానన్న బీదా మస్తాన్ రావు సైతం తెదేపాలోనే చేరారు.



భూమి అమ్మకం
షాద్‌నగర్ సమీపంలో 110 ఎకరాల భూమి అమ్మకానికి కలదు. క్లియర్ టైటిల్.
ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి
9 2 4 6 2 1 3 4 9 3



## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేపై రేప్, కిడ్నాప్ కేసు నమోదు




**బెంగుళూరు-నవభూమి:** కర్నాటక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మాజీ మంత్రి వినయ్ కులకర్ణిపై కేసు నమోదు అయ్యింది. అత్యాచారం, కిడ్నాప్, నేరపూరిత బెదిరింపులకు పాల్పడినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. 34 ఏళ్ల ఓ సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సంజయ్ నగర్ పోలీసు స్టేషన్‌లో కేసు బుక్ చేశారు. ధార్వాడ్ ఎమ్మెల్యే కులకర్ణి.. ఫోన్, వీడియో కాల్స్ చేసి ఆమెను వేధిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. ఈ కేసులో ఎమ్మెల్యే కులకర్ణిని ఏ1 నిందితుడిగా, అతని అనుచరుడు అర్జున్‌ను ఏ2 నిందితుడిగా పేర్కొన్నారు. 2022లో ఎమ్మెల్యేతో తొలిసారి పరిచయం జరిగిందని, అయితే అప్పటి నుంచి ఆయన తనకు వీడియో కాల్స్ చేసి అసభ్యకరరీతిలో మాట్లాడుతున్నట్లు ఆ మహిళ ఆరోపించింది. దేవనహల్లిలో ఉన్న కెంపగౌడ ఎయిర్‌పోర్టు సమీపంలోని నిర్మానుష ప్రదేశానికి తీసుకెళ్లి కారులో అత్యాచారం చేసినట్లు ఆ మహిళ తన ఫిర్యాదులో పేర్కొన్నది. ఫిర్యాదు ఆధారంగా ఎమ్మెల్యేపై ఐటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. రేప్, కిడ్నాప్, సాక్ష్యాల తారుమారు, వేధింపులు, దాడి లాంటి సెక్షన్ల కింద కేసును ఫైల్ చేశారు.

## రైలును పట్టాలు తప్పించేందుకు మరో కుట్ర.. ట్రాక్‌పై ఉంచిన సిమెంట్ దిమ్మెలను ఢీ కొట్టిన రైలు



**రాయ్‌బరేలీ-నవభూమి:** దేశంలో రైలు ప్రమాదాలకు దారి తీసేలా కుట్రపూరిత ప్రయత్నాలు ఆందోళన కలిగిస్తున్నాయి. రైళ్లను పట్టాలు తప్పించేందుకు దుండగులు దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. ట్రాక్‌లపై గ్యాస్ సిలిండర్లు, ఇనుప పట్టీలు ఉంచుతూ రైళ్లను పట్టాలు తప్పించేందుకు కుట్రలు పన్నుతున్నారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ సహా పలు రాష్ట్రాల్లో ఇలాంటి ఘటనలు ఇప్పటికే అనేకం వెలుగు చూశాయి. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో ఇలాంటి ఘటనే మరొకటి వెలుగు చూసింది.రాయ్‌బరేలి లోని లక్ష్మణ్‌పూర్‌లో ఈ ఘటన బుధవారం చోటు చేసుకుంది. రైలు పట్టాలపై దుండగులు పెద్ద సిమెంట్ దిమ్మెలను ఉంచారు. ఆ ట్రాక్‌పై వెళ్లిన ఓ గూడ్స్ రైలు సిమెంట్ దిమ్మెలను ఢీ కొట్టింది . అయితే, ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సమీపంలోని పొలాల్లోనుంచి ఈ సిమెంట్ స్లాబ్‌లను తీసుకొచ్చి ట్రాప్‌పై పడేసినట్లు అనుమానిస్తున్నారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. నిందితుల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తోంది.కాగా, గత మూడు నెలలుగా ఈ తరహా ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. రైళ్లను పట్టాలు తప్పించేందుకు దుండగులు ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. ఆయా ఘటనల్లో రైలు ట్రాక్‌లపై వివిధ రకాల వస్తువులను అధికారులు గుర్తించారు. వీటిలో ఎల్‌పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ట్రాక్టర్లు, ఇనుప రాడ్‌లు, సిమెంట్ దిమ్మెలు ఉన్నాయి. ఇలాంటి ఘటనలు ఎక్కువగా ఉత్తరప్రదేశ్‌లోనే వెలుగు చూస్తున్నాయి. ఆ తర్వాత పంజాబ్, జార?ండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ ప్రమాదాలు జరిగినట్లు రైల్వే శాఖ ఇటీవలే తెలిపింది.

## హర్యానా ఓట్ షేర్‌లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య స్వల్ప తేడా



**చండీఘడ్-నవభూమి:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ విక్టరీ కొట్టిన విషయం తెలిసిందే. అయితే తాజా ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఓట్ షేర్(%ఝుతీఖుఅు ఎశీవ రాష్ట్రుతీవ%)లో పెద్దగా తేడా లేదు. కమలం పార్టీ చాలా సింపుల్ మెజారిటీతో గట్టెక్కెఇంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 39.94 శాతం ఓట్లు పోలవ్వగా, కాంగ్రెస్ పార్టీకి 39.09 శాతం ఓట్లు పడ్డాయి. వాస్తవానికి గత ఎన్నికలతో పోలిస్తే, రెండు పార్టీలకు అధిక సంఖ్యలోనే ఓట్లు పోలయ్యాయి. కానీ కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నికలతో పోలిస్తే 11 శాతం ఓట్లు అధికంగా పడ్డాయి. ఈసారి బీజేపీకి కేవలం మూడు శాతం ఓట్లు మాత్రమే అధికంగా పోలయ్యాయి.హర్యానా అసెంబ్లీలో మొత్తం 90 సీట్లు ఉన్నాయి. అయితే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 40 సీట్లు దక్కాయి. అప్పుడు ఆ పార్టీ ఓట్ షేర్ 36.49 శాతం మాత్రమే. ఆ ఎన్నికల్లో 31 సీట్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీకి 28.08 శాతం ఓట్లు పడ్డాయి. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 48 స్థానాల్లో విజయం సాధించిన బీజేపీ.. మూడవ సారి హర్యానాలో సర్కారును ఏర్పాటు చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీకి ఈ సారి ప్రభుత్వ ఏర్పాటు చేసే అవకాశం వస్తుందని ఎగ్జిట్ పోల్స్ చెప్పిన అంచనాలు తలకిందులయ్యాయి. ఆ పార్టీకి ఈసారి 37 సీట్లు దక్కాయి. ఐఎన్ఎల్‌డీ మూడు, ఇండిపెండెంట్లు మరో మూడు సీట్లు గెలుచుకున్నట్లు ఈసీ వెబ్‌సైట్ ద్వారా తెలుస్తోంది.సిర్సా సీటు నుంచి ఈసారి బీజేపీ పోటీ చేయలేదు. అలాగా బివానీ సీటు నుంచి కాంగ్రెస్ పోటీపడలేదు. ఈ సారి ఎన్నికల్లో ఐఎన్ఎల్‌డీ పార్టీ ఓట్ షేర్ పెరిగింది. 2019లో ఆ పార్టీకి 2.44 శాతం ఓట్లు పడగా, ఈసారి 4.14 శాతం ఓట్లు పోలయ్యాయి. జేజేపీకి మాత్రం ఘోరమైన జలక్ తగిలింది. 2019లో జేజేపీ పార్టీకి 15 శాతం ఓట్లు పోలయ్యాయి. అప్పుడు ఆ పార్టీ 10 సీట్లు గెలుచుకున్నది. కానీ ఈసారి ఆ పార్టీకి కేవలం 0.90 శాతం ఓట్లు మాత్రమే పడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీకి ఈసారి 1.79 శాతం ఓట్లు పోలయ్యాయి. నోటా వోట్ షేర్ 0.52 శాతం నుంచి 0.38 శాతానికి తగ్గింది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చెరో 5 సీట్లు గెలుచుకున్నాయి. ఆ ఎన్నికల్లో బీజేపీ 46.11 శాతం, కాంగ్రెస్‌కు 43.67 శాతం ఓట్లు పడ్డాయి.

## హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర ఓటమి.. ట్రెండింగ్‌లోకి వచ్చిన జిలేబీ

**చండీగఢ్-నవభూమి:**: హర్యానా ఎన్నికల్లో ప్రజలను ఆకర్షించేందుకు 'జిలేబీ'తో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. తియ్యటి జిలేబీని ఎన్నికల ప్రచారాస్త్రంగా ఆయన మార్చుకున్నప్పటీ చేదు ఫలితాలే వచ్చాయి. హర్యానాలో ఎన్నికల ప్రచారం చేస్తున్నప్పుడు కాంగ్రెస్ నేతలు గొహానాలో బాగా ఫేమస్ అయిన లాలా మథురామ్ హల్వాయి అనే మిఠాయి దుకాణం నుంచి జిలేబీని తెచ్చి రాహుల్ గాంధీకి ఇచ్చారు. దీనిని రుచి చూసిన రాహుల్.. తన జీవితంలో ఇంత అద్భుతమైన జిలేబీని తినడం మొదటిసారి అని కితాబిచ్చారు.హర్యానా జిలేబీ ప్రపంచవ్యాప్తం కావాలని, జిలేబీ తయారీ పరిశ్రమలు నెలకొల్పాలని సైతం ఆయన పేర్కొన్నారు. హర్యానా ప్రజల ఇష్టమైన వంటకాన్ని ప్రశంసించడం ద్వారా వారి ఆకట్టుకునేందుకు ఆయన ప్రయత్నించినప్పటికీ ఓట్లు కురిపించలేదు. ఇక ఈ రోజు కౌంటింగ్ ప్రారంభంలో కాంగ్రెస్ ఆధిక్యంలో కనిపించింది. దీంతో ఆ పార్టీ నేతలు జిలేబీ పంచుకున్నారు. కానీ ఆ తర్వాత బీజేపీ పుంజుకుంది. దీంతో కమలం నేతలు కూడా కాంగ్రెస్‌కు కౌంటర్‌గా జిలేబీ ఆర్డర్ చేసి హస్తం పార్టీకి చురకలంటించారు.

# రోడ్డు ప్రమాదంలో భర్త.. వేదనతో భార్య సూసైడ్



ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అన్యోన్యంగా సాగుతున్న వారి జీవితంలో విధి ఆడిన వింతనాటకంలో రోడ్డు ప్రమాదంలో భర్త మరణించాడు. అతని లేని జీవితం తనకు వద్దని అనుకున్న ఆమె.. భర్త మరణాన్ని జీర్ణించుకోలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న వైనం షాకింగ్ గా మారింది. విజయవాడ శివారులో చోటుచేసుకున్న ఈ ఉదంతం స్థానికంగా సంచలనంగా మారటమే కాదు.. ఈ ఉదంతం గురించి తెలిసిన వారంతా షాక్ తింటున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. విజయవాడ శివారులోని ప్రసాదంపాడుకు చెందిన 27 ఏళ్ల నాగరాజు ఒక హోటల్లో టిఫిన్ మాస్టర్ గా పని చేస్తున్నాడు. అతడితో 22 ఏళ్ల ఉష ప్రేమలో పడ్డారు. వీరిద్దరి పెళ్లికి ఏడాది క్రితం పెద్దలు ఓకే చెప్పటంతో పెళ్లి చేసుకున్నారు. హోటల్లోని ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు వెళ్లి రాత్రి 11 గంటలకు ఇంటికి వచ్చేవాడు. ఎప్పటిలానే సోమవారం సాయంత్రం హోటల్ కు వెళ్లిన అతను.. అర్ధరాత్రికి కూడా ఇంటికి తిరిగి రాలేదు.మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో రోడ్డు ప్రమాదంలో భర్త చనిపోయినట్లుగా ఉషకు సమాచారం వచ్చింది. షాక్ తిన్న ఆమె.. బంధువులతో కలిసి అక్కడికి వెళ్లింది. చనిపోయిన భర్తను చూసిన ఆమె గుండెలవిసేలా రోదించింది. గుణదలకు చెందిన ఇద్దరు కుర్రాళ్లు రాంగ్ రూట్ లో తమ టూవీలర్ మీద నుంచి వెళుతూ నాగరాజు టూ వీలర్ ను బలంగా ఢీ కొట్టారు. గాయాలతో వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంటే.. నాగరాజు మాత్రం చనిపోయాడు.జరిగిన రోడ్డు ప్రమాదం గురించి పోలీసులకు కంప్లైంట్ చేసింది ఉష. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. పోస్టుమార్టం కోసం బాడీని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇంటికివెళ్లి వస్తానని వెళ్లిన ఉష.. భర్త లేని జీవితం తనకు వద్దనుకొని.. ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని చనిపోయింది. కుమార్తె తీరుతో అనుమానం వచ్చిన ఆమె తల్లి ఇంటికి వెళ్లగా.. అప్పటికే ఆమె ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తించి.. పోలీసులకు సమాచారం ఇవ్వటంతో వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇద్దరు కుర్రాళ్ల నిర్లక్ష్యం ఒక జంట జీవితాల్ని అర్ధాంతరంగా ముగిసేలా చేసింది. ఈ విషాద ఉదంతం స్థానికంగా పలువురిని కదిలించింది.

## ఎవరీ షగున్ పరిహార్? కశ్మీర్ లో ఆమె గెలుపు ఎందుకంత స్పెషల్?



జమ్ముకశ్మీర్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులంతా ఒక ఎత్తు అయితే.. బీజేపీ అభ్యర్థి షగున్ పరిహార్ గెలుపు మాత్రం సో స్పెషల్. ఈ ఎన్నికల్లో ఆశించినంతగా కమలనాథులు ఫలితాల్ని సొంతం చేసుకోకపోవచ్చు కానీ.. షగున్ గెలుపు వారిలో కొత్త ఉత్సాహాన్ని తీసుకొస్తుందని మాత్రం చెప్పకతప్పదు. అంతేకాదు.. ఆమె ప్రత్యేకత ఏమంటే.. జమ్ముకశ్మీర్ లో బీజేపీ అభ్యర్థుల్లో ఏకైక మహిళా అభ్యర్థి ఆమెనే. కిష్టవార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆమె సంచలన విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఇక్కడి నుంచి నేషనల్ కాన్ఫరెన్స్‌పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి సజాద్ అహ్మద్ కిచ్లూ బరిలో నిలిచారు. అలాంటిది ఆయన్ను ఓడించి మరీ జెయింట్ కిల్లర్ గా మారారు. అదెలా సాధ్యమైంది? అంటే.. ఆమె బ్యాక్ గ్రౌండే ఆమె విజయానికి కారణంగా చెప్పాలి. %ూశ్రీంశీ =ఝుం% - టీడీపీ టచ్ లోకి వైసీపీ నేతలు ? మాజీ మంత్రి కిచ్లూ ఫ్యామిలీకి ఈ అసెంబ్లీ నియోజకవర్గం కంచుకోట లాంటిది. ఆ స్థానంలో ఆయన రెండుసార్లు.. ఆయన తండ్రి మూడుసార్లు విజయం సాధించారు. అలాంటి ఆయన్ను ఎన్నికల్లో ఓడించిన ఈ 29 ఏళ్ల యువతి జమ్ముకశ్మీర్ ఎన్నికల్లో కొత్త సంచలనంగా మారారు. ఆమె గెలుపు ఎలా సాధ్యమైందన్న విషయంలోకి వెళితే.. ఉన్నత విద్యావంతురాలైన షగున్ పరిహార్ ఉగ్రవాద బాధితురాలు. 2018 నవంబరులో జరిగిన ఉగ్రదాడిలో ఆమె తండ్రి అజిత్ పరిహార్.. చిన్నాన్న అనిల్ పరిహార్ ప్రాణాలు కోల్పోయారు. జిల్లా నేతగా పేరున్న అజిత్ పరిహార్ బీజేపీ తరఫున కార్యక్రమాల్ని నిర్వహించేవారు. ఉగ్రదాడిలో ఆయన మరణించటంతో స్థానికంగా ఆమె మీద సానుభూతి నెలకొంది. ఈ కారణంతోనే ఆమె విజయం సులువైంది. కాకుంటే.. పోటాపోటీగా సాగిన ఎన్నికల ఫైట్ లో ఆమె కేవలం 521 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఆమె విజయం కశ్మీర్ బీజేపీకి కొత్త ఉత్సాహంతో పాటు.. కొత్త తరానికి కశ్మీరీ ఓటర్లు ఓట్లు వేశారని చెప్పక తప్పదు.

# అత్త చెవి కొరికేసిన కోడలు



అత్తా కోడళ్ల మధ్య గొడవల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు. గతంతో పోలిస్తే ఈ గొడవల తీవ్రతలో మాత్రం చాలానే తేడా వచ్చేసింది. అత్త డామినేషన్ ఇప్పటికి అంతో ఇంతో ఉన్నప్పటికీ.. గతంలో మాదిరి పరిస్థితులు మాత్రం లేవనే చెప్పాలి. ఇలాంటివేళలోనూ.. అత్త - కోడలు మధ్య గొడవ తీవ్ర రూపం దాల్చటమే కాదు.. అనూహ్య పరిణామానికి కారణమైంది. స్థానికుల సమాచారంతో కాస్త ఆలస్యంగా బయటకు వచ్చిన ఈ ఉదంతం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. %ూశ్రీంశీ =ఝుం% - టీడీపీ టచ్ లోకి వైసీపీ నేతలు ? ఏపీ రాజధాని అమరావతి ప్రాంతంలో భాగమైన తుళ్లూరులో ఈ ఘటన చోటు చేసుకుంది. శేషగిరి.. పావనిలకు పెళ్లై.. ఇద్దరు పిల్లలు. అయితే.. కొన్ని రోజులుగా కోడలు పావనికి.. అత్త నాగమణికి మధ్య మాటలు సరిగా లేవు. కుటుంబ కలహాల కారణంగా వారిద్దరి మధ్య వివాదం నడుస్తోంది. అప్పుడప్పుడు గొడవలు జరుగుతూ ఉంటాయి. తర్వాత సర్దుకుంటూ ఉంటాయి. ఇదిలా ఉంటే.. ఆదివారం రాత్రి వేళ వారిద్దరి మధ్య పెద్ద గొడవే జరిగింది. మాటా.. మాటా పెరగటం వాతావరణం వేడెక్కిపోయింది. గొడవలో భాగంగా అత్త అన్న మాటలకు ఆగ్రహానికి గురైన కోడలు.. ఒక్కసారిగా అత్త చెవిని కొరికేసింది. అదెంత బలంగా అంటే.. చెవి మొత్తం భాగం ఊడి వచ్చేలా. దీంతో.. షాక్ తిన్న అత్త.. నొప్పితో విలవిలలాడింది. దీంతో అప్పటివరకు గొడవ పడిన కోడలు బెదిరిపోయింది. %ూశ్రీంశీ =ఝుం% - సమాజాన్ని మార్చే సత్తా సినిమాకి ఉంది! కుటుంబ సభ్యులు నాగమణిని తీసుకొని తుళ్లూరు పీహెచ్ సీకి.. అక్కడి నుంచి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే.. అప్పటికే ఆలస్యమైందని.. చెవిని అతికించటం కష్టమని వైద్యులు తెలిపారు. దీంతో.. కుటుంబ సభ్యులకు ఏం చేయాలో తోచని పరిస్థితి. మరోవైపు సదరు కుటుంబ సభ్యుల నుంచి పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు రాకపోవటంతో కేసు నమోదు చేయలేదు. బాధితుల నుంచి ఫిర్యాదు వస్తే.. తాము చర్యలు తీసుకోవచ్చని పోలీసులు చెబుతున్నారు.

# 0.9 శాతం ఓట్ల తేడాతో కాంగ్రెస్ పవర్ మిస్



ఎన్నికల వేళ ప్రతి ఓటు విలువైనదే. చిన్న తేడాలు సైతం అధికారాన్ని చేజారేలా చేస్తుంటాయి. తాజాగా హర్యానా ఎన్నికల ఫలితం ఇదే విషయాన్ని స్పష్టం చేస్తుంది. మంగళవారం వెలువడిన ఓటర్ల తీర్పు ఎగ్జిట్ అంచనాలకు భిన్నంగా ఉండటంతో పాటు.. బీజేపీకి భారీ ఊరటను ఇచ్చిందని చెప్పాలి. ముచ్చటగా మూడోసారి హర్యానా రాష్ట్రంలో కాషాయ జెండా రెపరెపలాడింది. ఆసక్తికకరమైన విషయం ఏమంటే.. ఈ ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ విజయం సాధిస్తుందని.. అధికారాన్ని సొంతం చేసుకుంటుందని ఎగ్జిట్ అంచనాలకు భిన్నంగా ఎన్నికల పలితాలు వెలువడ్డాయి. 90 స్థానాలున్న హర్యానా అసెంబ్లీలో చిన్న పాటి ఓట్ల శాతం తేడా.. కాంగ్రెస్ చేతికి అధికారం రానివ్వలేదు. ఓట్ల లెక్కింపు వేళ.. పోటాపోటీగా.. ఒక దశలో ఎవరు అధికారాన్ని సొంతం చేసుకుంటారన్న టెన్షన్ తెప్పించిన హర్యానా ఫలితం చివరకు బీజేపీకి హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే.. చిన్నపాటి వ్యత్యాసం కాంగ్రెస్ చేతికి నుంచి బీజేపీ గూటికి అధికారం వెళ్లేలా చేసిందని చెప్పాలి. మొత్తం పోలైన ఓట్లలో బీజేపీకి 39.94 శాతం ఓట్లను సొంతం చేసుకోగా.. కాంగ్రెస్ 39.09 శాతం దగ్గర ఆగిపోయింది. అంటే.. 0.9 ఓట్ల తేడా కాంగ్రెస్ చేతికి అధికారం లేకుండా చేసింది. మరింత కచ్చితంగా చెప్పాలంటే 8 శాతం ఓట్ల వ్యత్యాసం కాంగ్రెస్ అధికార కలల్ని కల్లలు చేసింది. 39.94 శాతంతో బీజేపీ 48 స్థానాల్లో విజయం సాధిస్తే.. 39.09 శాతం ఓట్లతో కాంగ్రెస్ 37 స్థానాల వద్ద ఆగింది. 4.14 శాతం ఓట్లతో ఐఎన్ఎల్ డీ (ఇండియన్ నేషనల్ లోక్ దళ్) రెండు స్థానాలు.. ఇండిపెండెంట్ అభ్యర్థులు మూడు స్థానాల్లో విజయం సాధించారు. స్వల్ప అధిక్యం బీజేపీకి అధికారాన్ని సొంతం చేసింది. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 11 శాతం ఓట్లను పెంచుకోగా.. బీజేపీ సైతం 3 శాతం ఓట్లను పెంచుకుంది. ఎన్నికల్లో విజేతలుగా నిలిచిన ప్రముఖుల్లో ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ.. ప్రతిపక్ష నేత భూపీందర్ సింగ్ హుడ్డా.. రెజ్లర్ వినేశ్ ఫొగాట్.. ప్రముఖ పారిశ్రామికవేత్త సావిత్రీ జిందాలు తదితరులు ఉన్నారు. ఆసక్తికరమైన మరో అంశం ఏమంటే.. మూడోసారి అధికారాన్ని సొంతం చేసుకున్న బీజేపీకి ఈ ఎన్నికల్లో భారీ ఎదురుదెబ్బలు తగిలాయి. కీలక వ్యాఖ్యలు మంత్రివర్గంలోని ఎనిమిది మంది మంత్రులు.. స్పీకర్ సైతం ఓడిన వారిలో ఉన్నారు. అయితే.. ఈ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అనుమానం వ్యక్తం చేస్తూ.. కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. తాజాగా వెలువడిన ఫలితాల్ని అంగీకరించలేదని స్పష్టం చేసింది. ఎగ్జిట్ పోల్స్ కు భిన్నంగా ఎన్నికల ఫలితం వచ్చింది. అయితే.. రాజకీయ వర్గాల అంచనా ప్రకారం.. ఈసారి తమ విజయం ఖాయమన్న అత్యుత్సాహం.. అతివిశ్వాసం కాంగ్రెస్ పోరాట పటిమను తగ్గించాయని.. అదే వారి కొంప ముంచటంతో పాటు.. అధికారానికి దూరమయ్యేలా చేసిందన్న మాట బలంగా వినిపిస్తోంది.

## ఒసామా బిన్ లాడెన్ కొడుకుపై ఫ్రాన్స్ కీలక నిర్ణయం!



ఇటీవల ఇంటర్నేషనల్ మీడియాలో ఆల్ ఖైదా చీఫ్ ఒసామా బిన్ లాడెన్ కుమారుడు హంజా బిన్ లాడెన్ సజీవంగా ఉన్నాడని, ఇప్పుడు ఆ ఉగ్రవాద సంస్థకు అతడే నాయకత్వం వహిస్తున్నాడని నివేదికలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో లాడెన్ మరో కొడుకు ఒమర్ బిన్ లాడెన్ వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇతడి విషయంలో ఫ్రాన్స్ కీలక నిర్ణయం తీసుకుంది. అవును... ఆల్ ఖైదా మాజీ అధినేత ఒసామా బిన్ లాడెన్ కుమారుడు ఒమర్ బిన్ లాడెన్ చిక్కుల్లో పడ్డాడు. ఇటీవల అతడు సోషల్ మీడియాలో చేస్తున్న పోస్టుల కారణంగా దేశం విడిచి వెళ్లాలని ఫ్రెంచ్ అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా స్పందించిన అంతర్గత మంత్రి... అతడు ఏ కారణం చేతనైనా దేశానికి తిరిగి రాకుండా నిషేధిస్తున్నామని తెలిపారు. %ూశ్రీంశీ =ఝుం% - టీడీపీ టచ్ లోకి వైసీపీ నేతలు ? కాగా... సౌదీ అరేబియాలో జన్మించిన ఒమర్ (43) సూడాన్, ఆఫ్ఘనిస్తాన్ లలో కొంతకాలం నివసించాడు. 19 సంవత్సరాల వయసులో తన తండ్రిని విడిచిపెట్టి చివరికి 2016 నుంచి ఉత్తర ఫ్రాన్స్ లోని నార్మాండీలో సెటిల్ అయ్యాడు. ఈ క్రమంలో ఓ బ్రిటీష్ పౌరురాలిని పెళ్లాడి.. పెయింటింగ్స్ వేసుకుంటూ సెటిల్ అయ్యాడని ఫ్రాన్స్ అంతర్గత మంత్రి బ్రూనో రిటైలే ఎక్స్ లో వెల్లడించారు. ఈ సమయంలో... జీహాదీ కుమారుడు 2023లో తన సోషల్ నెట్ వర్క్ లలో ఉగ్రవాదాన్ని సమర్థించేలా చేసిన వ్యాఖ్యలను పోస్ట్ చేశాడు అని తెలిపారు. ఫలితంగా ఫ్రెంచ్ భూభాగాన్ని ఉత్తర్వ్యులు జారీ చేసినట్లు వెల్లడించారు. దేశ భద్రత దృష్ట్యా తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని, అందులోని చట్టబద్ధతను న్యాయస్థానాలు ధృవీకరించాయని ఆయన తెలిపారు. ఇక, ఒమర్ బిన్ లాడెన్ బ్రిటీష్ పౌరురాలు జేన్ ఫెలిక్స్ బ్రౌన్ ను వివాహం చేసుకున్నారు. వివాహం తర్వాత ఆమె జైనా మహమ్మద్ గా పేరు మార్చుకున్నారు. ఆ సమయంలో ఒమర్.. యూకే లో నివసించడానికి ప్రయత్నించాడు కానీ.. అందుకు బ్రిటీష్ అధికారులు అంగీకరించలేదు!


## "వన్ టు సిక్స్"... కొడుకుకి వినూత్నంగా పేరు పెట్టిన తండ్రి!

ఈ సమాజంలో మనిషికి మనిషికి గోడ కట్టడంలో డబ్బు ప్రధాన పాత్ర పోషిస్తుందని చాలా మంది భావిస్తుంటారు కానీ.. అంతకంటే బలంగా పనిచేసేవి కులం, మతం అని చాలా మంది నమ్ముతుంటారు. భారతదేశానికి ఉన్న సమస్య జనాభానో, పేదరికమో, అవినీతో, నిరక్షరాస్యతో కాదు.. కులమూ, మతమూ అనేవారే ఎక్కువ! ఈ నేపథ్యంలో ఓ తండ్రి వినూత్నంగా ఆలోచించారు. అవును... ఇంటి పేరును బట్టి అవతలి వ్యక్తి ఏ సామాజిక వర్గానికి చెందిన వాడు అని ఓ అవగాహనకు వచ్చి మరీ మాట్లాడే విధానంలో మార్పులు చూపించే జనాలున్న సమాజం ఇది! పేరు చివర అక్షరాలను బట్టి.. ప్రేమ, స్నేహం చిగురించే రోజులుగా మారిన పరిస్థితి! అయితే.. మనుషులంతా ఒక్కటే అనే విషయాన్ని ఈ ప్రపంచానికి తన వంతుగా చెప్పాలని భావించారు ఓ తండ్రి. ఈ సందర్భంగా తన కొడుకు పేరుతో అది మొదలుపెట్టాడు. %ూశ్రీంశీ =ఝుం% - రేవంత్ ను కార్డు తో కలిసిన మల్లారెడ్డి... తెరపైకి హైడ్రా ప్రస్థావన? వివరాల్లోకి వెళ్తే... అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన సీహెచ్ రాఘవేంద్ర అనే వ్యక్తి తన కుమారుడికి వినూత్నంగా పేరు పెట్టారు. దాని వెనుక బలమైన కారణమే ఉంది. తాను చదువుకునే రోజుల్లో స్కూల్ లో కులమత బేదాలు చూపించేవారు కాదు కానీ.. బయట సమాజంలో ఆ తేడా, ఆ భావన స్పష్టంగా కనిపించేదని అన్నారు. ఈ నేపథ్యంలోనే తన కుమారుడికి డిఫరెంట్ గా పేరు పెట్టాలని భావించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తన కుమారుడికి "వన్ టు సిక్స్" అని నామకరణం చేశారు. ఇందులో "వన్" అంటే ఐ, "టూ" అంటే యామ్, "సిక్స్" అంటే ఇండియన్ అని అర్థం వచ్చేలా తన కుమారుడికి ఆ పేరు పెట్టినట్లు తెలిపారు.


**2 అంతస్థుల భవంతి అమ్మకం**

**హైదరాబాద్ మన్సూరాబాద్‌లో రెండు అంతస్థుల భవనం అమ్మకానికి కలదు. ప్రస్తుతం 30వేల రూపాయల అద్దె ప్రతినెలా వస్తుంది. వాస్తుప్రకారం నిర్మాణం. ఈస్ట్ ఫేస్. ఆసక్తి ఉన్న వారు దిగువ సెల్ నెంబర్‌లో సంప్రదించండి.9246213493**

## పోలీసుల అదుపులో 'గాలి' కారు!



**బళ్లారి(బెంగళూరు)–నవభూమి:** మూడు రోజుల క్రితం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య గంగావతి నుంచి బళ్ళారికి వచ్చే సమయంలో ఆయన కాన్వాయ్‌కు వ్యతిరేకదిశలో వాహనాన్ని నడిపినందుకు గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి కారును గంగావతి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యమంత్రి వెళుతున్న దారిలో జీరో ట్రాఫిక్ నిమయాలను ఉల్లంఘించి నేరుగా జనార్దన్ రెడ్డి కారు నడుపుతూ ఫుట్‌పాత్‌ను దాటి ముఖ్యమంత్రి ప్రయాణిస్తున్న రోడ్డుపైకి రావడంపై కేసు నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్‌లో ఎవరి పేర్లు నమోదు చేయలేదు. నియమాలు ఉల్లంఘించిన వాహనాలను మాత్రమే గంగావతి ట్రాఫిక్ పోలీసులు తీసుకొచ్చి పంచనామా చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషియల్ మీడియాలో హల్‌చల్ చేసింది. దీనిపై స్పందించిన గాలి జనార్దన్ రెడ్డి బళ్ళారిలో ఏర్పాటు చేసిన హోమంలో పాల్గొనడానికి త్వరగా వెళ్లాల్సి రావడంతో ఇలా చేయాల్సి వచ్చిందన్నారు. అయినా అప్పటికే అరగంటకు పైగా ట్రాఫిక్‌లో వేచిచూడాల్సి వచ్చిందని, ముఖ్యమంత్రి అయినంత మాత్రాన ఎవరూ ప్రజలను ఇబ్బంది పెట్టరాదని సమర్థించు కున్నారు. అత్యవసరంగా పూజా కార్యక్రమానికి వెళ్లాల్సిన కారణంగా రోడ్డు డివైడర్ దాటానేగాని మరే దురేద్దేశం లేదని, మాధ్యమాలు దీనిని తప్పుగా భావించినట్లు తెలిపారు.




## అవినీతి నిర్మూలన ఓ బూటకం

2014లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అవినీతి వ్యతిరేక ఎజెండా సహాయపడింది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రజలు ఆశగా ఎదురుచూశారు. స్విస్ బ్యాంకుల్లో మూలుగుతున్న అవినీతి మూటలను తెచ్చి తమకు పంపిణీ చేస్తారని భావించారు. కానీ వారి ఆశలు అడియాసలే అయ్యాయి.

ఇటీవలి వారాల్లో అవినీతి మళ్లీ వెలుగులోకి వచ్చింది. ఒకటి కంటే ఎక్కువ విధాలుగా, అవినీతి ఆరోపణలు బిలియన్లను దాటిన 2012–14 దశను గుర్తు చేస్తుంది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ కరప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్ (సీపీఐ) 2023 నివేదికలో భారత్ భారీగా పతనమైంది. 180 దేశాలున్న ఈ జాబితాలో 2022లో 85వ స్థానంలో ఉన్న భారత్.. 2023 నాటికి 93వ స్థానానికి పడిపోయింది. మొత్తం స్కోరు 100 స్కేలుపై 40 నుంచి 39కి పడిపోయింది. భారత్‌ను ఆసియా–పసిఫిక్‌లో అత్యంత అవినీతి దేశంగా ఆ నివేదిక పేర్కొంది. అవినీతి అనేది ప్రజల దైనందిన జీవితంలో ఒక వాస్తవం. ఉన్నత పదవుల్లో ఉన్నవారు చట్టానికి అతీతులని, అవినీతికి వ్యతిరేకంగా ప్రస్తుతం ఉన్న చట్టాలను వారు పట్టించుకోరన్నది వాస్తవం. ఎక్కువగా మధ్యతరగతి, కింది స్థాయి అధికారులే పట్టుబడతారు, అదీ కొన్ని సందర్భాల్లో మాత్రమే. పట్టుబడిన తర్వాత మళ్లీ అవినీతి మార్గాలను ఉపయోగించి చాలామంది తప్పించుకుంటారు. అజ్ఞాత దాతల నుంచి పెద్దమొత్తంలో డబ్బును రాజకీయ పార్టీలు సేకరించి ఎన్నికల్లో గెలిచేందుకు ఉపయోగించడంతో ఎన్నికలు అవినీతికి ఆలవాలంగా మారాయి. ఎన్నికల్లో గెలిచిన తర్వాత మళ్లీ అవినీతి మార్గాల ద్వారా డబ్బును సంపాదిస్తారు. ఇతర ప్రభుత్వాలను విచ్ఛిన్నం చేసి తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తారు. ఆ డబ్బు అంతా అవినీతి వ్యవస్థలోకి వెళ్తుంది. ప్రతిపక్షంలో ఉన్నవారిపైన, తమను విమర్శించేవారిపైన సెలెక్టివ్‌గా అవినీతి వ్యతిరేక చర్యలు తీసుకుంటున్నారు పాలకులు. తమవారి, తమతో చేతులు కలిపినవారి అవినీతి పాలకులకు కనపడదు. అవినీతి నిరోధక చర్యలకు విశ్వసనీయత లేకపోవడంతో ఎటువంటి ప్రభావాన్ని చూపలేకపోతు న్నాయి. న్యాయ వ్యవస్థలు బలహీనపడటం వల్ల ప్రభుత్వ అధికారుల్లో జవాబుదారీతనం తగ్గిపోయిందని ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ పేర్కొంది. న్యాయాన్ని నిరంకుశ, అప్రజాస్వామిక నాయకులు నిర్వీర్యం చేస్తున్నారని, లంచగొండితనం, అధికార దుర్వినియోగం అన్ని విభాగాల్లోనూ ఉందని వివరించింది. ఇది ప్రాథమిక హక్కులకు ముప్పుగా పరిణమించింది. పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రజల అణచివేత, పత్రికా స్వేచ్ఛ, ఇతర స్వేచ్ఛలపై జరుగుతున్న దాడులు బలహీనపరుస్తున్నాయి. అవినీతికి ఉత్తమ విరుగుడు పారదర్శకత, అది రాజకీయ పార్టీలతో సహా ప్రభుత్వం, పరిపాలన, సంస్థలలో ఎక్కడా కనిపించడం లేదు. ప్రజలకు వారి హక్కుగా అందాల్సిన ప్రాథమిక సేవలను పొందడానికి కూడా డబ్బు చెల్లిస్తారనే విషయం అందరికీ తెలిసిందే. ప్రభుత్వ సేవలను పొందడానికి ప్రతి 10 మందిలో ఏడుగురు లంచాలు ఇస్తున్నారని ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ తెలిపింది. దేశంలో చెల్లిస్తున్న లంచాల్లో 73 శాతం తక్కువ ఆర్థిక వర్గాల నుంచేనని నివేదిక పేర్కొంది. కానీ, పెద్దపెద్ద మోసాల కేసులు వెలుగులోకి వచ్చినప్పుడు మాత్రమే అవినీతిపై దృష్టి సారిస్తారు. పేదలను ఎక్కువగా ప్రభావితం చేసే రోజువారీ అవినీతిపై పెద్దగా చర్చ జరగదు. రాజకీయ నాయకులు తెలివిగా ధనిక–పేద అంతరాలను చూపి ఓటర్లను పోలరైజ్ చేస్తారు. పెద్దనోట్ల రద్దును అవినీతి నిర్మూలనకు అతిపెద్ద అడుగుగా ఎన్డీయే ప్రభుత్వం చెప్పుకున్నప్పటికీ అది పెద్దగా ప్రభావం చూపలేదు. కానీ, సంపన్నులపై ఎక్కువగా ప్రభావం చూపిందనే భావనను సృష్టించింది. ధనవంతులపై ప్రతీకారం తీర్చుకోవాలనే తపనతో పేదలు మొదట్లో దాన్ని భరించారు. ఇది రాజకీయ నాయకుల ఉద్దేశానికి బాగా ఉపయోగపడింది. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయంటే ఎప్పటిలాగే అవినీతి వ్యతిరేక ఎజెండాతో ప్రజల ముందుకు రాజకీయ పార్టీలు వస్తాయి.

# మీ గ్యారంటీ రైతులకు లేదా?




దేశ రాజధాని చుట్టూ యుద్ధ వాతావరణం నెలకొంది. ఎక్కడ చూస్తే అక్కడ బారికేడ్లు కనపడుతున్నాయి. వందలాది లారీల్లో ఇసుకను, మట్టిని తీసుకువచ్చి జేసీబీ ప్రొక్లెయినర్లతో రహదార్లపై పోస్తున్నారు. ఢిల్లీ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు రాజధానిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నారు. పోలీసులు బాష్పవాయువు, నీటి కానన్లను ప్రయోగించి వారిని చెదరగొడుతున్నారు. రాజధానికి ఇతర వాహనాల రాకపోకల్ని నిషేధించారు. పలు ప్రాంతాల్లో 144 సెక్షన్‌ను విధించారు. అనేక చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనాలు అంగుళం కదలాలంటే కష్టమయ్యే పరిస్థితి ఏర్పడింది. 2020–21లో ఢిల్లీ పొలిమేరల్లో కనపడ్డ దృశ్యాలే మళ్లీ పునరావృతమవుతు న్నాయి. సాగు చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు రైతులు తీవ్ర నిరసన తెలిపినప్పుడు వారి పోరాట పటిమను నీరు కార్చేందుకు ప్రభుత్వం తరఫున చాలా ప్రయత్నాలు చేశారు. రైతులను సంఘ వ్యతిరేక శక్తులు, ఉగ్రవాదులని కూడా నిందించారు. అభివర్ణించారు. తీవ్రమైన చలికి, వానకు, నిర్బంధానికి గురైన 700 మంది రైతులు ఆ నిరసన ప్రదర్శనల సందర్భంగా మరణించారు. 11 సార్లు రైతు ప్రతినిధులతో చర్చలు జరిపిన నాటి వ్యవసాయ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సాగు చట్టాలను వెనక్కి తీసుకునే ప్రసక్తి లేదని 2021 జూలై 28న ప్రకటన చేశారు. 2021 అక్టోబర్‌లో ఉత్తర ప్రదేశ్‌లోని లఖీంపూర్ ఖేరీలో నిరసన తెలుపుతున్న రైతులపై కేంద్రహోంశాఖ సహాయమంత్రి కుమారుడు వాహనం నడిపించడం, తర్వాత జరిగిన హింసాకాండలో 8 మందికి పైగా మరణించారు. చివరకు 2021 నవంబర్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజల ముందుకు వచ్చి సాగు చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు కనీసమద్దతు ధరను మరింత సమర్థంగా, పారదర్శకంగా అమలు చేసేందుకు కమిటీని వేస్తామని ప్రకటించారు. ఆ తర్వాత మాత్రమే రైతులు శాంతించారు. మళ్లీ ఇప్పుడు రైతులు ఎందుకు తీవ్ర నిరసన తెలిపేందుకు సమాయత్తమయ్యారు? మోదీ ప్రకటన చేసిన 9 నెలల తర్వాత 2022 జూలై 12న వ్యవసాయశాఖ మాజీ కార్యదర్శి సంజయ్ అగర్వాల్ అధ్యక్షతన ఒక కమిటీ నేర్పాటు చేశారు. ఈ కమిటీలో సాగు చట్టాలను వ్యతిరేకించిన ఆర్థికవేత్తలు కానీ, నిపుణులు కానీలేరు. ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రానికి చెందిన రైతు ప్రతినిధులను ఎవర్నీ అందులో నియమించలేదు. విచిత్రమేమంటే ఈ కమిటీ ఇంతవరకూ మధ్యంతర నివేదిక కూడా సమర్పించలేదు. ఇప్పుడు సార్వత్రిక ఎన్నికలు కూడా సమీపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు మళ్లీ తమ డిమాండ్లను ప్రజల ముందుకు తీసుకువచ్చేందుకు నిరసన ప్రదర్శనలు నిర్వహించాలనుకోవడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. మోదీ సర్కార్ మళ్లీ వారిని అణిచివేసేందుకు యథా ప్రకారం చర్యలు తీసుకోవడంలో కూడా ఆశ్చర్యం లేదు. నిజానికి 2014లో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చేందుకు ప్రధానంగా రైతులు కారణమయ్యారు. అనేక సభల్లో మోదీ కనీస మద్దతు ధర గురించి మాట్లాడారు. గోధుమ, వరి వంటి పంటలకు ఉత్పత్తి వ్యయం భరించడంతో 50శాతం లాభం కలిగించే విధంగా కొత్త ఫార్ములాను రూపొందిస్తామని ఆయన ప్రకటించారు. ఈ ఫార్ములా మోదీది కాదు. ఇటీవల మోదీ భారతరత్న ప్రకటించిన వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్‌ది. మోదీ అధికారంలోకి వచ్చాక ఈ ఫార్ములాను ఏనాడూ అమలుచేయలేదు. పైగా కనీసమద్దతు ధర అనే దానికే అర్థం లేకుండా చేసేందుకు, కార్పొరేట్లు వ్యవసాయ రంగంలో ప్రవేశించేందుకు వీలుగా సాగు చట్టాలను ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించారు! ఈ చట్టాలను ఉపసంహరించుకున్న తర్వాత మోదీ ప్రభుత్వం ప్రకటించిన కనీసమద్దతు ధరలు స్వామినాథన్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా లేవు. భూసంస్కరణలు, రైతుల ఆత్మహత్యలు అరికట్టడం, వ్యవసాయ భూమి అమ్మకాన్ని క్రమబద్ధీకరించడం, నీటిపారుదల రంగంలో పెట్టుబడులు పెట్టడం, వ్యవసాయ భూమిని కార్పొరేట్లకు వ్యవసాయేతర అవసరాలకోసం అమ్మకుండా నిషేధించడం, గ్రామీణ బీమా అభివృద్ధి నిధిని ఏర్పాటు చేసి పంట బీమా, గ్రామీణ మౌలిక సదుపాయాలు కల్పించడం, రైతులకు 4 శాతం సరళ వడ్డీతో రుణాలు అందించడం వంటి అనేక సిఫారసులను కూడా స్వామినాథన్ కమిషన్ చేసింది. వీటిలో ఎన్ని మోదీ ప్రభుత్వం అమలు చేసింది? అమలు చేస్తే కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, తమను అప్పుల వలయం నుంచి తప్పించాలని, రైతులకు, రైతు కూలీలకు పింఛను చెల్లించాలని, రైతులు ఇవాళ వీధుల్లోకి ఎందుకు వస్తారు? గత నిరసన ప్రదర్శనల సందర్భంగా రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోనే లేదు. ఆ ప్రదర్శనల్లో మరణించిన వందలాది రైతులకు నష్టపరిహారం కూడా చెల్లించలేదు. ఇది కాకుండా మోదీ ప్రభుత్వం నీరుకార్చిన భూసేకరణ చట్టం, 2013ను పునరుద్ధరించాలని కూడా రైతులు కోరుతున్నారు. విద్యుత్ చట్టానికి చేసిన సవరణలు రైతులను వ్యవసాయం నుంచి దూరం చేసే లక్ష్యంతో రూపొందించారని విమర్శిస్తున్నారు. నాడు రైతులతో చర్చలు జరిపిన నరేంద్రసింగ్ తోమర్‌ను కేంద్ర కేబినెట్ పదవి నుంచి తప్పించి మధ్యప్రదేశ్ అసెంబ్లీకి పోటీ చేయించారు. కేంద్రంలో కనీసం 8 కేబినెట్ పదవులు నిర్వహించిన తోమర్ ఇప్పుడు అసెంబ్లీలో స్పీకర్‌గా బాధ్యత నిర్వహిస్తున్నారు. ఆయన స్థానంలో వ్యవసాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అర్జున్ ముండా కనీస మద్దతు ధరపై చట్టాన్ని హడావిడిగా చేయలేమని తాజాగా ప్రకటించారు. మరి గత అయిదు సంవత్సరాలుగా ఏమి చేస్తున్నారు? అసలు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను పూర్తిగా అమలు చేయకుండా ఆయనకు భారతరత్న ప్రకటించడంలో అర్థం ఉన్నదా? ఇవాళ దేశంలో వ్యవసాయ రంగానికి న్యాయం చేయాలంటే పంటలకు కనీస మద్దతు ధరను హామీ ఇచ్చే చట్టాన్ని చేయాల్సిందేనని స్వామినాథన్ కమిషన్ సభ్యుడు, పద్మభూషణ్ పురస్కార గ్రహీత డా. ఆర్‌బి సింగ్ మంగళవారం ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఏ పంటకైనా ఉత్పత్తి వ్యయంలో కనీసం 50 శాతం అధికంగా కనీస మద్దతు ధరను నిర్ణయించాలని తాము సిఫారసు చేశామని, కానీ దీన్ని దేశమంతటా ఒకే విధంగా అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. కనీస మద్దతు ధర విషయంలో మాత్రమే కాదు వ్యవసాయమౌలిక సదుపాయాలను కూడా మోదీ ప్రభుత్వం కల్పించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. రూ. లక్షకోట్లతో వ్యవసాయ మౌలికసదుపాయాల నిధిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన మోదీ ప్రభుత్వం గత మూడేళ్లలో కేవలం రూ. 12వేల కోట్లే కేటాయించిందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఇవాళ దేశంలో ఏ ప్రసార సాధనాలను చూసినా మోదీ గ్యారంటీ పేరుతో ప్రకటనలు ఊదరగొడుతున్నాయి. మోదీ చెప్పింది చేస్తారని ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు సర్వయత్నాలు చేస్తున్నారు. అయోధ్యలో బాల రాముడికి ప్రాణ ప్రతిష్ఠ చేసి మోదీ తన వాగ్దానం నిలుపుకున్నారేమో కాని ఈ దేశ రైతులకు మాత్రం తాను ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఇవాళ లక్షలాది రైతులు వీధిన పడడాన్ని బట్టి అర్థమవుతోంది. 2016%--%17లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న దష్ట్యా 2022 కల్లా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామనే విధాన ప్రకటన చేశారు. అయితే దేశంలో 70 శాతం మంది రైతుల ఆదాయం సంవత్సరానికి రూ. 15 వేలు కూడా మించడం లేదని, కేవలం 10శాతం మాత్రమే రూ. 30 వేల కంటే ఎక్కువ ఆర్జిస్తున్నారని భారత వ్యవసాయ పరిశోధనా మండల అధ్యయనం ఒకటి తెలిపింది. దేశంలో రైతాంగ సంక్షోభం నానాటికీ తీవ్రమవుతోంది కానీ తగ్గడం లేదని గత పదేళ్లలో పెద్ద ఎత్తున జరిగిన రైతుల ఆత్మహత్యలను బట్టి తెలుస్తోందని రైతు సంఘాలు అంటున్నాయి. మరి మోదీ గ్యారంటీ ఎవరికి? ఈ పది సంవత్సరాల్లో భారీ ఎత్తున సంపదను పోగు చేసుకున్న బడా పారిశ్రామికవేత్తలకేనా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

# వైద్యంపై ప్రభుత్వాలు శ్రద్ధపెట్టాలి

మనదేశంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి జీడీపీలో 1.1 నుంచి 1.6 శాతం మాత్రమే ఆరోగ్యానికి ఖర్చు చేస్తున్నాయి. ఇది ప్రపంచంలోనే అత్యంత తక్కువ. ఇందులోనే తాగునీటికి, పారిశుధ్యానికి కేటాయింపులు జరుగుతున్నాయి. వైద్య, ఆరోగ్య రంగానికి జీడీపీలో 2.5శాతం నిధులు ప్రస్తుతం కేటాయించి, క్రమంగా దానిని 5.5 శాతానికి పెంచవలసిన అవసరం ఉంది. అంతేకాక తాగునీటికి, పారిశుధ్యానికి విడిగా నిధులు కేటాయించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆరోగ్య వసతులు క్రమేణా పెంచుతున్నప్పటికీ, ప్రభుత్వ లెక్కల ప్రకారమే ప్రజల ఆరోగ్య అవసరాల కోసం దేశంలో వెచ్చిస్తున్న వ్యయంలో 63శాతం ప్రజలు తమ సొంత నిధుల నుంచి ఖర్చు చేస్తున్నారు. దాంతో ప్రతి ఏటా 5.5 కోట్ల మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువకు చేరుతున్నారు. ప్రజల జేబుల నుంచి వైద్యానికి వ్యయం చేస్తున్న దానిలో ఎక్కువ శాతం మందులకే ఖర్చవుతోంది. మందులపై ప్రస్తుతం 5 నుంచి 18 శాతం ఉన్న జీఎస్టీని తొలగిస్తే ప్రజలకు కొంత భారం తగ్గుతుంది. ప్రజలందరికీ ప్రాథమిక, ద్వితీయ, తృతీయ స్థాయి వైద్యానికి తగిన కనీస వైద్య మౌలిక వసతులు, మానవ వనరులను ప్రభుత్వాలు కల్పించాలి. సరైన వైద్య సదుపాయాలతో పాటు రక్షిత త్రాగునీరు, పరిసరాల పరిశుభ్రతపై కూడా ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలి.

సాంక్రమిత వ్యాధులతో పాటు, సాంక్రమితేతర జబ్బులు అంటే మధుమేహం, రక్తపోటు వంటివి కూడా ఆధునిక జీవన విధానంలో అధికమవుతున్నాయి. ధూమపానం వంటి దురలవాట్లు, సరైన వ్యాయామం లేకపోవడం, ఆహార నియంత్రణ పాటించకపోవడం తద్వారా స్థూలకాయానికి దారి తీసి మధుమేహం, రక్తపోటు, కాలేయం, మూత్రపిండాల జబ్బులు మధ్య వయస్కులలో కూడా పెరుగుతున్నాయి. ప్రజలు కూడా తమ ఆరోగ్య రక్షణ కోసం వ్యక్తిగత జీవితాన్ని క్రమశిక్షణతో గడపాలి. దురలవాట్లకు దూరంగా ఉండటం ద్వారా ప్రజలు అనేక రకాల రుగ్మతల బారిన పడకుండా ఉండడానికి ఆస్కారం ఉంది. వైద్యంలో సరైన శిక్షణ, అర్హత లేనటువంటి నకిలీ వైద్యులు యాంటీబయాటిక్‌లను నిర్హేతుకంగా, అతిగా వినియోగించడం వలన ఆయా మందులకు వ్యాధి నిరోధక ప్రభావం తగ్గిపోతున్నది. యాంటీబయాటిక్స్ బాధ్యతాయుతంగా వినియోగించేలా చూడడం, అందుకోసం జాతీయస్థాయిలో ఈ%-%ప్రిస్క్రిప్షన్ విధానాన్ని రూపొందించి



అమలు చేయడం అవసరం. వైద్యులు, వైద్య సిబ్బంది, ఆసుపత్రులపై భౌతిక దాడులు ఇటీవల కాలంలో పెరిగిపోతున్నాయి. ఇవి అత్యవసర చికిత్స అందించడానికి వైద్యులు వెనకడుగు వేసే పరిస్థితులకు దారి తీస్తాయి. గత సంవత్సరం కేరళలో యువ వైద్యురాలు డాక్టర్ వందనాదాస్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక ఖైదీకి చికిత్స చే?స్తుండగా, ఆ ఖైదీ చేతిలో ఆమె హత్యకు గురి కావడం దేశవ్యాప్తంగా వైద్యులను ఆందోళనకు గురిచేసింది. వైద్యులు నిర్భయంగా, ప్రశాంత వాతావరణంలో ప్రజలకు అత్యవసర వైద్యం అందించడానికి ప్రస్తుతం 23 రాష్ట్రాలలో ఉన్న రాష్ట్రస్థాయి వైద్యుల రక్షణ చట్టాలను కఠినతరం చేస్తూ మార్పులు తీసుకురావాలి. డాక్టర్ వందనాదాస్ సంఘటన తర్వాత కేరళ ప్రభుత్వం ఆ రాష్ట్ర చట్టాన్ని కఠినతరం చేస్తూ సవరించింది. కేంద్ర స్థాయిలో కూడా ప్రత్యేకంగా వైద్యులు, వైద్య సిబ్బంది, ఆసుపత్రుల రక్షణ చట్టాన్ని తీసుకురావడం అత్యవసరం. అలాగే వైద్యుల నిర్లక్ష్యం ఫిర్యాదులపై కేసులు నమోదు చేసేటప్పుడు సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా పోలీస్ శాఖకు నిర్దిష్ట నిబంధనావళి కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో రూపొందించి అన్ని పోలీస్ స్టేషన్లకు జారీ చేయాలి. లేదంటే అవగాహన లేమితో పోలీసులు వైద్యులపై కొన్నిచోట్ల హత్యారోపణ, హత్యాయత్నం సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం చూస్తున్నాం. కొన్ని సంవత్సరాల క్రితం రాజస్థాన్‌లో ప్రసవ సమయంలో ఒక మహిళ అధిక రక్తస్రావంతో మరణిస్తే వైద్యురాలిపై హత్యాయత్నం కేసు నమోదు చేసిన సంఘటనలో, సీనియర్ వైద్యురాలు తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న విషయం ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. ఈ విధమైన వేధింపులు వైద్యులు ఎదుర్కోవాల్సి వస్తే అత్యవసర చికిత్సలు అందించడానికి వారు తటపటాయించే అవకాశం ఉంది. ఆధునిక వైద్యాన్ని అందిస్తున్న 4లక్షల మంది వైద్యులు సభ్యులుగా కలిగి, దేశంలో 1764 శాఖలు ఉన్న భారతీయ వైద్య సంఘం దేశ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది. ఐఎంఏ ప్రపంచంలోనే అతిపెద్ద వృత్తి నిపుణుల సంస్థ. దేశ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వాలు విధివిధానాలు రూపొందించే సమయంలో ఐఎంఏను భాగస్వామిని చేయాలి.

గత సంవత్సరం డిసెంబర్‌లో తిరువనంతపురంలో జరిగిన 95వ ఐఎంఏ జాతీయ మహాసభల సందర్భంగా వివిధ రంగాలకు చెందిన వైద్య నిపుణులు, సామాజిక కార్యకర్తలు, విభిన్న రంగాలకు చెందిన మేధావులు వరస సమావేశాలు నిర్వహించి రానున్న 50 సంవత్సరాల కాలానికి దేశ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం హెల్త్ మేనిఫెస్టో రూపొందించారు. ఇందులో అన్ని కోణాల నుంచి వైద్య ఆరోగ్య రంగాలలో తీసుకోవాల్సిన చర్యల్ని కూలంకషంగా వివరించారు. ఈ హెల్త్ మేనిఫెస్టోను సాధారణ ఎన్నికలు జరుగుతున్న ఈ సమయంలో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా అందజేయనున్నది. ఆయా రాజకీయ పక్షాలు ఐఎంఏ హెల్త్ మేనిఫెస్టోని అధ్యయనం చేసి, ఇందులోని అంశాలను తమ పార్టీ మ్యానిఫెస్టోలలో పొందుపరచడానికి గల అవకాశాలను పరిశీలించాలి. పేదవానికీ ధనికునికి ఒకే రకమైన వైద్యం అందుబాటులోకి వచ్చిన నాడు సార్వజనీన వైద్యం సాధించినట్లు అవుతుంది. ఆ దిశలో ప్రభుత్వాలు పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే ప్రజలకు ఆరోగ్య హక్కు అందించినట్లు అవుతుంది.

# మనలోని దివ్య శక్తిని గుర్తిద్దాం

భక్తి



మానవులు అందరికీ సంబంధించిన ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. ఆకాశం నుంచి ఒక పెద్ద బండరాయి కింద పడుతోంది. దానికి సరిగ్గా కింద మీరు నిలబడి ఉన్నారు. ప్రస్తుతానికి అది మీరు పైకి చూసినా కనిపించనంత ఎత్తులో ఉంది. కానీ అది కిందికి దూసుకువస్తోంది. అది దగ్గరకు వచ్చినప్పుడు అదేమిటో మీకు తెలుస్తుంది. అప్పుడు అటూ ఇటూ పరుగెత్తి, తప్పించుకోవాలని ప్రయత్నిస్తారు. కానీ అది సాధ్యం కాదు. మీరు పుట్టినప్పుడే అది కింద పడడం మొదలయింది. దాని మీద మీ పేరు రాసి ఉంది. ఎవరి రాయి వాళ్ళమీదే పడుతుంది. దాన్ని తప్పించుకున్నవారు ఎవరూ లేరు. అదే విధి. అదే మృత్యువు.

ఈ లోకంలో ఎంతోమంది దుఃఖంతో, బాధలతో సతమతం అవుతున్నారు. మాయ కోసం పాకులాడుతున్నారు. వాస్తవానికి అందరూ పరుగులు తీస్తున్నది మనసు వెనుకే... అదే మనిషిని మాయ దిశగా పరుగులు పెట్టేలా ప్రేరేపిస్తుంది. అది ఎటువైపు పరుగెత్తిస్తుందో తెలుసుకోవడం చాలా కష్టం. మీ పిల్లాడు సరిగ్గా చదువుకోకపోతే మీకు చాలా బాధ కలుగుతుంది. ఆఫీసులో మీ పని సరిగ్గా పని చెయ్యడం లేదని ఎవరైనా చెబితే బాధపడతారు. కష్టాలను తప్పించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తారు. కానీ మన మీద పడబోయే రాయి గురించి ఆలోచించరు. ఒక విషయం మాత్రం గుర్తించుకోండి. ఇక్కడ ఉన్న ఈ సమయంలోనే మీరు సుఖాన్నైనా, దుఃఖాన్నయినా అనుభవించగలరు. మీ పరిస్థితుల్లో ఏ విధమైన మార్పూ రాకపోయినా... మీరు సంతోషంగా ఉండడం సాధ్యమే. అయితే దానికోసం కళ్ళు తెరిచి, వాస్తవాన్ని గమనించాలి.

మనకు ఏదైనా కీడు జరిగినప్పుడు మన కర్మ అనుకుంటాం. కానీ కారణం కర్మకాదు, మన మనసును మనం అనుసరించడం. ఇది వాస్తవం. మనం నిందించాల్సింది కర్మను కాదు. కానీ ఈ వాస్తవాన్ని మనం గమనించం. కష్టాలు, బాధలు అధికమయినప్పుడు మనం తల్లడిల్లిపోతాం. అప్పుడయినా... ఆ పరబ్రహ్మ మన హృదయంలో కొలువై ఉన్నాడని గుర్తుకు తెచ్చుకోవాలి. ఆ సంగతి మరచిపోతే మన జీవితం అంధకారం అవుతుంది. త్రిమూర్తులు సైతం ధ్యానించే దివ్యశక్తి మన హృదయంలో ఉందని గుర్తించినప్పుడు... దుఃఖ బాధల నుంచి బయటపడగలం.

జీవితంలో ఏం చేసినా, ఎంత సాధించిన 'రాయి' (మృత్యువు) ఎప్పుడో ఒకప్పుడు మీద పడుతుందనే విషయాన్ని మరచిపోకండి. ఈలోగానే మీలో ఉన్న దివ్యశక్తి అనుభూతిని పొందండి. ఎందుకంటే అది శాంతికి నిలయం, మోక్షానికి మార్గం. రాయి మీ మీద పడేలోపు ఆ అనుభూతిని పొందితే... మీ జీవితం పూర్తిగా సఫలమైనట్టే.

## కంటి ఆరోగ్యాన్ని కపాడే ఎరుపు రంగు ఆహారాల గురించి తెలుసా..!



చూడడానికి అందంగా ఆకర్షణగా కనిపించే దానిమ్మ, టమాటా వంటి వాటిలో ఎన్ని పోషకాలు దాగున్నాయో..తెలుసా. రెడ్ కలర్ ఫుడ్స్ అందంగా కనిపించడమే కాకుండా ఆరోగ్యంగా కూడా ఉంటాయి. గుండె ఆరోగ్యానికి ఎరుపు రంగు ఆహారాలు మేలు చేస్తాయి...ఆరోగ్యకరమైన ఎరుపు రంగు ఆహారాలలో కూరగాయలు, పండ్లను గురించి అవి ఇచ్చే ఆరోగ్యం గురించి తెలుసుకుందాం.

**ఎరుపు రంగు ఆహారాలు ఏమిటి?**

ఎరుపు రంగు ఆహారాలు పండ్లు, కూరగాయలు ప్రధానంగా లైకోపీన్, ఆంథోసైనిన్‌లు, బీటాలైన్‌ల వంటి సమ్మేళనాల ఉనికి కారణంగా ఎరుపు వర్ణద్రవ్యాన్ని కలిగి ఉంటాయి. ఎర్రటి ఫుడ్స్‌లోని సమ్మేళనాలు శక్తివంతమైన రంగును కలిగి ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

**1. గుండె ఆరోగ్యం**

రెడ్ ఫుడ్స్, ముఖ్యంగా టొమాటోలు, లైకోపీన్‌ను కలిగి ఉంటాయి, ఇది గుండె రక్షిత లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. లైకోపీన్ రక్తపోటును తగ్గిస్తుంది. హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బయోసైన్స్ రీసెర్చ్‌లో ప్రచురించబడిన 2021 అధ్యయనంలో పుచ్చకాయలో లభించే పొటాషియం, గుండె జబ్బులను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుందని తేల్చింది. మంచి జీర్ణ ఆరోగ్యానికి వేసవిలో తీసుకోవాల్సిన డ్రింక్స్ ఇవే..

2. క్యాన్సర్ నివారణ: రెడ్ ఫుడ్స్‌లోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఇవి రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్‌తో సహా కొన్ని క్యాన్సర్‌ల ప్రమాదాన్ని సమర్థవంతంగా తగ్గిస్తాయి.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 హైదరాబాద్ గురువారం 10 । అక్టోబర్ । 2024


# పైగాల ప్రాభవం

**వేల ఎకరాల ఎస్టేట్లు... కళ్లు చెదిరే కోట్ల విలువైన ఆభరణాలు... అందమైన ప్యాలెసులు... పైగా నిజాంకు అత్యంత సన్నిహితులైన వ్యక్తులు. అయినా హైదరాబాద్‌కు చెందిన రాజ కుటుంబీకులు ప్రతి చోటా తమ హోదాను, అహంకారాన్ని ప్రదర్శించేవారుకాదు. పైగా కళలకు రాజధానిగా హైదరాబాద్‌కు పేరు రావటానికి వీరు చేసిన కృషి ఎంతో ఉంది. అలాంటి ఒక రాజ కుటుంబీకుడు జహీర్ యార్ జంగ్! సాలార్ జంగ్ అంకుల్ తర్వాత నాకు అత్యంత ఇష్టుడు. నిజాంకు అత్యంత సన్నిహితుడైన మొయిన్ ఉద్‌దౌలా కుమారుడు. ప్రస్తుతం జహీరాబాద్ ఆయన పేరిట ఏర్పడిందే.**





నిజాం పెయిర్ (కాళ్లు) దగ్గర కూర్చునే సేవలకు 'పైగా'లు అనే పేరు వచ్చింది. అలాంటి పైగాలలో ప్రముఖుడు అమీరే పైగా. వీరి తర్వాత బాగా పేరు పొందిన వ్యక్తి జహీర్. నా చిన్నతనంలో నిజాం సంస్థానంలో పైగాలకు ప్రత్యేక స్థానముండేది. వీరి జాగిర్‌లలో వందల కొద్దీ గ్రామాలు ఉండేవి. జహీర్ అంకుల్ జాగిర్‌లో నాకు గుర్తున్నంత వరకు 320కు పైగా గ్రామాలు భాగంగా ఉండేవి. ప్రస్తుత జహీరాబాద్ ప్రాంతంలో మా నాన్న రాజా ధన్‌రాజ్‌గిర్‌కు నాలుగు వేల చెట్లతో ఒక గంథపు తోట కూడా ఉండేది. ఆ తోటలో ఫార్మ్‌హౌస్ ఉండేవి. షోలాపూర్ వెళ్లే దారిలో మేము అప్పుడప్పుడు ఆగుతూ ఉండేవాళ్లం. జహీర్ అంకుల్‌కు నలుగురు పిల్లలు. ముగ్గురు అబ్బాయిలు. ఒక అమ్మాయి. మా తమ్ముడు మహేంద్రగిర్‌ని ఆమె ప్రేమించి పెళ్లి చేసుకుంది. దాంతో మా మధ్య చుట్టరికం కూడా ఉంది.

జహీర్ అంకుల్ అనగానే నాకు ముందు గుర్తుకొచ్చేది క్రికెట్. వాళ్ల నాన్నగారు నవాబ్ మొయిన్ ఉద్‌దౌలాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. దేశంలో రకరకాల క్రికెట్ జట్లు వచ్చి ఆడటానికి వీలుగా సరూర్ నగర్‌లో తన ప్యాలెస్ వద్దే ఒక స్టేడియం కట్టించారు. ఆటగాళ్లను స్టేడియంకు తీసుకువెళ్లటానికి నాన్న ప్రత్యేకంగా ఒక బస్సు కొన్నారు. ఆ బస్సు పేరు సుల్తానా. ఇక మొయిన్ ఉద్‌దౌలా ప్యాలెస్ నుంచే ఆయన క్రికెట్ చూసేవారు. ఆయన అలా మ్యాచ్ చూస్తూనే మరణించారు. ఆ సమయంలో 'బెక్రమ్ ఉదౌలా ట్రోఫీ' అత్యంత ప్రతిష్టాత్మకమైనది. ఈ ట్రోఫీ గెలిచిన వారికి బంగారంతో చేసిన కప్... రన్నర్‌పకు వెండితో చేసిన కప్‌లు ఇచ్చేవారు. మూడు సంవత్సరాలు వరుసగా గెలిస్తే రోలింగ్ కప్ ఇచ్చేవారు. దీని కోసం విజయనగరం లెవెన్, నవాబ్ మెయిన్ ఉద్ దౌలా 11, ఆలీగఢ్ యూనివర్సిటీ, హైదరాబాద్ స్టేట్, లాహెూర్ స్టేట్, ముంబయి, ధన్‌రాజ్ లెవెన్‌లు (ఇది మా టీమే) పోటీ పడేవి. నాన్నకు క్రికెట్ అంటే పిచ్చి. అందువల్ల ఎప్పుడూ మా టీమ్ గెలవాలని ప్రయత్నించేవారు. మా టీమ్‌లో ముస్తాక్, సి.కె.నాయుడు, పాటియాలా యువరాజు తదితరులు ఆడేవారు. దీంతో మా టీమ్‌కు మంచి క్రేజ్ ఉండేది. సి.కె.నాయుడు మా ఇంటికి వచ్చినప్పుడు... ఆయన బాల్ వేస్తుంటే నేను షటిల్ బ్యాట్‌తో క్రికెట్ ఆడేదాన్ని. టోర్నీ విషయంలో కూడా రకరకాల వివాదాలు చెలరేగుతూ ఉండేవి. విజయనగరం లెవెన్ జట్టు వరుసగా మూడుసార్లు గెలిచింది. లెక్క ప్రకారమైతే కప్పును ఇచ్చేసి రోలింగ్ షీల్డ్‌ను తీసుకోవాలి. కానీ విజయనగరం మహారాజు విజ్జి... కప్పును ఇవ్వటానికి ఇష్టపడలేదు. దాంతో నవాబ్ మొయిన్ ఉద్‌దౌలా కొత్త కప్పును చేయించాల్సి వచ్చింది. నాన్న టీమ్‌కు కూడా రోలింగ్ షీల్డ్ వచ్చింది. ఈ టోర్నీలో ప్రతిభ ప్రదర్శించిన వారికి మొయిన్ ఉద్‌దౌలా బంగారు నాణేలు బహుమతిగా ఇచ్చేవారు.

జహీర్ అంకుల్ కుమారుడు కుతుబ్, ప్రిన్స్ ముఖ?రంఝా, మహేంద్రగిర్ ప్రాణ స్నేహితులు. ముఖ?రం ఝా, మహేంద్రగిర్ ఎప్పుడూ కుతుబ్‌తోనే ఉండేవారు. వీళ్లందరికీ కార్ల పిచ్చి ఉండేది. ఆ రోజుల్లో ఖార్దార్ అనే పెద్ద ప్రొడ్యూసర్ ఉండేవారు. ఆయన ఇల్లు మెరైన్ డ్రైవ్‌లో ఉండేది. ఖార్దార్‌కు ఇద్దరు అందమైన అమ్మాయిలు ఉండేవారు. వారి కంట్లో పడటం కోసం ఈ ముగ్గురూ వాళ్లింటి ముందు కాపలా కాస్తూ ఉండేవారు. కుతుబ్ ముంబయి వచ్చినప్పుడు మా ప్యాలెసలోనే ఉండేవాడు. తను, మహేంద్రగిర్ గట్టిగట్టిగా మాట్లాడుకుంటూ ఉండేవారు. ఎంత పెద్దగా మాట్లాడేవారంటే... ఆ మాటలు దూరంగా ఉన్న నా రూమ్‌కు కూడా వినిపించేవి. నేను వెళ్లి గట్టిగా మాట్లాడవద్దని చెబుతూ ఉండేదాన్ని. కుతుబ్ మొదట్లో పెళ్లికి ఇష్టపడేవాడు కాదు. ఎన్ని సంబంధాలు వచ్చినా తిరగగొట్టేసేవాడు. దాంతో ఒక రోజు జహీర్ అంకుల్... కుతుబ్‌ను, మహేంద్రగిర్‌ను పిలిచి... "మీరు పెళ్లి చేసుకుంటే మంచి కారు బహుమతిగా ఇస్తా" అన్నాడు. కుతుబ్ మనసు మారింది. పెళ్లి సమయానికి జహీర్ అంకుల్... కుతుబ్‌కు ఒక మంచి కారు బహుమతిగా ఇచ్చాడు. జహీర్ యార్‌జంగ్ ఏకైక కుమార్తె కరీమ్ పాషాను రాజా మహేంద్రగిర్ వివాహం చేసుకున్నాడు.

ఆ రోజుల్లో రాజ కుటుంబీలను ఎంతో ఆదరంతో చూసేవారు. పాటియాలా యువరాజు క్రికెట్ టోర్నమెంట్ ఆడటానికి వచ్చినప్పుడు మా ఇంటికి వస్తూ ఉండేవారు. ఒకసారి ఆయన నిజాంను కలిశారు. ఆయన స్టైల్ నిజాంకు చాలా నచ్చింది. దాంతో పాటియాలా మహారాజును కూడా హైదరాబాద్‌కు ఆహ్వానిస్తూ ఒక ఉత్తరం రాశారు. సాధారణంగా యువరాజు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు రాజ్‌భవన్‌లో నివసించేవారు. ఒకసారి రాజ్‌భవన్‌లో డిన్నర్ ఇచ్చారు. ఆ డిన్నర్‌లో యువరాజుకు ఒక వైపు జహీర్ అంకుల్, మరో వైపు నేను కూర్చున్నాం. ఆయన పాటియాలాకు వెళ్లిన తర్వాత నాకు ఒక ఉత్తరం రాశారు. అది ఇప్పటికీ నా దగ్గర పదిలంగా ఉంది.

## ఆడపిల్ల పుడితే లక్ష్మీదేవి మన ఇంటిని ఆధార్ అడ్రస్‌గా మార్చుకున్నట్టే..!



ఆడపిల్ల పుడితే శ్రీలక్ష్మి మన ఇంటిని ఆధార్ అడ్రస్‌గా మార్చుకున్నట్టే. ఆడపిల్ల నవ్వితే నట్టింట చందమామ తిష్టవేసినట్టే. ఆడపిల్ల లేని ఇల్లు బంగళా అయినా బోసిపోవాల్సిందే. ఆడపిల్లను కన్న తల్లిదండ్రులు అదృష్టవంతులు. మనల్ని కన్నతల్లి, మనం కన్న చిట్టితల్లి. ఇద్దరు అమ్మలు ఉన్నట్టే.

అక్టోబర్ 11.. పౌర హక్కుల కార్యకర్త ఎలనార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజు. ఇదే రోజును అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ప్రకటించింది ఐక్యరాజ్య సమితి. బాలికల విద్య, పోషణ, హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ.. తదితర అంశాల పట్ల ఈ రూపంలో అయినా ప్రజలకు అవగాహన కల్పించాలనేది ఆ సంస్థ ఆలోచన. 'ఇది మా సమయం.. మా హక్కులు.. మా భవిష్యత్తు' ఈ ఏడాది బాలికా దినోత్సవ నినాదం. బాలబాలికలు.. ఇద్దరూ సమానమే. కించిత్ కూడా వివక్ష వద్దు. బాలురతో పోలిస్తే.. బాలిక ఎందులోనూ తక్కువ కాదు. అన్ని రంగాల్లోనూ అబ్బాయిలతో సమానంగా పోటీపడుతున్నది. ర్యాంకులు సాధిస్తున్నది. సీట్లు తెచ్చుకుంటున్నది. ఐఏఎస్, ఐపీఎస్ తదితర సర్వీసుల్లోనూ సింహభాగం తనకే. అయినా, సమాజంలో ఆడపిల్లల పట్ల అనాదరణ తగ్గడం లేదు. పుట్టబోయేది ఆడ శిశువు అని తెలియగానే గర్భస్రావానికి సిద్ధ పడుతున్న కుటుంబాలూ ఉన్నాయి. ఇంతకు మించిన అమానవీయత లేదు.

**చట్టమూ ఉంది..**

భ్రూణ హత్యలను దృష్టిలో ఉంచుకొని భారత ప్రభుత్వం 'గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నియంత్రణ, దురుపయోగ నివారణ చట్టం–1994' తీసుకొచ్చింది. దానికి కొన్ని సవరణలూ చేసింది. పుట్టబోయే బిడ్డ ఆడా, మగా అనేది నిర్ధారించడమే కాదు, అడగడమూ నేరమే. గర్భిణి వయసు ముప్పై అయిదు దాటినప్పుడు.. రెండుసార్లు లేదా అంతకు మించి కానీ గర్భస్రావం జరిగినప్పుడు.. హానికరమైన మందులు, అణు ధార్మికశక్తి, అంటు వ్యాధులు, రసాయనాల ప్రభావానికి గురైనప్పుడు.. ఆమె కుటుంబంలో మానసిక వికలాంగులు, జన్యుసంబంధమైన వ్యాధులతో బాధపడుతున్నవారు ఉన్నప్పుడు.. మాత్రమే లింగ నిర్ధారణ పరీక్షలకు అనుమతిస్తారు. నేరాన్ని ప్రోత్సహించడమూ నేరంతో సమానమే. అనాలోచిత గర్భస్రావాలు తల్లి ప్రాణానికి కూడా ముప్పే. ఇప్పటి వరకూ జరిగిన అన్యాయం చాలు. ఇక నుంచి అయినా.. ఆడపిల్లను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదువనిద్దాం, బతకనిద్దాం.

**దియా లోకా.. సాహితీ రాధ..**

ఈ ఇద్దరు హైదరాబాదీ బాలికలు ఓ తీవ్ర సమస్యకు పరిష్కారం కనుగొన్నారు. 'ఇ–సైకిల్' పేరుతో ఎన్జీవోను స్థాపించి.. ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్‌కు పూనుకొన్నారు. ఆ సోషల్ ఆంత్రప్రెన్యూర్‌షిప్‌కు గుర్తింపుగా అమెరికాకు చెందిన 'టీచ్ ద ఫ్యూచర్' సంస్థ 'నెక్ట్స్ జనరేషన్ ఫోర్‌సైట్ ప్రాక్టీషనర్స్, యంగ్ వాయిసెస్' పురస్కారాన్ని అందించింది. అంతర్జాతీయంగా నాలుగు వందల యాభై బృందాలతో పోటీపడి అంతిమ విజేతలుగా నిలిచారు ఇద్దరూ. దియా లోకా చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో, సాహితి ఫ్యూచర్ కిడ్స్ స్కూల్‌లో చదువు తున్నారు. 'పుట్టిన కుటుంబంలో కానీ, చదువుతున్న విద్యాసంస్థల్లో కానీ.. బాలికలు అనే కారణంతో ఎవరూ మా పట్ల వివక్ష చూపలేదు. మా ఆలోచనల్ని ఎంతో ప్రోత్సహిస్తున్నారు కూడా' అంటారు ఇద్దరూ. ఆ బాలికల లక్ష్యం ఒకటే.. భవిష్యత్ తరాలకోసం ఈ భూగోళాన్ని జాగ్రత్తగా కాపాడుకోవడం.

## తీయని కానుకలిస్తాం!






**చా**క్లెట్లు అతిగా తినే పిల్లలని మందలిస్తుంటాం కానీ.. డార్క్‌చాక్లెట్‌లో బోలెడు పోషకాలు ఉంటాయి అనే ఆడెపు విజయలక్ష్మి పిల్లలకూ, పెద్దలకు వాటినే అందమైన కానుకలుగా అందిస్తున్నారు. డార్క్‌చాక్లెట్ తయారీనే ఉపాధిగా మార్చుకుని కార్పొరేట్ సంస్థలకు వాటిని చక్కటి బహుమతులుగా రూపొందించి ఇస్తున్నారు.

మా సొంతూరు కరీంనగర్. బీఏ బీఎడ్ అయ్యాక చేస్తే ప్రభుత్వ ఉద్యోగమే చేయాలి అనుకోలేదు. ఖాళీగా ఉండకుండా ఏదో ఒకటి చేస్తే చాలనుకున్నాను. మావారు ఔషధ రంగంలో ఉండేవారు. దాంతో డార్క్‌చాక్లెట్‌కి క్యాన్సర్‌తో పాటూ ఇతర అనారోగ్య సమస్యలపై పోరాడే సుగుణాలున్నాయని తెలుసుకున్నా. చాక్లెట్ తయారీ నేర్చుకున్న తర్వాత మార్కెట్‌లో ఉన్న చాక్లెట్ల నాణ్యత గురించి తెలుసుకున్నాను. వాటిల్లో చాలా మటుకు కోకో శాతం 70శాతం కన్నా తక్కువ ఉన్నవే. అవంత మంచివి కావు. దాంతో జాతీయ పోషకాహార నిబంధనల ప్రకారం 82 శాతం కోకో ఉండేలా ఫాండెంట్, క్రిఒల్లో పేర్లతో డార్క్, మిల్క్, వైట్ తరహా చాక్లెట్ల తయారీ చేపట్టా. మధుమేహులకు కూడా ఈ పోషకాలని అందించడం కోసం చక్కెర రహితంగా చేయడం మొదలుపెట్టా. మొదట్లో వీటిని పెళ్లిళ్లూ, పుట్టినరోజులూ వంటి ప్రత్యేక సందర్భాలకే అందించేవాళ్లం. వీటి నాణ్యత బాగుండటంతో బ్యాంకులూ, కార్పొరేట్ సంస్థలకూ అందించడం మొదలుపెట్టా. మెడ్‌మేనార్ ఆర్గానిక్స్, లివాన్ హెల్త్‌కేర్, కీసాన్ ఫార్మాస్యుటికల్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, లక్ష్మీవిలాస్, గాయత్రీ బ్యాంకు వంటివి మా వినియోగదారుల జాబితాలో కొన్ని!







## ఇదీ వ్యాయామమే..

**అద్దం ముందు నిలబడిన ప్రతిసారీ పశ్చాత్తాపం దహిస్తుంది. ఎంతకీ బరువు తగ్గడం లేదనే బాధ వేధిస్తుంది. ఇలాంటప్పుడు, ఏదో ఓ వ్యాయామాన్ని దినచర్యలో భాగం చేసుకోవడం మంచిదే. కసరత్తు కుదరనప్పుడు ఈ ప్రయత్నాలూ చేయవచ్చు..**



**ఉ**దయాన్నే వ్యాయామం లేదా వాకింగ్‌కు అవకాశం లేకపోతే.. కనీసం ఓ పదినిమిషాలు యోగాసనాలు వేయవచ్చు. ఒంటికి చెమట పట్టేలా గార్డెనింగ్ లాంటి పనులు చేసినా మంచిదే.

బ్రేక్‌ఫాస్ట్ ఆ రోజుకు సరిపడా ఇంధనాన్ని ఇస్తుంది. కాబట్టి అల్పాహారాన్ని తప్పించి లేదా తగ్గించి బరువు తగ్గాలనుకోవడం అపోహే. పైగా అది మరింత ఆకలికి, మరింత తిండిపోతుతనానికి దారితీస్తుంది.

రోజూ ఓ రెండు గంటలైనా ఫోన్‌లో మాట్లాడుతూ గడిపేస్తాం. అదేదో అటూ ఇటూ నడుస్తూ ముచ్చట్లు పెడితే వాకింగ్ అయినట్టే కదా!

చూయింగ్ గమ్ నమలడం ముఖ కండరాలకు మంచి వ్యాయామం. ఇలాంటి అలవాటు ఉన్నవారు చిరుతిళ్ల జోలికి వెళ్లరని ఓ అధ్యయన సారాంశం.

రాత్రివేళ త్వరగా తినేసి, తొందరగా నిద్రకు ఉపక్రమించడం అధిక బరువును దించుకోడానికి ఉత్తమ మార్గమని చెబుతున్నారు నిపుణులు.

వాటర్ బాటిల్ పక్కన పెట్టుకోకుండా.. అప్పుడప్పుడూ కిచెన్ వరకూ వెళ్లి నీళ్లు తాగడం కూడా చిన్నపాటి వ్యాయామమే. దీనివల్ల శరీరానికి సరిపడా తేమ అందుతుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in


## వామ్మో.. కత్తితో ఆస్పత్రికి వచ్చిన యువకుడు..



**చెన్నై-నవభూమి:** శివగంగ జిల్లా కారైక్కుడిలో ఆస్తి తగాదా కారణంగా తమ్ముడి చేతుల్లో కత్తిపోట్లకు గురైన అన్న గాయాలతోనే కత్తిపట్టుకుని ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లాడు. రక్తం కారుతూ పట్టా కత్తితో వస్తున్న అతడిని చూసి నర్సులు, వైద్య సిబ్బంది పరుగులు తీశారు. ఆస్పత్రి సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆ వ్యక్తిని విచారణ జరిపారు. పోలీసుల సమాచారం మేరకు కారైక్కుడి సమీపం ముత్తుపట్టినం ప్రాంతంలో శివపాండ్యన్, బృహదీశ్వరన్( వారిద్దరూ తరచూ ఆస్తి కోసం గొడవపడుతుండేవాడు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి శివపాండ్యన్ ఇంటికి వెళ్లి ఆస్తి విషయమై బృహదీశ్వరన్ తగాదాపెట్టుకున్నారు. దీంతో ఆగ్రహించిన బృహదీశ్వరన్ కత్తితో శివపాండ్యన్‌పై దాడి చేశాడు. దీంతో శివపాండ్యన్ తలకు, మెడకు, చేతికి గాయాలయ్యాయి. ఈ దాడి చేసిన బృహదీశ్వరన్ కత్తిని అక్కడే పడేసి పారిపోయాడు. ఆ తర్వాత శివపాండ్యన్ వళ్లంతా రక్తం కారుతుండగా కత్తిని పట్టుకుని ఆసుపత్రికి వెళ్ళాడు.

# బిజినెస్





## ఒక్కసారి ఛార్జ్ చేస్తే 530 కి.మీ. వెళ్లొచ్చు.. బీవైడీ నుంచి సరికొత్త ఈవీ కారు




**న్యూఢిల్లీ-నవభూమి:** చైనాకు చెందిన ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ బీవైడీ..దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈమ్యాక్స్ 7 రూ.26.9 లక్షల నుంచి రూ.29.9 లక్షల మధ్యలో లభించనున్నది. వీటిలో ఆరుగురు కూర్చోవడానికి వీలుండే మాడల్ ధర రూ.26.90 లక్షలు, ఏడు సీట్ల మాడల్ ధర రూ.27.50 లక్షలు, సూపరియర్ మాడల్ రూ.29.30 లక్షల నుంచి రూ.29.90 లక్షల మధ్యలో లభించనున్నది.దీంట్లో 55.4 కిలోవాట్ల బ్యాటరీ ప్రీమియం మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 420 కిలోమీటర్లు ప్రయాణించనుండగా, అలాగే 71.8 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మాడల్ 530 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 10.1 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు గంటకు 180 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఆటోమేటిక్ ట్రైమెట్ కంట్రోల్, వైర్‌లెస్ చార్జర్, ఎయిర్ ప్యూరిఫైర్, మూడు ఎయిర్‌బ్యాగ్‌లు వంటి ఫీచర్స్ ఉన్నాయి. ఈ సందర్భంగా బీవైడీఇండియా హెడ్ రాజీవ్ చౌహాన్ మాట్లాడుతూ.. దేశీయంగా ప్రవేశపెట్టిన నూతన ఈవీ పాలసీలో ప్రయోజనాలు పొందడానికి దరఖాస్తు చేసుకునే అవకాశాలు లేవని స్పష్టం చేశారు.

## దిగొస్తోన్న బంగారం.. ధర ఎంతంటే



**న్యూఢిల్లీ-నవభూమి:**తెలుగు రాష్ట్రాల్లో దసరా పండగ శోభ వచ్చేసింది. ఇంటిల్లిపాదిలి కొత్త బట్టలు కొనుక్కోవడంలో బిజీగా ఉన్నారు. లేడీస్ కలెక్షన్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బంగారం, వెండి నగలంటే పడి చస్తారు. పండగ వేళ బంగారం ధర దిగి వస్తోంది. దాంతో గోల్డ్ కొనుగోలు చేసేందుకు మహిళలు షాపులకు క్యూ కడుతున్నారు.

హైదరాబాద్‌లో ఇలా..హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర స్వల్పంగా తగ్గింది. రూ.10 తగ్గి రూ.70,990 వద్ద ఉంది. 24 గ్రాముల మేలిమి బంగారం ధర రూ. 77,440 వద్ద ఉంది. విజయవాడ, విశాఖపట్టణంలో కూడా ఇదే విధంగా ధరలు ఉన్నాయి.

ఢిల్లీలో ఇలా..దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.71,350గా ఉంది. మేలిమి బంగారం ధర రూ. 77,100గా ఉంది. వెండి ధర మాత్రం పెరిగింది. గత 10 రోజుల నుంచి పెరుగుతూ వస్తోంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.97 వేలు ఉంది. హైదరాబాద్‌లో రూ.లక్ష 3 వేలు ఉంది. బంగారం, వెండి ధరలు అప్పటికప్పుడు మారుతుంటాయి. అదేవిధంగా బంగారం, వెండికి సంబంధించి జీఎస్టీ, స్థానిక పన్నులను బట్టి మారుతూ ఉంటాయి.

## మారుతి సుజుకీ గ్రాండ్ విటారా

**న్యూఢిల్లీ-నవభూమి:**మారుతి సుజుకీ ఇండియా (ఎంఎసఐ) మార్కెట్లోకి గ్రాండ్ విటారా డొమినియన్ లిమిటెడ్ ఎడిషన్‌ను తీసుకువచ్చింది.




ఆల్ఫా, జెటా, డెల్టా వేరియంట్లలో పెట్రోల్, సీఎన్‌జీతో ఇది అందుబాటులో ఉండనుంది. పండగల సీజన్‌ను పురస్కరించుకుని ఈ ప్రత్యేక ఎడిషన్‌ను తీసుకువచ్చినట్లు ఎంఎసఐ తెలిపింది. ఈ లిమిటెడ్ ఎడిషన్ వేరియంట్లలో వరుసగా రూ.52,699, రూ.49,999, రూ.48,599 వరకు విలువ గల యాక్సెసరీస్ కిట్స్‌ను కాంప్లిమెంటరీగా అందించనున్నట్లు మారుతి సుజుకీ వెల్లడించింది.

# హైడ్రా ఎఫెక్ట్.. హైదరాబాద్‌లో భారీగా పడిపోయిన రియల్ ఎస్టేట్



**న్యూఢిల్లీ-నవభూమి:**రాష్ట్ర రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగమనంలోకి జారుకున్నది. హైదరాబాద్‌లో వరుసగా పడిపోతున్న ఇండ్ల అమ్మకాలు దీన్నే సూచిస్తున్నాయి మరి. ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలోనూ గృహ విక్రయాలు నీరసంగానే సాగాయి. ప్రముఖ రియల్ ఎస్టేట్ బ్రోకరేజీ వేదిక ప్రాప్‌టైగర్.కామ్ మంగళవారం దేశీయ రెసిడెన్షియల్ మార్కెట్‌పై 'రియల్ ఇన్‌సైట్' పేరిట విడుదల చేసిన నివేదిక ప్రకారం.. గత నెల సెప్టెంబర్‌తో ముగిసిన 3 నెలల్లో హౌజింగ్ సేల్స్ ఏకంగా 19 శాతం దిగజారాయి. దేశంలోని 7 ప్రధాన నగరాల్లో ఇదే అత్యధికం కావడం గమనార్హం. నిరుడు జూలై-సెప్టెంబర్‌లో 14,191 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. ఈ ఏడాది ఇదే సమయంలో 11,564 యూనిట్లకే పరిమితమయ్యాయి.

**బయ్యర్లలో తగ్గిన ఆసక్తి**

గత ఏడాదిదాకా హైదరాబాద్‌లో పరుగులు పెట్టిన స్థిరాస్తి మార్కెట్.. ఇప్పుడు పడకేసింది. ప్రస్తుతం కొనుగోలుదారుల్లో ఇండ్లను కొనాలన్న ఆసక్తే కనిపించట్లేదని వ్యాపారులు చెప్తున్నారు. మార్కెట్‌లో నెలకొన్న ఇబ్బందికర పరిస్థితులు ఒక కారణమైతే.. రుణ లభ్యత కఠినం కావడం మరో కారణమని వారు అంటున్నారు. కాగా, పరిస్థితులు ఇలాగే సాగితే కేవలం నిర్మాణ రంగమేగాక, దాని అనుబంధ రంగాలూ సంక్షోభంలోకి జారుకుంటాయని ఇండస్ట్రీ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**హైడ్రా ఎఫెక్ట్**

రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగంలో హైడ్రా ప్రకంపనల్ని సృష్టిస్తున్నది. హైదరాబాద్‌లో తెచ్చిన హైడ్రా.. ఇతర నగరాల్లోని లావాదేవీలపైనా గట్టి ప్రభావాన్నే చూపుతున్నది. ఇక రాజధానిలోనైతే హైడ్రా దెబ్బకు బయ్యర్లు.. ముఖ్యంగా ఎగువ మధ్యతరగతి వర్గాలు ఇండ్లు, ఫ్లాట్లు, ప్లాట్లు కొనాలనే ఆలోచననే వాయిదా వేసుకుంటున్నారు. దీంతో కొత్త నిర్మాణాలన్నీ ఆగిపోయాయి. ఇప్పటికే పూర్తయిన ఇండ్లనూ కొనేవారు లేకపోవడంతో పెట్టిన పెట్టుబడుల్ని రాబట్టుకొనేందుకు తక్కువ ధరలకు ఇస్తామన్నా ఆదరణే కరువైపోయింది. ఫలితంగా రియల్టర్లు ఆందోళన, ఆవేదన చెందుతున్నారు.

దేశవ్యాప్తంగా..హైదరాబాద్‌సహా మొత్తం దేశంలోని 8 ప్రధాన నగరాల్లో ప్రాప్‌టైగర్.కామ్ తాజా సర్వే జరిగింది. ఇందులో ఢిల్లీ-ఎన్‌సీఆర్ మినహా మిగతా 7 నగరాల్లోనూ హౌజింగ్ సేల్స్ పతనమైనట్టు స్పష్టమైంది. అయితే టాప్-7 నగరాల్లో హైదరాబాద్‌లోనే అత్యధికంగా ఇండ్ల అమ్మకాలు తగ్గినట్టు తేలింది. కాగా, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో 29 శాతం విక్రయాలు పెరిగాయి. గతంతో పోల్చితే 7,800 యూనిట్ల నుంచి 10,098 యూనిట్లకు ఎగిశాయి. కోల్‌కతాలో గరిష్ఠంగా 22 శాతం క్షీణించాయి. 3,607 యూనిట్ల నుంచి 2,796 యూనిట్లకు పడిపోయాయి. ఇక బెంగళూరులో 11 శాతం, అహ్మదాబాద్‌లో 9 శాతం, చెన్నైలో 8 శాతం, పుణెలో 3 శాతం, ముంబైలో 1 శాతం చొప్పున సేల్స్ దిగజారాయి.

# రూ.7.51 లక్షల కోట్ల లాభం



దేశీయ స్టాక్ మార్కెట్‌లో ఆరు రోజుల వరుస నష్టాలకు అడ్డుకట్ట పడింది. వేల్యూ బైయింగ్‌తో ప్రామాణిక సూచీలు మంగళవారం మెరుగైన లాభాలు నమోదు చేశాయి. సెన్సెక్స్ ఒక దశలో 713.28 పాయింట్ల వరకు ఎగబాకినప్పటికీ, చివరికి 584.81 పాయింట్ల వృద్ధితో...

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్‌లో ఆరు రోజుల వరుస నష్టాలకు అడ్డుకట్ట పడింది. వేల్యూ బైయింగ్‌తో ప్రామాణిక సూచీలు మంగళవారం మెరుగైన లాభాలు నమోదు చేశాయి. సెన్సెక్స్ ఒక దశలో 713.28 పాయింట్ల వరకు ఎగబాకినప్పటికీ, చివరికి 584.81 పాయింట్ల వృద్ధితో 81,634.81 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 217.40 పాయింట్లు పెరిగి 25,013.15 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 18 లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్ 4.76 శాతం రాణించి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. ఎం అండ్ ఎం 3.42 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.01, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.95 శాతం బలపడ్డాయి. టాటా స్టీల్, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్ మాత్రం రెండు శాతానికి పైగా క్షీణించాయి. కాగా, బీఎస్‌ఈలోని మిడ్‌క్యాప్ సూచీ 1.86 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.44 శాతం పుంజుకున్నాయి. రంగాలవారీ సూచీల్లో మెటల్ మినహా అన్నీ పెరిగాయి. సర్వీసెస్ 3.25 శాతం ఎగబాకగా.. క్యాపిటల్ గూడ్స్, ఇండస్ట్రియల్స్, పవర్, టెలికాం రెండు శాతానికి పైగా పుంజుకున్నాయి. కొనుగోళ్ల జోరుతో ఈక్విటీ మదుపరుల సంపదగా పరిగణించే బీఎస్‌ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.7.51 లక్షల కోట్ల పెరుగు దలతో రూ.459.50 లక్షల కోట్లకు (5.47 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది.

ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 3 పైసలు పెరిగి 83.97 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడటంతో పాటు ఈక్విటీ మార్కెట్లో లాభాలు రూపాయి బలోపేతానికి దోహదపడ్డాయి.

ఇంటర్నేషనల్ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు ధర ఒక దశలో 1.84 శాతం తగ్గి 79.44 డాలర్ల వద్ద ట్రేడైంది.

ఢిల్లీ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.400 తగ్గి రూ.78,300కు దిగివచ్చింది. కిలో వెండి ఏ మార్పు లేకుండా రూ.94,000 ధర పలికింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ ఒక దశలో 2,655.80 డాలర్లు, సిల్వర్ 31.43 డాలర్ల వద్ద ట్రేడైంది.

హ్యుండయ్ ఐపీఓ ధరల శ్రేణి రూ.1,865-1,960 !?

దక్షిణ కొరియా వాహన దిగ్గజం హ్యుండయ్‌కి భారత అనుబంధ విభాగమైన హ్యుండయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ రూ.25,000 కోట్ల మెగా ఐపీఓ ధరల శ్రేణిని రూ.1,865-1,960 శ్రేణిలో నిర్ణయించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పబ్లిక్ ఇష్యూ 14 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ నెల 22న కంపెనీ షేర్లను స్టాక్ ఎక్స్చేంజీల్లో నమోదు చేయనుందని రాయిటర్స్ కథనం పేర్కొంది.

ఎన్ఎస్‌డీఎల్ ఐపీఓకు సెబీ ఆమోదం

ప్రముఖ డిపాజిటరీ సేవల సంస్థ నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్) తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ప్రతిపాదనకు క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ ఆమోదం తెలిపింది. ఎన్ఎస్‌డీఎల్‌తో పాటు తెలంగాణకు చెందిన స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ, జింకా లాజిస్టిక్స్ ఐపీఓలకూ పచ్చజెండా ఊపింది. సెబీకి సమర్పించిన డీఆర్‌హెచ్‌పీ ప్రకారం.. ఐపీఓలో భాగంగా ఎన్ఎస్‌డీఎల్ తన వాటాదారులైన ఎస్‌బీఐ, ఎన్ఎసఈ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ వాటాకు చెందిన 5.72 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిన విక్రయించనుంది.

**పడిలేచిన ఓలా షేరు**

ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేరు మంగళవారం భారీగా ఊగిసలాడింది. వినియోగదారుల హక్కుల పరిరక్షణ ప్రాధికార సంస్థ సీసీపీఏ షోకాజ్ నోటీసు జారీ చేసిన నేపథ్యంలో కంపెనీ షేరు ఉదయం ట్రేడింగ్‌లో 6.17 శాతం వరకు క్షీణించి రూ.85.21 వద్దకు జారుకుంది. మళ్లీ కాసేపటికే తేరుకుని క్రమంగా పుంజుకుంది. చివరికి 5.15 శాతం లాభంతో రూ.95.50 వద్దకు చేరుకుంది.

# ఆ మహిళలు మాత్రమే అర్హులు.. వివరాలివే..



మీకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ కావాలా.. కనెక్షన్‌తో పాటు సిలిండర్, స్టౌవ్ కూడా ఫ్రీగా కావాలా.. మరి ఎందుకు ఆలస్యం వెంటనే ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద దరఖాస్తు చేసుకోండి.

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం అంటే ఏంటీ.. ఈ పథకం ద్వారా దరఖాస్తు చేస్తే మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ వస్తోందా అంటే ఔనని కేంద్ర ప్రభుత్వం అంటోంది. ఎలా దరఖాస్తు చేసుకోవాలో చెబుతోంది. సింపుల్‌గా ఆన్ లైన్‌లో అప్లై చేసుకొని, గ్యాస్ కనెక్షన్ పొందాలని కోరింది. 2016లో ఉజ్వల యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. గ్యాస్ కనెక్షన్‌తోపాటు ఉచితంగా సిలిండర్ అందజేస్తారు. స్టవ్ కూడా ఫ్రీగా ఇస్తున్నారు.

ఇలా అప్లై చేయండి..

గూగుల్ క్రోమ్ ఓపెన్ చేసి %షషష.జూఎబఎ.స్త్రశీజ.అఅ%కి వెళ్లాలి. హోం పేజీకి వెళ్లి డౌన్ లోడ్ సెలక్ట్ చేసుకోవాల్సి ఉంటుంది. పలు భాషల్లో ఫామ్స్ ఉంటాయి. మీ వీలును బట్టి ఇంగ్లీష్ లేదంటే తెలుగు భాషను ఎంచుకోండి. ఆ ఫామ్ డౌన్ లోడ్ చేసుకొని ప్రింట్ తీసుకోవాలి. గ్యాస్ కనెక్షన్ పొందేందుకు కావాల్సిన సమాచారం ఆ ఫామ్‌లో నింపాలి.

ఇలా ఫామ్ తీసుకొండి..

ఆన్ లైన్‌లో డౌన్ లోడ్ చేయడం వీలు కాదంటే.. సమీపంలో గ్యాస్ కనెక్షన్ సెంటర్ నుంచి ఫామ్ తీసుకునే వెసులుబాటు ఉంది. ఫామ్ నింపి, అడిగిన పత్రాలు జతచేయాలి. తర్వాత గ్యాస్ కనెన్షన్ కేంద్రంలో ఫామ్ ఇవ్వాలి. గ్యాస్ కనెక్షన్‌కు సంబంధించి డాక్యుమెంట్ వెరికేషన్ చేస్తారు. నిబంధనల మేరకు ఉంటే ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇస్తారు.

ఇవి కంపల్సరీ

దరఖాస్తు చేసేందుకు క్యాస్ట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డ్, మొబైల్ నంబర్, ఇన్ కం సర్టిఫికేట్, నివాస ధృవీకరణ పత్రం, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను ఫామ్‌కు జతచేయాల్సి ఉంటుంది.

ఉజ్వల పథకం కింద దరఖాస్తు చేసే మహిళ వయస్సు 18 ఏళ్ల కన్నా ఎక్కువగా ఉండాలి.

సదరు మహిళ పేరు ఇప్పటికే ఎల్పీజీ కనెక్షన్ ఉండొద్దు

సదరు మహిళ బీపీఎల్ కుటుంబానికి చెందినవారై ఉండాలి.



## గ్రీన్‌కో ఎనర్జీకి జీఐసీ గుడ్‌బై!



న్యూఢిల్లీ: హైదరాబాద్‌కు చెందిన పునరుత్పాదక ఇంధన సంస్థ గ్రీన్‌కో ఎనర్జీ హోల్డింగ్స్‌లో తనకున్న 50 శాతం వాటాను విక్రయించాలని సింగపూర్ ప్రభుత్వ వెల్త్ ఫండ్ జీఐసీ పీటీఈ భావిస్తున్నట్లు సమాచారం. ఈ వాటా విలువ 500 కోట్ల డాలర్ల (రూ.42,000 కోట్లు) స్థాయిలో ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోం ది. అంటే, ఈ లెక్కన మార్కెట్లో గ్రీన్‌కో 1,000 కోట్ల డాలర్ల (రూ.84,000 కోట్లు) విలువ చేయనుంది.. గ్రీన్‌కో ఎనర్జీలో తన వాటాను పూర్తిగా లేదా పాక్షికంగా విక్రయించే విషయంపై జీఐసీ ఇప్పటికే ఫైనాన్షియల్ అడ్వైజర్లతో సంప్రదింపులు జరుపు తున్నట్లు తెలిసింది. గ్రీన్‌కో ఎనర్జీ ప్రస్తుతం దేశంలోని 15 రాష్ట్రాల్లో 7.5 గిగావాట్ల పవన విద్యుత్, సోలార్, హైడ్రో పవర్ ప్రాజెక్టులను కలిగి ఉంది. సంస్థలో జీఐసీతో పాటు అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (ఏడీఐఏ), జపాన్‌కు చెందిన ఓరిక్స్ గ్రూప్ కూడా పెట్టుబడులు కలిగి ఉన్నాయి.

## హైదరాబాద్‌లో వికీమీడియా టెక్నాలజీ సదస్సు

హైదరాబాద్: ఇండిక్‌మీడియా వికీ డెవలపర్స్ యూజర్ గ్రూప్, వికీమీడియా ఫౌండేషన్ మద్దతుతో ట్రిపుల్ ఐటీ, హైదరాబాద్ నిర్వహించిన 'వికీమీడియా టెక్నాలజీ సదస్సు 2024' ముగిసింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సుకి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 130 మంది డెవలపర్లు, రీసెర్చర్లు, కమ్యూనిటీ లీడర్లు, వివిధ కాలేజీలకు చెందిన వికీక్లబ్ విద్యార్థులు హాజరయ్యారు. ఓపెన్‌సోర్స్ టెక్నాలజీలో ఇటీవలి నవకల్పనలు, వికీమీడియా ప్రాజెక్టుల గురించి ఈ సదస్సులో చర్చించారు. మూడు రోజుల సదస్సులో ఒక రోజు ట్రిపుల్ ఐటీ, హైదరాబాద్ క్యాంప్‌సలో 'హ్యాకథాన్' జరిగింది. ఇండిక్ లాంగ్వేజీ కమ్యూనిటీలకు అందుబాటులో ఉన్న వివిధ టెక్నాలజీల గురించి మిగతా రెండు రోజుల సదస్సులో చర్చించినట్టు ట్రిపుల్ ఐటీ, హైదరాబాద్ అసోసియేట్ ప్రొఫెసర్ రాధికా మామిడి తెలిపారు. ఇండిక్ లాంగ్వేజి వికీమీడియా తయారీలో కృత్రిమ మేధ (ఏఐ) ప్రభావం పైనా ఈ మూడు రోజుల సదస్సులో చర్చ జరిగింది.

## అమ్మకానికి హైడెల్‌బర్గ్ సిమెంట్!

న్యూఢిల్లీ: సిమెంట్ రంగంలో స్థిరీకరణ (కన్సాలిడేషన్) కొనసాగుతోంది. బహుళ జాతి సిమెంట్ కంపెనీలు క్రమంగా భారత మార్కెట్ నుంచి తప్పుకుంటున్నాయి. అదానీ గ్రూప్ సిమెంట్ కంపెనీ అంబుజా సిమెంట్, కుమార మంగళం బిర్లా గ్రూప్ సంస్థ అల్ట్రాటెక్ క్రమంగా ఈ బహుళ జాతి కంపెనీల వాటా కొనుగోలు చేస్తూ మార్కెట్‌పై పట్టు పెంచుకుంటున్నాయి. తాజాగా జర్మనీకి చెందిన హైడెల్‌బర్గ్ మెటీరియల్స్ కూడా భారత సిమెంట్ రంగం నుంచి తప్పుకునేందుకు నిర్ణయించింది. లిస్టెడ్ కంపెనీ హైడెల్‌బర్గ్ ఇండియా ఈక్విటీలో తనకు ఉన్న 69.39 శాతం వాటా విక్రయించేందుకు ఈ కంపెనీ అదానీ గ్రూప్ కంపెనీ అంబుజా సిమెంట్‌తో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. రెండు కంపెనీల మధ్య జరుగుతున్న చర్చలు ఫలిస్తే ఈ డీల్ విలువ 120 కోట్ల డాలర్ల (సుమారు రూ.10,000 కోట్లు) వరకు ఉంటుందని భావిస్తున్నారు. కాగా గత ఏడాది అల్ట్రాటెక్ సిమెంట్, జేఎసడబ్ల్యూ సిమెంట్ కూడా హైడెల్‌బర్గ్ సిమెంట్ కొనుగోలుకు ప్రయత్నాలు చేశాయి.ఇదీ ప్రస్థానం: హైడెల్‌బర్గ్ 2006లో మైసూర్ సిమెంట్, కొచ్చిన్ సిమెంట్ కంపెనీల కొనుగోలు ద్వారా భారత సిమెంట్ మార్కెట్లోకి ప్రవేశించింది. అలాగే ఇండోరమా సిమెంట్‌తో జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం హైడెల్‌బర్గ్ మెటీరియల్స్.. హైడెల్‌బర్గ్ సిమెంట్ ఇండియా అనే లిస్టెడ్ కంపెనీ, జువారీ సిమెంట్ అనే అన్‌లిస్టెడ్ కంపెనీల పేర్లతో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇందులో జువారీ సిమెంట్‌కు ఆంధ్రప్రదేశ్‌లోని ఎర్రగుంట్ల, తెలంగాణలోని సీతాపురం వద్ద సిమెంట్ ప్లాంట్లు ఉన్నాయి. ఇందులో హైడెల్‌బర్గ్ సిమెంట్ ఇండియా మార్కెట్ క్యాప్ రూ.4,957 కోట్ల వరకు ఉంది. రెండు కంపెనీల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 140 లక్షల టన్నుల వరకు ఉంటుంది. అయితే ఈ చర్చలపై హైడెల్‌బర్గ్, అదానీ గ్రూప్ అధికారికంగా నోరు మెదపడం లేదు. హైడెల్‌బర్గ్ ఇండియాకు కర్ణాటకతో పాటు ఉత్తరాది మార్కెట్లలో ప్లాంట్లు ఉన్నాయి. మైసెమ్, జువారీ బ్రాండ్‌తో సిమెంట్‌ను విక్రయిస్తోంది.



## హర్యానాలో అనూహ్య ఫలితాలపై విశ్లేషణ చేస్తున్నాం : రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ-నవభూమి:** హర్యానా, జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. జమ్ము కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ %-% కాంగ్రెస్ కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇక హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. ఇక్కడ హస్తం పార్టీ ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో హర్యానా ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తాజాగా స్పందించారు. హర్యానాలో అనూహ్య ఫలితాలపై విశ్లేషణ చేస్తున్నట్లు చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియపై తమకు అందిన ఫిర్యాదుల గురించి ఎన్నికల కమిషన్‌కు తెలియజేస్తామన్నారు. 'హర్యానాలో అనూహ్య ఫలితాలపై మేం విశ్లేషణ చేస్తున్నాం. చాలా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటి గురించి ఎన్నికల సంఘానికి తెలియజేస్తాం. హర్యానాలో పార్టీ గెలుపుకోసం తీవ్రంగా శ్రమించిన కార్యకర్తలు, నేతలు.. ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రజల హక్కులు, సామాజిక, ఆర్థిక న్యాయం కోసం కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుంది' అని రాహుల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన విషయం తెలిసిందే. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ బీజేపీ వరుసగా మూడోసారి విజయం సాధించింది. మంగళవారం వెలువడిన ఫలితాల్లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు గానూ 48 చోట్ల కమలం పార్టీ విజయం సాధించింది. కాంగ్రెస్ కేవలం 37 సీట్లకే పరిమితమైంది. ఈ ఫలితాలపై కాంగ్రెస్ నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# హర్యానాలో మెజార్టీపై అదంతా అబద్ధం.. ఇదే నిజం



హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సర్వే సంస్థల అంచనాలను తారుమారు చేశాయి. అంతేకాదు ఎవరూ ఊహించని తీర్పును హర్యానా ఓటర్లు ఇవ్వడంతో ప్రస్తుతం చర్చంతా హర్యానా ఫలితాలపైనే జరుగుతోంది. 50కిపైగా స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని సర్వే సంస్థలు అంచనా వేసినా.. 37 సీట్లకే పరిమితమైంది. బీజేపీ 30 సీట్లు సాధించడం కష్టమని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేయగా అధికారానికి అవసరమైన మెజార్టీ మార్క్ 46ను దాటి 48 స్థానాలను బీజేపీ గెలుచుకుంది. ఇక ఆప్ ఖాతా తెరవలేదు. ఇండిపెండెంట్లు 3 స్థానాల్లో, ఐఎన్ఎల్‌డి రెండు స్థానాల్లో విజయం సాధించింది. ఫలితాల తర్వాత గెలిచిన అభ్యర్థుల్లో ఎక్కువమంది 500, వెయ్యి ఓట్ల మెజార్టీలోపు గెలిచారని, ఇండిపెండెంట్లు, ఇతర పార్టీల అభ్యర్థుల ఓట్ల చీలికతోనే ఫలితాలు తారుమారయ్యాయనే ప్రచారం జరుగుతోంది. మెజార్టీ తక్కువ ఉన్న కారణంగానే సర్వే సంస్థల అంచనాలు తలకిందులయ్యాయనే చర్చ బలంగా వినిపిస్తోంది. కానీ ఎన్నికల సంఘం తుది ఫలితాలను ప్రకటించిన తర్వాత ఇదంతా అవాస్తవమని తేలిపోయింది. ఎన్నికల ఫలితాల తర్వాత కొన్ని పార్టీలతో పాటు మరికొంతమంది హర్యానాలో గెలిచిన అభ్యర్థుల మెజార్టీ చాలా స్వల్పంగా ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కానీ ఇదంతా అవాస్తవమని తుది ఫలితాలను చూస్తే అర్థమవుతోంది. హర్యానాలో గెలిచిన అభ్యర్థుల మెజార్టీ ఎలా ఉంది. వెయ్యిలోపు మెజార్టీతో గెలిచిన అభ్యర్థులు ఎంతమందో తెలుసుకుందాం.

హర్యానాలో 90 నియోజకవర్గాలు ఉండగా వెయ్యిలోపు మెజార్టీతో గెలిచిన అభ్యర్థులు ముగ్గురు మాత్రమే. వీరిలో కాంగ్రెస్ నుంచి ఒకరు, బీజేపీ నుంచి ఒకరు, ఐఎన్ఎల్‌డి నుంచి మరొకరున్నారు. అదే వెయ్యి నుంచి రెండు వేల మధ్య మెజార్టీతో గెలిచిన అభ్యర్థులు ఐదుగురు మాత్రమే. అంటే వెయ్యికంటే ఎక్కువ మెజార్టీతో గెలిచిన అభ్యర్థులు 87 మంది. కేవలం ముగ్గురు మాత్రమే వెయ్యిలోపు ఆధిక్యంతో గెలుపొందారు. ఉచన కలన్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి దేవేందర్ చతర్ భుజ్ అత్రి 32 ఓట్ల ఆధిక్యంతో కాంగ్రెస్ అభ్యర్థి బ్రిజేంద్ర సింగ్‌పై గెలుపొందారు. బీజేపీ నుంచి గెలుపొందిన 48 మందిలో రెండువేల కంటే తక్కువ ఆధిక్యంతో గెలిచిన అభ్యర్థులు ఇద్దరు కాగా.. వెయ్యి కంటే తక్కువ ఆధిక్యంతో ఒకరు మాత్రమే గెలిచారు. బీజేపీ నుంచి 46 మంది అభ్యర్థులు వెయ్యి కంటే ఎక్కువ మెజార్టీని సాధించారు. లోహారు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌బిర్ ఫర్త్రియా బీజేపీ అభ్యర్థి జయప్రకాశ్ దలాల్‌పై 792 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మరో నలుగురు కాంగ్రెస్ అభ్యర్థులు వెయ్యి నుంచి రెండు వేల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. మిగతా 32 మంది రెండు వేల కంటే ఎక్కువ ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఐఎన్ఎల్‌డి నుంచి గెలిచిన ఇద్దరు అభ్యర్థుల్లో దబ్వాలి నుంచి గెలుపొందిన ఆదిత్య దేవిలాల్ 610 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థిపై విజయం సాధించారు. దీంతో ఓటర్లు తమ నియోజకవర్గాల్లో ఎవరిని గెలిపించాలో ముందే డిసైడ్ అయినట్లు ఎన్నికల ఫలితాలను చూస్తే స్పష్టమవుతోంది. ఒక్కో నియోజకవర్గంలో ఓటర్లు ఒక్కో విధంగా ఆలోచించి ఓటు వేసినట్లు తెలుస్తోంది. పార్టీలకంటే అభ్యర్థుల ఆధారంగానే ఓటరు తన ఓటు వేసినట్లు హర్యానా ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. పార్టీ వేవ్ ప్రకారం ఎన్నికలు జరిగిఉంటే ఒక పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొందే అవకాశం ఉండేది. అభ్యర్థుల ఆధారంగా ఓటర్లు తీర్పు ఇవ్వడంతోనే ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో ఫలితం వచ్చినట్లు తెలుస్తోంది.

**ఓట్ల కుస్తీలో ఫొగట్ పట్టే 'పట్టు'**

**మెజార్టీలపై అసత్య ప్రచారం..**

ఎన్నికల్లో ఒక ఓటుతో గెలిచినా ఎమ్మెల్యేగా ఎన్నికవుతారు. గెలిచిన తర్వాత మెజార్టీతో పని ఉండదు. కానీ హొరాహొరీ పోరు జరిగితే మాత్రం మెజార్టీ తక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. కానీ హర్యానాలో రెండు వేల ఓట్ల కంటే ఎక్కువ మెజార్టీతోనే 82 మంది గెలవడం ద్వారా ఓటర్లు ఎంత స్పష్టంగా ఓటు వేశారనే విషయం అర్థమవుతోంది. ఇండిపెండెంట్లు, ఇతర పార్టీలు పెద్దగా ప్రభావం చూపించలేదు. చాలా నియోజకవర్గాల్లో అభ్యర్థుల మెజార్టీ కంటే ఆప్, జేజేపీ, ఇండిపెండెంట్లు కలిపి సాధించిన ఓట్లు తక్కువగానే ఉన్నాయి. ఈ లెక్కల ప్రకారం చూస్తే ఓట్ల చీలిక పెద్దగా ప్రభావం చూపించలేదనే విషయం స్పష్టమవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## మహాత్మాగాంధీ వ్యాఖ్యలను గుర్తు చేసిన లెబనాన్ అంబాసిడర్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో హిజ్‌బొల్లాకు చెందిన కీలకమైన నేత హతమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత్‌లోని లెబనాన్ అంబాసిడర్( రాబీ నర్స్ స్పందించారు. ఈ సందర్భంగా అహింసావాది మహాత్మా గాంధీ వ్యాఖ్యలను ఆయన పేర్కొన్నారు. విప్లవ నాయకుడిని చంపవచ్చు కానీ, విప్లవాన్ని నిర్మూలించలేరని గాంధీ చెప్పిన వ్యాఖ్యలను అంబాసిడర్ రాబీ నర్స్ గుర్తు చేశారు. హిజ్‌బొల్లా .. ఓ న్యాయమైన రాజకీయ పార్టీ అని, ఆ పార్టీకి ప్రజల మద్దతు ఉన్నదని, ఆ పార్టీని ఎవరూ నాశనం చేయలేరన్నారు. హిజ్‌బొల్లా నేతలను మీరు హతమార్చ వచ్చు కానీ, హిజ్‌బొల్లా పార్టీని ఏమీ చేయలేరన్నారు. ప్రమాదకరమైన ఇజ్రాయిల్‌పై హిజ్‌బొల్లా పోరాడుతున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం అక్కడ పరిస్థితి అదుపు తప్పుతోందని, ప్రాంతీయ యుద్ధానికి దారి తీస్తున్నదని, యుద్ధ నేరాలకు పాల్పడుతున్నట్లు ఇజ్రాయిల్‌ను ఎవరూ అడ్డుకోలేకపోతున్నారని అంబాసిడర్ ఆరోపించారు. సంక్షోభాన్ని ఆపాలని భారత్‌తో పాటు అనేక దేశాలను లెబనాన్ కోరినట్లు ఆయన చెప్పారు. భారత్ నుంచి లెబనాన్‌కు వైద్య సంబంధమైన వస్తువుల్ని తరలిస్తున్నామని రాబీ నర్స్ తెలిపారు.

## దూసుకొస్తున్న హరికేన్ మిల్టన్..



## ఫ్లోరిడాలో ఎమర్జెన్సీ ప్రకటన

**ఫ్లోరిడా-నవభూమి:** అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం వైపు హరికేన్ మిల్టన్ దూసుకొస్తున్నది. మిల్టన్ హరికేన్ తీవ్ర తుఫాన్‌గా మారనున్నది. దీంతో అనేక పట్టణాలు, నగరాల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. అధిక జనాభా కలిగిన టంపా బేలో హరికేన్ మిల్టన్ తీరం దాటే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం అయిదో కేటగిరీ తుఫాన్‌గా మిల్టన్ హరికేన్‌ను ప్రకటించారు. మిల్టన్ వల్ల గంటకు సుమారు 165 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. బుధవారం రాత్రి అత్యంత శక్తివంతంగా ఆ గాలులు తీరాన్ని చేరే అవకాశాలు ఉన్నాయి. రెండు వారాల క్రితమే హెలీన్ హరికేన్ .. ఫ్లోరిడాలో తీవ్ర బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే.

ఫ్లోరిడాలోని లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రదేశాలకు చేరుకోవాలని అధ్యక్షుడు బైడెన్ కోరారు. ఇది జీవన్మరణ సమస్యగా మారే అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. అయిదో కేటగిరీ హెచ్చరిక అంటే, ఆ తుఫాన్ ఓ టోర్నడోలా ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఫ్లోరిడాలో డజన్ల సంఖ్యలో షెల్టర్లను తయారు చేసినట్లు ఆ రాష్ట్ర గవర్నర్ రాన్ డీసాంటిస్ తెలిపారు. ఇప్పటికే పెట్రోల్ స్టేషన్లలో భారీ క్యూలైన్లను ఏర్పాటు చేశారు. కొన్ని స్టేషన్లలో ఇంధనం దొరకడం లేదు. స్టేషన్లకు పెట్రోల్ పంపిస్తున్నామని, ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మిల్టన్ హరికేన్ నేపథ్యంలో.. దేశాధ్యక్షుడు బైడెన్ విదేశీ టూర్‌ను రద్దు చేసుకున్నారు. జర్మనీతో పాటు అంగోలాలో ఆయన పర్యటించాల్సి ఉన్నది. కానీ పునరావాస పనులు పర్యవేక్షించేందుకు ఆయన స్వదేశంలోనే ఉండిపోనున్నారు. ఫ్లోరిడాలో టూరిస్టు కేంద్రాలైన డిస్నీ ల్యాండ్, కెన్నడీ స్పేస్ సెంటర్లను మూసివేశారు.

## 60 నిమిషాల్లోనే న్యూయార్క్



## నుంచి లండన్‌కు.. టెస్ట్ ఫ్లైట్ రెడి!

**న్యూఢిల్లీ-నవభూమి:** ధ్వని వేగానికి మించిన వేగంతో ప్రయాణించే 'హైపర్‌సానిక్ జెట్' రూపకల్పనలో ముందడుగు పడింది. అమెరికా స్టార్టప్ ఇంజినీరింగ్ కంపెనీ 'వీనస్ ఏరోస్పేస్' అభివృద్ధి చేసిన 'హైపర్‌సానిక్ జెట్' టెస్ట్ ఫ్లైట్‌కు సిద్ధమైంది. 2025లో టెస్ట్ ఫ్లైట్ నిర్వహించేందుకు 'వీనస్ ఏరోస్పేస్' సన్నాహాలు చేస్తున్నది.

ధ్వని వేగం (గంటకు 1,235 కిలోమీటర్లు) దీంతో పోల్చితే 6 రెట్లు ఎక్కువ వేగంతో దూసుకెళ్లటం ఈ ఫ్లైట్ ప్రత్యేకత. దీంట్లో న్యూయార్క్ నుంచి లండన్‌కు విమాన ప్రయాణం కేవలం 60 నిమిషాలు పడుతుందట. సంప్రదాయ విమానాల కంటే అత్యంత ఎత్తుకు హైపర్‌సానిక్ జెట్ విమానాలు ఎగురుతాయి. అంతరిక్షం అంచునకు చేరుకుంటాయి. ప్రయాణికులు సైతం అత్యంత ఉత్కంఠభరితమైన అనుభూతిని పొందుతారు.

# హైఫాపై విరుచుకుపడ్డ హెజ్బొల్లా



టెల్ అవీవ్, అక్టోబర్ 8: లెబనాన్‌లోని హెజ్బొల్లా మిలిటెంట్ గ్రూప్, ఇజ్రాయెల్ మధ్య పోరు ఉధృతమవుతున్నది. ఇజ్రాయెల్‌లోని హైఫా నగరంపై మంగళవారం హెజ్బొల్లా విరుచుకుపడింది. 100కుపైగా రాకెట్లను ప్రయోగించింది. ఇజ్రాయెల్‌కు రక్షణ కవచంలా నిలుస్తున్న ఐరన్‌డోమ్‌ను దాటుకుని ఇవి హైఫాపై పడినట్లు హెజ్బొల్లా ప్రకటించింది. అయితే మెజార్టీ రాకెట్లను ఐరన్‌డోమ్‌తో కూల్చేశామని ఇజ్రాయెల్ వెల్లడించింది. కొన్ని రాకెట్లు హైఫా శివారులోని నివాస ప్రాంతాలపై పడినట్టు పేర్కొన్నది. కనీసం ఐదు రాకెట్లు నగరంపై పడినట్టు స్థానిక మీడియా వెల్లడించింది. మరోవైపు, హెజ్బొల్లా దాడులకు ప్రతిగా బీరుట్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. బీరుట్‌లో తమ ఇంటిలిజెన్స్ విభాగం సూచనలతో జరిపిన వైమానిక దాడిలో హెజ్బొల్లా ఉగ్రవాద సంస్థ ప్రధాన కార్యాలయం అధిపతి, లాజిస్టిక్స్ యూనిట్ హెడ్ సొహైల్ హుస్సేన్ హుస్సేనీ హతమైనట్టు ఐడీఎఫ్ అధికారులు తెలిపారు. దీనిపై హెజ్బొల్లా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

**హెజ్బొల్లా తాత్కాలిక చీఫ్ ఖాసిం**

ఇజ్రాయెల్‌తో పోరులో తమ అధినేత హసన్ నస్రల్లాను కోల్పోయిన అనంతరం ఉగ్రవాద సంస్థ హెజ్బొల్లాలో ఇప్పటివరకు అంతగా ప్రాచుర్యం పొందని నేతలు వెలుగులోకి వస్తున్నారు. నస్రల్లా మృతితో ప్రస్తుతం హెజ్బొల్లాకు తాత్కాలిక చీఫ్‌గా వ్యవహరిస్తున్న షేక్ నయీమ్ ఖాసింపై ఇప్పుడు అందరి దృష్టి పడింది. మంగళవారం నయీమ్ టెలివిజన్‌లో మాట్లాడుతూ తమకు తిరుగులేని పోరాటతత్వం ఉందని, తమతో ఇజ్రాయెల్ దీర్ఘకాలం పోరును సాగించలేదని అన్నారు.

**ఎవరీ ఖాసిం?**

ఖాసింకు నస్రల్లా అంతటి వాగ్ధాటి లేదు. అయితే గతంలో తనను హత్య చేస్తారన్న భయంతో నస్రల్లా అజ్ఞాతంలోకి వెళ్లి కేవలం టెలివిజన్ ప్రసంగాలకే పరిమితమైనప్పుడు ఖాసిం పార్టీ సభలు, సమావేశాలు చురుకుగా నిర్వహించడమే కాక, విదేశీ చానళ్లకు ముమ్మరంగా ఇంటర్వ్యూలు ఇచ్చేవాడు. ఇప్పటికే ఆయనను అమెరికా ఉగ్రవాదిగా ప్రకటించింది. కాగా, బహిరంగ ప్రకటనల విషయంలో నస్రల్లా కంటే ఖాసింను చాలా మంది అభిమానించే వారని సంస్థలోని సీనియర్ సభ్యుడు మోహనడ్ హగే అలీ తెలిపాడు. దక్షిణ లెబనాన్‌లోని క్ఫార్ ఫిలా అనే పట్టణంలో జన్మించిన ఖాసిం లెబనాన్ యూనివర్సిటీలో కెమిస్ట్రీ చదివారు. ఈ సంస్థలో చేరకముందు చాలా ఏండ్లు కెమిస్ట్రీ టీచర్‌గా పనిచేశాడు.

**సఫీద్దీన్ మృతి?**

వారం క్రితం జరిగిన దాడిలో నస్రల్లా వారసుడు సఫీద్దీన్ మరణించి ఉండవచ్చునని ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి యోవ్ గాలెంట్ మంగళవారం తెలిపారు.' ఇప్పుడు హెజ్బొల్లా నాయకుడు లేని సంస్థ' అని ఆయన వ్యాఖ్యానించారు.

## కందిలో గంజాయి సాగు.. 2కోట్ల సరుకు సీజ్



బెంగళూరు/గువాహటి, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): బీదర్ జిల్లా బసవకల్యాణ తాలూకాలో రూ.2 కోట్ల విలువైన గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మహారాష్ట్రలోని ఉస్మాబాద్ జిల్లా ఉమర్గా తాలూకా హిప్పరగారావ్‌వాడి గ్రామస్థుడిని అరెస్టు చేశారు. నిందితుడు బసవకల్యాణ తాలూకా ఉజళంబ గ్రామంలో కందిపంట మధ్యలో గంజాయి సాగు చేశాడు. స్థానిక రైతుల నుంచి భూమిని కౌలుకు తీసుకుని, గంజాయి సాగు చేసినట్టు పోలీసులు గుర్తించారు. అతడి నుంచి 40 కేజీలకు పైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మరాఠా పోలీసులిచ్చిన సమాచారంతో గంజాయి పంటను గుర్తించామని అధికారులు తెలిపారు. కాగా, అస్సాం రాష్ట్రంలోని బిస్వనాథ్, కాచర్ జిల్లాలలో వివిధ చోట్ల జరిపిన దాడుల్లో సుమారు రూ 11 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను పోలీసులు స్వా?ధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ మంగళవారం ఎక్స్‌లో ప్రకటించారు. ఒక్క కామరూప్ జిల్లాలోని బోకో వద్ద జరిపిన సోదాల్లోనే 301 కేజీల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేశారు.


## 'మోడల్ చాయ్ వాలీ' వీడియో వైరల్...



మిస్ గోరఖ్ పూర్ 2018 అయిన సిమ్రాన్ గుప్తా ఇప్పుడు "మోడల్ చాయ్ వాలీ" గా నెట్టింట హల్ చల్ చేస్తోంది! వాస్తవానికి మిస్ గోరఖ్ పూర్ గా గెలుపొందిన తర్వాత మోడలింగ్ రంగంలో ఆమెకు అనేక ప్రకటనలు వచ్చినప్పటికీ.. కోవిడ్-19 మహమ్మారి ఆమె పురోగతిని అడ్డుకుందని చెబుతున్నారు. అవును... ఒక నాటి మోడల్, మిస్ గోరఖ్ పూర్ సిమ్రాన్ గుప్తా ఇప్పుడు మోడల్ చాయ్ వాలీగా మారారు. తాజాగా ది హంగ్రీ పంజాబీ అనే ఫుడ్ బ్లాగింగ్ ఛానల్ పోస్ట్ చేసిన వీడియోలో... సిమ్రాన్ తన రోడ్ సైడ్ షాప్ పై చాయ్ ను తయారుచేస్తున్న విధానాన్ని చూపిస్తుంది. ఈ వీడియోలో ఈ మాజీ అందాల సుందరి చాయ్ ని హుషారుగా చేస్తుండటం కనిపిస్తుంది. %ూశ్రీంశీ =ఝం% - హ్యాట్రిక్ విజయాలు బీజేపీకే సొంతాలు ఈ వీడియో ఆరు రోజుల్లో సుమారు 13 మిలియన్లకు పైగా ఇన్ స్టా గ్రామ్ వ్యూస్ సంపాదించుకోవడంతో పాటు దాదాపు నాలుగున్నర లక్షల లైక్స్ సంపాదించుకొవడం గమనార్హం. ఇలా వైరల్ అవుతున్న వీడియోలో సిమ్రాన్ గుప్తా.. చేస్తున్న చాయ్ కి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. మరికొంతమంది హెయిర్ వదులుగా ఉండటాన్ని తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో స్పందించిన సిమ్రాన్ గుప్తా... మిస్ గోరఖ్ పూర్ టైటిల్ గెలవడం తనలో మనోధైర్యాన్ని మరింత పెంచిందని.. తాను ఢిల్లీ వెళ్లేలా చేసిందని.. తాను ప్రకటనలో కూడా పనిచేసినట్లు తెలిపారు! అయితే... కోవిడ్ -19 మహమ్మారి కారణంగా ఆమె తిరిగి తన స్వస్థలం గోరఖ్ పూర్ కి వచ్చినట్లు పేర్కొన్నారు! ఇక, ఇప్పుడు ఆమె సంపాదన నెలకు రూ. లక్షకు పైగా ఉందని తెలుస్తోంది.

### భారతీయ సంతతి తల్లి నుంచి

# కమలా హరీస్ నేర్చుకున్నదిదే!



అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ కమలా హారీస్ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో బిజీగా గడుపుతున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో పలు పోడ్ కాస్ట్ లను ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. వీటిలో ప్రజలకు హామీలిస్తూ, ప్రత్యర్థులపై విమర్శలు గుప్పిస్తూ, తనపై పడిన విమర్శలకు సమాధానాలు చెబుతూ.. తన వ్యక్తిగత విషయాలనూ పంచుకుంటున్నారు. అవును... ఇటీవల ఓ పోడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో యూఎస్ వైఎస్ ప్రెసిడెంట్, డెమొక్రాటిక్ అధ్యక్ష అభ్యర్థి కమలా హారీస్.. బాల్యంలో తన పెంపకం.. భారతీయ సంతతికి చెందిన తల్లి శ్యామలా గోపాలన్ అందించిన విలువల గురించి పంచుకున్నారు. ఈ సందర్భంగా తన తల్లిని బలమైన, స్వతంత్ర వ్యక్తిగా హారీస్ అభివర్ణించారు. %ూశ్రీంశీ =ఝం% - అమెరికన్ బోర్న్ కన్ఫ్యూజ్డ్ దేశీస్ కారణంగా వివక్ష ఎదుర్కొంటున్న భారతీయ విద్యార్థులు.. ఇదే సమయంలో... తన పిల్లల స్వీయ అవగాహన, జవాబుదారీతనాల విలువలను నింపుతూ పెంచారని.. మనం ఎలా భావిస్తున్నామో వ్యక్తపరచగలగడం ప్రాముఖ్యతను ఆమె ఖచ్చితంగా ఆకట్టుకుందని హారీస్ తెలిపారు. ఇక తాను ఇరవై ఏళ్ల వయసులో ఒక సమస్యతో ఇంటికి వచ్చినప్పుడు.. తాను ఏమి చేయగలను అనేదానికి బదులుగా మీరు ఏమి చేశారు అని ప్రశ్నించిందని తెలిపారు. ఈ విధంగా ఇతర తల్లులకు పూర్తి భిన్నంగా అన్నట్లుగ తన తల్లి ప్రతిస్పందించేవారని.. కాలక్రమేణా దాని వెనకున్న శక్తివంతమైన సందేశాన్ని అర్థం చేసుకున్నామని హారీస్ జోడించారు. ఇదే ఇంటర్వ్యూలో తనకు జీవసంబంధమైన పిల్లలు లేరంటూ రిపబ్లికన్ గవర్నర్ సారా హుకాబీ శాండర్స్ చేసిన వ్యాఖ్యలపైనా హారీస్ ఘాటుగా స్పందించారు. %ూశ్రీంశీ =ఝం% - ప్రవాస భారతీయునిపై ఇంటి యజమాని దారుణం.. వైరల్ అవుతున్న వీడియో.. జీవసంబంధమైన పిల్లలు లేకపోవడం వల్ల ఆమె అణుకువగా ఉండరంటూ ఆర్కాన్సాస్ గవర్నర్ సారా హకబీ శాండర్స్ చేసిన వ్యాఖ్యలపై గాటుగా స్పందించారు హారిస్. ఇది 1950నాటి కాలం కాదని.. కుటుంబం అనేది రకరాలుగా ఏర్పడుతుందని.. అటు రక్తం ద్వారా, ఇటు ప్రేమ ద్వార తనకు కుటుంబం కలిగి ఉందని హారీస్ స్పష్టం చేశారు. తన భర్త డగ్ ఎమ్ హొూఫ్ కు ఉన్న ఇద్దరు పిల్లలకు సవతి తల్లిగా ఉండటం నిజంగా తనకు పెద్ద ఆశీర్వాదంగా భావిస్తున్నట్లు తెలిపారు. తన భర్త మొదటి వివాహం నూంచి వచ్చిన జీవసంబంధమైన పిల్లలు కోల్, ఎల్లా లను తాను మరణం వరకూ ప్రేమిస్తానని హారీస్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే తన తల్లి తనకు నేర్పిన పాఠాల గురించి వ్యాఖ్యానించారు!

## కోల్‌కతా ఘటనకు నిరసనగా.. దేశవ్యాప్తంగా వైద్యుల నిరాహార దీక్ష, క్యాండిల్ మార్చ్

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతాలోని ఆర్‌జీకార్ మెడికల్ వైద్య కళాశాలలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం ఘనటకు నిరసనగా జూనియర్ వైద్యులు నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ.. గత శనివారం నుంచి వైద్యులు దీక్ష చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారికి దేశవ్యాప్తంగా ఉన్న వైద్యులు మద్దతు తెలిపారు. ఈ మేరకు ఢిల్లీలో వైద్యులుదీక్ష చేపడుతున్నారు. ఢిల్లీలోని మౌలానా ఆజాద్ మెడికల్ కాలేజీ, గురుతేజ్ బహదూర్ ఆసుపత్రికి చెందిన వైద్యులు బుధవారం ఒక రోజు నిరాహార దీక్ష ప్రారంభించారు. నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన చేపడుతున్నారు. ఇదే సమయంలో ఢిల్లీలోని ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ క్యాండిల్ మార్చ్‌ను నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇవాళ సాయంత్రం 6 గంటలకు జవహర్ లాల్ నేహ్రూ స్టేడియంలో ఈ మార్చ్ ఉంటుందని పేర్కొంది. మౌలానా ఆజాద్ మెడికల్ కాలేజీ ఆర్‌డీఏ ప్రెసిడెంట్ అపర్ణా సెటియా మాట్లాడుతూ.. 'బెంగాల్‌లో నిరాహార దీక్ష చేస్తున్న జూనియర్ వైద్యులకు మా మద్దతు తెలియజేస్తున్నాం. ఇందులో భాగంగానే ఇవాళ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ నిరాహార దీక్షలు చేపట్టాం. దీక్ష సమయంలో ఆహారం, మంచి నీటికి దూరంగా ఉంటాం' అని తెలిపారు. మరోవైపు వైద్యుల ఆందోళనకు మద్దతుగా ఎమ్ఎఎమ్‌సీ పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
8 హైదరాబాద్ గురువారం 10, అక్టోబర్, 2024

# ఆ దర్శకుడు ఒక అమ్మాయిని మోసం చేసి గర్భవతిని చేశాడు : పూనమ్ కౌర్



టాలీవుడ్ నటి పూనం కౌర్ మరో సంచలన పోస్ట్ పెట్టింది. టాలీవుడ్‌లోని ఒక దర్శకుడు ఒక అమ్మాయిని అవకాశాలు ఇస్తానని మోసం చేసి గర్భవతిని చేశాడు అంటూ పూనమ్ కౌర్ సంచలన వ్యాఖ్యలు చేసింది.నటి పూనం కౌర్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తెలుగులో చేసింది కొన్ని సినిమాలే అయినా ఈ పంజాబీ బ్యూటీకి తెలుగులో మంచి గుర్తింపు ఉంది అని చెప్పవచ్చు. అయితే ఈ భామ ఈ మధ్య వరుసగా దర్శకుడు త్రివిక్రమ్‌తో పాటు పవన్ కళ్యాణ్ లను విమర్శిస్తూ పోస్ట్‌లు పెడుతున్న విషయం తెలిసిందే. త్రివిక్రమ్ ఎలాంటి వాడో, ఆయన చెడు స్వభావం ఎంటో నాకు తెలుసు. ఇతరుల జీవితాలను త్రివిక్రమ్ నాశనం చేస్తారు. అంటూ అప్పట్లో సంచలన వ్యాఖ్యలు చేసింది. అయితే ఈ వ్యాఖ్యలపై ప్రముఖ నిర్మాత చిట్టి బాబుపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.పూనమ్‌కి పిచ్చి పట్టింది అందుకే ఇలా మాట్లాడుతుంది. ఆమెకు ఏమైనా జరిగివుంటే ఫిలిం ఛాంబర్‌లో వచ్చి ఫిర్యాదు చేయాలి కానీ ఇలా లేనిపోని కామెంట్లు చేయడం ఎందుకు అంటూ చిట్టిబాబు ఆగ్రహం వ్యక్తం చేశాడు. అయితే ఈ వ్యాఖ్యలపై చిట్టిబాబుపై విరుచుకు పడింది పూనం కౌర్.తెలుగు ఇండస్ట్రీలోని ప్రముఖ దర్శకుడు ఒక పంజాబీ అమ్మాయిని గర్భవతిని చేసి ఆమె కెరియర్ నాశనం చేశాడు అంటూ సంచలన ట్వీట్ చేసింది.

నవచిత్ర





సుమంత

# బాలీవుడ్‌లో సమంత ఇన్‌సైడరా? ఔట్ సైడరా?

అనన్య పాండే ఇటీవల నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. సమంతా తన సోషల్ మీడియాలో అనన్య నటనపై ప్రశంసలు కురిపించింది. ఇది అనన్య, సమంతల అభిమానుల దృష్టిని ఆకర్షించింది. సమంత నిరంతరం హిందీ మీడియా వార్తల్లో నిలవడం కోసమే ఆమె ఇలా చేస్తోందని కొందరు అభిప్రాయపడ్డారు. అంతంత మాత్రం నటన, గ్లామర్ డాళ్ అప్పియరెన్స్ తో కనిపించే అనన్యను సమంత అంత ఇదిగా పొగిడేయడం వెనక ఏదైనా లాజిక్ ఉందా? అంటూ ఇప్పుడు రంధ్రాన్వేషణ జరుగుతోంది. దీనిని ఒక్కొక్కరూ ఒక్కోలా విశ్లేషిస్తున్నారు. అనన్య పాండే బాలీవుడ్ ఇన్ సైడర్. ఒక పాపులర్ నటుడి(చంకీ పాండే)కి నటవారసురాలు. అనన్యను పొగిడేయడం అంటే, అనన్య స్నేహితురాళ్లు అయిన సారా అలీఖాన్, సుహానా ఖాన్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ లాంటి నటవారసురాళ్లందరికీ బాసట పలికినట్టే. అలాగే షారూఖ్, చంకీపాండే, బోనీకపూర్, కరణ్ జోహార్ వంటి ప్రముఖుల దృష్టిలో తమ వ్యక్తి (ఇన్ సైడర్) అని కళ్లలో పడటం సులువు. సమంత ఒకే దెబ్బకు పది పిట్టలు అన్న చందంగా వారందరికీ కనెక్టయిపోతోంది. చివరికి ఇది సమంత బాలీవుడ్ కెరీర్ కి సహకరిస్తుందనేది వ్యూహం. అలాగే బాలీవుడ్ లో నవతరం దూకుడు చాలా స్పష్టంగా కనిపిస్తోంది. వీరందరి నుంచి తనకు పోటీ అన్నది లేకుండా ఎలా వ్యూహం రచించాలో కూడా సమంతకు ఒక ఐడియా ఉందని కూడా ఊహిస్తున్నారు. ఫ్యామిలీమ్యాన్ 2 లో రాజీ పాత్ర, సిటాడెల్ హనీబన్నీలో సూపర్ గాళ్ పాత్రతో సమంత ప్రతిభపై అంచనా పెద్ద స్థాయిలో ఉంది. అందుకే ఇప్పుడు ఆచితూచి అడుగులేస్తోంది సమంత. అలాగే ఇన్ సైడర్స్ , ఔట్ సైడర్స్ టాపిక్ తో ఔట్ సైడర్స్ తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రతిభ ఉండి కూడా ఇన్ సైడ్ సరైన సత్సంబంధాలు లేకపోతే ఇబ్బందే. ఇవన్నీ ఆలోచించి సామ్ తెలివిగా తన స్నేహాలను కొనసాగిస్తోందని విశ్లేషిస్తున్నారు. - గేమ్ చేంజర్.. వచ్చినట్లే వచ్చి.. మరీ ఇంతగా ఆలోచించాల్సిన అవసరం లేకపోతే .. సామ్ యాధృచ్ఛికంగానే అనన్య పాండే వెబ్ షో చూశాక తనకు బాగా నచ్చేయడం వల్ల అలా స్పందించి ఉంటుందని కొద్దిమంది విశ్లేషిస్తున్నారు. మరికొందరు అనన్య పాండే ఏ లిస్టర్స్ లో ఉంది గనుక తాను కూడా అలాంటి వారితోనే స్నేహం చేయాలనుకుంటోందని విశ్లేషిస్తున్నారు. ఔట్ సైడర్స్ కి సానుకూలంగా ఉండటం వల్ల కూడా బాలీవుడ్ లో ఒదిగేదేమీ ఉండదు.

# కండోమ్ కంపెనీపై సుహాస్ కేసు.. ఇంట్రెస్టింగ్‌గా 'జనక అయితే గనక'




టాలీవుడ్ కుర్ర హీరో సుహాస్ ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతున్నాడు. ఈ ఏడాది ఇప్పటికే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్న వదనం, శ్రీరంగ నీతులు, గొర్రె పురాణం అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాలను అందుకున్న ఈ యువ నటుడు ఇప్పుడు మళ్లీ ఒక కొత్త స్టోరీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. సుహాస్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం 'జనక అయితే గనక' ఈ సినిమాకు సందీప్ రెడ్డి బండ్ల దర్శకత్వం వహిస్తుండగా.. బలగం, లవ్‌మీ వంటి విభిన్న తరహా సినిమాల తర్వాత దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మిస్తున్నారు.

ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రిలీజ్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తే.. ఎల్‌కేజీ, యూకేజీలకే లక్షలు వసూలు చేస్తున్న ఈ కాలంలో ఒక మిడిల్ క్లాస్ యువకుడు(సుహాస్) తనకు పిల్లలు పుడితే వారిని ఎలా పెంచాలి, ఎలా చదివించాలి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. ఈ కాలంలో పిల్లలను పెంచడం కష్టమని పిల్లలు వద్దనుకుంటున్నా సుహాస్‌కు సడన్‌గా తన భార్య గర్భవతి అంటూ షాక్ ఇస్తుంది. అయితే తాను వాడిన కండోమ్ వలనే ఇలా అయ్యిందంటూ నాసిరకం కండోమ్‌లను సప్లయ్ చేస్తున్న కంపెనీపై కేసు పెడతాడు. అయితే ఈ కేసు సుహాస్ జీవితంలో ఎలాంటి మలుపు తీసుకుంది. చివరకు తాను కండోమ్ కంపెనీపై పెట్టిన కేసు గెలిచాడా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో సుహాస్‌తో పాటు, సంగీత్, వేన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# పూజా హెగ్డే అసలు ప్లాన్ అదా!



హీరోయిన్ పూజా హెగ్డేకు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. నాగచైతన్య ఒక లైలా కోసం మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ.. డెబ్యూ సినిమాతో పర్వాలేదనిపించుకున్నారు. ఆ తర్వాత మెగా హీరో వరుణ్ తేజ ముకుందాలో కనిపించి ఆకట్టుకున్నారు. అదే టైంలో బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో మొహెంజోదారో చిత్రంలో నటించే ఛాన్స్ కొట్టేశారు. కానీ అనుకున్న స్థాయిలో ఆ మూవీ మెప్పించలేక పోయింది. కెరీర్ స్టార్టింగ్ లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ రంగస్థలం మూవీలో ఐటమ్ సాంగ్ చేసిన పూజ.. ఆ తర్వాత ఒక్కసారిగా అవకాశాలు అందుకున్నారు. అరవింద సమేత, అలా వైకుంఠపురంలో వంటి సూపర్ హిట్స్ సాధించారు. దీంతో ఆమె కెరీర్ కు తిరుగులేదు అనుకున్న సమయంలో ఫ్లాప్స్ వెంటాడాయి. రాధే శ్యామ్, ఆచార్య, బీస్ట్ వంటి చిత్రాలతో నిరాశపరిచారు. గతేడాది కిసీ కా భాయ్ కిసీ కా జాన్ సినిమాలో నటించినా.. మళ్లీ నిరాశే ఎదురైంది. .. దీంతో చిన్న గ్యాప్ తీసుకున్న పూజా హెగ్డే.. ఇప్పుడు మళ్లీ బిజీ అయిపోయారు. కోలీవుడ్ స్టార్ సూర్య హీరోగా పీరియాడికల్ యాక్షన్ థ్రిల్లర్ తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీలో నటిస్తున్నారు. ఇప్పటికే తన షూటింగ్ పార్ట్ ను పూర్తి చేసుకున్నారు. బాలీవుడ్ షాహిద్ కపూర్ తో చేస్తున్న యాక్షన్ మూవీ దేవాను ఇప్పుడు కంప్లీట్ చేసే పనిలో ఉన్నారు. రీసెంట్ గా విజయ్ 69 ప్రాజెక్టు గాను మెయిన్ హీరోయిన్ గా సెలెక్ట్ అయ్యారు. ఇటీవల జరిగిన పూజా కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. %ూశ్రీంశీ =ఘుం% - గేమ్ చేంజర్.. వచ్చినట్లే వచ్చి.. మళ్లీ వరుస హిట్స్ అందుకుని.. తన టాలెంట్ ఏంటో చూపించాలని ఉవ్విళ్లూరుతున్నారు పూజా హెగ్డే. ఒక బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంటే.. మళ్లీ ఆమె వరుస ఛాన్సులు దక్కించుకునే అవకాశం ఉంది. అయితే పూజా హెగ్డే భారీగా రెమ్యునరేషన్ తీసుకుంటున్నారని గతంలో వార్తలు వచ్చాయి. దీంతో కొందరు మేకర్స్.. ఆమెను సెలెక్ట్ చేయడం లేదని రూమర్స్ వినిపించాయి. ఇప్పుడు మళ్లీ ఆమె వరుస ఆఫర్లు అందుకుంటుండడంతో ఎలా సాధ్యమని నెటిజన్లు డిస్కస్ చేసుకుంటున్నారు. అయితే కొత్త ఆఫర్ల కోసం కొన్ని నెలలపాటు వెయిట్ చేసిన పూజ.. తన రెమ్యునరేషన్ ను బాగా తగ్గించారట. తన టీమ్ మొత్తం కూడా ఖర్చులను తగ్గించుకుందని ఊహాగానాలు వస్తున్నాయి. అందుకే ఆమెకు పెద్ద ప్రాజెక్టుల్లో ఛాన్సులు వస్తున్నాయని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మార్కెట్ కు తగ్గట్లే రెమ్యునరేషన్ ఆమె అడుగుతున్నట్లు తెలుస్తోంది. మరి ఇందులో నిజమెంత అనేది తెలియదు.

# ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో ఇండియన్ సూపర్ ఉమెన్



'హనుమాన్'తో బ్లాక్ బస్టర్ అందుకున్న టాలీవుడ్ దర్శకుడు ప్రశాంత్‌వర్మ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే 'జై హనుమాన్' తో పాటు నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞతో కూడా ఒక సినిమా చేయబోతున్నాడు ప్రశాంత్ వర్మ. అయితే ఈ రెండు సినిమాలు కాకుండా తన సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా మరో సినిమా అప్‌డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే.ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి మూడో చిత్రంగా ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. పీవీసీయూ3 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ లేడి ఓరియెంటెడ్‌గా రాబోతున్నట్లు ఇందులో కాళి మాతాగా ప్రముఖ హీరోయిన్ ఇండియన్ సూపర్ వుమెన్‌గా నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక ఈ సినిమా పేరు ఏమిటి, ఇందులో నటించే నటీనటులు ఎవరు అన్న విషయాలు గురువారం తెలియనుంది.

# బంగ్లా పోటీనిచ్చేనా?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇక్కడి బ్యాటింగ్ పిచ్‌పై సూపర్ ఫామ్‌లో ఉన్న భారత బ్యాటర్లను నిలువరించాలంటే బంగ్లా బౌలర్లు చెమటోడ్చాల్సిందే. వెటరన్ ప్లేయర్ మహ్మదుల్లాకు పొట్టి ఫార్మాట్‌లో ఇదే చివరి సిరీస్ కానుంది.న్యూఢిల్లీ: భారత పర్యటనలో ఉన్న బంగ్లాదేశ్ జట్టు ఇప్పటి వరకు పెద్దగా పోటీ ఇచ్చింది లేదు. టెస్టు సిరీసను కోల్పోవడంతో పాటు పొట్టి ఫార్మాట్‌ను కూడా పేలవంగా ఆరంభించింది. అటు ఆతిథ్య టీమిండియా మాత్రం రెట్టించిన ఉత్సాహంతో మరో సిరీసపై కన్నేసింది. సీనియర్లకు విశ్రాంతినిచ్చి యువ ఆటగాళ్లతో జట్టును ఎంపిక చేసినా.. బంగ్లాపై తొలి టీ20లో అన్ని విభాగాల్లోనూ పైచేయి సాధించింది. ఈనేపథ్యంలో ఇరు జట్ల మధ్య నేడు కీలక రెండో టీ20 జరుగనుంది. కోచ్ గంభీర్ సొంత మైదానంలో మరో మ్యాచ్ ఉండగానే చక్కటి విజయంతో సిరీస్ అందుకోవాలని సూర్యకుమార్ సేన తాపత్రయపడుతోంది. పర్యాటక జట్టు మాత్రం గెలుపే ధ్యేయంగా బరిలోకి దిగనుంది. ఎందుకంటే ఇక్కడ గెలిస్తేనే సిరీసలో సజీవంగా ఉంటుంది.

# గెలవాలి.. అదిరేలా!



**దుబాయ్-నవభూమి:** మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో ఆడిన రెండు మ్యాచ్‌ల్లో మిశ్రమ ఫలితాలను చవిచూసిన భారత్.. సెమీస్ రేసులో నిలవాలంటే భారీ విజయాలతో నెట్ రన్‌రేట్‌ను మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. ఈ క్రమంలో బుధవారం గ్రూప్-ఎలో శ్రీలంకతో జరిగే మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా హర్మన్‌ప్రీత్ సేన బరిలోకి దిగనుంది. భారీ అంచనాలతో పొట్టికప బరిలోకి దిగిన భారత్.. తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో 58 పరుగుల తేడాతో ఘోరంగా ఓడడంతో నెట్ రన్‌రేట్ దారుణంగా పడిపోయింది. ఆ తర్వాతి మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై 105 పరుగుల స్వల్ప స్కోరును కూడా కష్టంగా ఛేదించింది. టీమిండియా ప్రస్తుత పరిస్థితికి బ్యాటర్ల వైఫల్యమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. డాషింగ్ ఓపెనర్లు షఫాలీ వర్మ, స్మృతి మంధాన ధనాధన్ ఆరంభాన్ని అందించలేకపోతున్నారు. ఆడిన రెండు మ్యాచ్‌ల్లో వర్మ 2, 32 పరుగులు చేయగా.. మంధాన 12, 7 రన్స్ మాత్రమే స్కోరు చేసింది. పాక్‌తో మ్యాచ్‌లో మెడ నొప్పితో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన కెప్టెన్ హర్మన్ ఫిట్‌గా ఉన్నట్టు సమాచారం. మందకొడి వికెట్లపై జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా ఘోష్ ధాటిగా ఆడలేకపోవడం మైనసగా మారింది. గత మ్యాచ్‌లో మూడు వికెట్లతో రాణించిన పేసర్ అరుంధతి నుంచి జట్టు అదే తరహా ప్రదర్శనను ఆశిస్తుండగా.. రేణుక నుంచి తగిన సహకారం అవసరం.

నవక్రీడ

# సల్మాన్ ఆగా శతకం



**లండన్-నవభూమి:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో పాకిస్తాన్ తరఫున మూడో శతకం నమోదైంది. రెండో రోజు మంగళవారం ఆటలో సల్మాన్ ఆగా (104 నాటౌట్) రాణించాడు. దీంతో పాక్ తొలి ఇన్నింగ్స్‌లో

సల్మాన్ ఆగా శతకం

పాక్ తొలి ఇన్నింగ్స్ 556

ముల్తాన్: ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో పాకిస్తాన్ తరఫున మూడో శతకం నమోదైంది. రెండో రోజు మంగళవారం ఆటలో సల్మాన్ ఆగా (104 నాటౌట్) రాణించాడు. దీంతో పాక్ తొలి ఇన్నింగ్స్‌లో 556 పరుగులు చేసింది. లీచ్‌కు మూ డు.. కార్స్, అట్కిన్సన్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ ఆట ముగిసే సమయానికి 96/1 స్కోరుతో ఉంది. ఓపెనర్ క్రాలే (64 బ్యాటింగ్), రూట్ (32 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**